ఆంధ్రసచిత్రవార
పత్రిక

వరల్డ్ ఫెయిర్



1-1-65
30 పైసలు



కె. ఆర్. విజయ [ఫోటో: పి. ప్రభాకర్]

వీనస్ పిక్చర్స్ సమర్పించు అశోక్ మూవీస్

సుమంగళి


స్టూడియో
శ్రీ సారథి
సమయంగా
విడుదల

దర్శకుడు ఆదుర్తి సుబ్బారావు * నిర్మాత గోవిందరాజన్
రచన ఆత్రేయ * సంగీతం మహదేవన్



NVKR

డిస్ట్రిబ్యూటర్స్ : అవిల్ ప్రకాష్ ఎంటర్‌ప్రైజెస్



కే. టి. కృష్ణమూర్తి ఆచారిగారి

"మేల్ మాయిల్ మందు"

నల్లరంగు, ఎర్రరంగు పొడలు, దద్దులు, గజ్జి,
మరియూ చెడ్డనీరు వ్యాపించి కందుంచే ఏర్పడు
నిగుగు పుట్టించు రణములు మొదలగు
దీర్ఘకాల చర్మరోగములకు ఉత్తమ నివారిణి

వివరములకు

సిద్ధ డాక్టర్ కే. టి. కృష్ణమూర్తి అచారి & సన్సు
5/22, మేల్ మాయిల్, (P. O.) N. A. Dt.




పుష్పము మీ అదృష్టం చెప్పగలదు

మీ భవిష్యత్తులో ఏమి జరుగబోవునదిన్నీ, మీ సరియైన చర్యను గురించిన్నీ మీరు తెలుసుకొనగోరినట్లయితే ఒక పోస్టుకార్డుపైన మీకు ఇష్టమగు ఒక పుష్పము పేరున్నూ, మీరు వ్రాయు తేదీ, వేళవివరములున్నూ, మీ సరియైన చిరునామాయున్నూ వెంటనే వ్రాసిపంపండి. జ్యోతిషశాస్త్రములోని రహస్య గణితము మూలముగామేము గుణించి, మీరు కార్డు వ్రాసినతేదీ అగాయతు 12 మాసములలోను మీయొక్క అదృష్టము, లాభనష్టములు, జీవిత మార్గము, వ్యవహారములలోమీకు జయము కలుగునో, ఉద్యోగం విషయంలో మంచిచెడ్డలు, మార్పులు, ఆరోగ్యవిషయము, పరదేశగమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీసుఖము, సంతానము, నిధినిక్షేపములు, లాటరీ, అకస్మాద్ద్రవ్యలాభము మొదలగువానిని గురించి వృష్టముగా మాసవారీగా వ్రాసి రు.1.25న. పై. లకు మాత్రము వి. పి. గా పంపగలము. (వి. పి. ఛార్జీలు ప్రత్యేకం). దుష్టగ్రహములేవైనా ఉన్నయెడల శాంతిచేయు విధానం కూడా తెలుపగలము. వివరములు మా సూచిపై నపంపబడును. మేము పంపిన భోగట్టా మీకు తృప్తిగా లేనియెడల పైకము వాపసు చేయబడును. ఒకసారి పరీక్షించండి. అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

PT. DEV DUTT SHASTRI, RAJ JYOTHISHI (A.W.P)
P. B. 86, JULLUNDUR CITY.

పెద్దలకు మాత్రమే!!
దాంపత్య జీవితంలోని బలహీనత గూర్చి మీరు చింతపడవద్దు



జీవన స్పెషల్

రుచియైన ఆయుర్వేద టానిక్. ఉత్తమ గుణములు గలది. కోల్పోయిన శక్తిని చేకూర్చి మీ దాంపత్య జీవితాన్ని ఆనందమయం చేస్తుంది. స్త్రీలు ప్రసవానంతరం "జీవన స్పెషల్" సేవించిన, యౌవనములుగా నుందురు.

ఎక్కువ ఫలితానికి:

పాలు వాడటం మంచిది — కావలసినంత దేహ వ్యాయామము చేయవలెను — గ్రుడ్లు వాడరాదు.

ముఖ్య గమనిక: జీవన స్పెషల్ మీ దేహాన్ని తొందరగా పోషించు శక్తిగలదికాబట్టి మూడువారములు సేవించిన తర్వాతఒక వారం రోజులు మానివేయుట చాల అవసరం. లేనియెడల లావైపోదురు. లేక దాంపత్య వాంఛ అధికమగును. ఆరోగ్యం, బలంచేకూరిన వెంటనే మానివేయవలెను. ఆరోగ్యవంతులు, పెళ్ళికానివారు "జీవన స్పెషల్" ఉపయోగించరాదు.

450 గ్రాముల ప్యాకింగ్‌లో లభించును. ధర రు. 10/— ప్యాకింగ్ & పోస్టేజి అదనం. సగం ధర ముందుగా పంపవలెను. మిగత ధరకు వి.పి.పి. ద్వారా పంపబడును. విదేశ మరియు మిలిటరీ ఆర్డర్లతో పాటు రు. 13/— పంపవలెను. ఉత్తరములు ఇంగ్లీషులో వ్రాయవలెను.

Orders to: **Jeevamritham Oushadha Sala,**
CALICUT-1. (S. India)
Chief Physician: Dr. K. N. RAMDASS **Phone: 3607 & 2419**

పాదాలలో ఆనెలు

పాదాలలో ఆనెలు, కందలుపెరిగి, వ్రేళ్ళుపాచుకుపోయి పాదములు నేలపై పెట్టలేక రాళ్ళుతగిలిన త్రుళ్ళిపడు వారు పైపూతగావాడిన వ్రేళ్ళతోసహామాయంచేయు గల సంజీవి. వెల పోస్టుఖర్చులతో రు.5—50న.పై.

కొక్కోకము చిత్రపటములు గలది.	రు. 1—50
దాంపత్య రహస్యములు …	రు. 3—00
తెలుగు హిందీ స్వయంశిక్ష	రు. 4—50
తెలుగు—ఆంగ్ల భాషాబోధిని	రు. 5—00

పోస్టు ఖర్చులు ప్రత్యేకము.
ప్రభ అండ్ కో.
3, మలయపెరుమాళ్ వీధి, మద్రాసు-1.

సలహా

కోల్పోయిన ఆనందం, బలం, శక్తిని తిరిగి యిచ్చేందుకు ఆహ్లాదకరమైనది. నరాల బలంకు పైపూతకు వాడే తైలం. 1 సీసా రు 11-50 స్పెషల్ రకం అర్జంటు గుణంకు రు 27/- ఎడ్వాన్సు పంపుతూ జవాబుకు కవరు పంపాలి.

డాక్టర్ రత్నం సన్స్,
Sex Specialists (Estd 1904)
అజంపురామార్కెట్‌వద్ద, మలకపేట బిల్డింగ్
హైద్రాబాద్—24 (ఆంధ్రప్రదేశ్)

ఉచితము! ఉచితము!!

తెల్లమచ్చలు

మా ప్రఖ్యాతివహించిన 'డాగ్‌సాఫ్' ప్రత్యేక ఔషధము తెల్లమచ్చలను సులభముగ పోగొట్టుటలో 1925 సం॥ నుండి ప్రఖ్యాతి వహించి యున్నది. మూడురోజులు వాడినంతనే మచ్చల తెలుపుదనం అస్సైన కొన్ని రోజుల్లోనే పూర్తిగా బాగుచేయు శక్తిగలదు. ఉచితంగ ఒక పాకెట్ మందుఇవ్వబడును నకలుమూచిమోసపోకండి.


Ashoka Treatment Centre,
P. O. Katri Sarai (Gaya)

ఉచితం



మిక్కిలి తక్కువ ధరకు అందమైన చేనేత చీరలు. ఒక చీర రు. 8/50; 2 చీరలు రు. 16/-; 3 చీరలు రు. 24/-పోస్టేజితో సహా. 3 చీరలు కొనువారికి క్రొత్త సంవత్సరం పాకెట్ డైరీ, మరియు యియర్‌టాప్స్ ఉచితము. ఇంగ్లీషులో వ్రాయండి

THE ROYAL STORES (APL),
Post Box No. 1774, DELHI 6


శ్రీ రామారావు గారు
అపూర్వ కళా ప్రౌఢితో
భీమ పాత్రకు
ఒక విశిష్టత విసూత్నత చేకూర్చిన
మహోత్తర పౌరాణిక చిత్రము
మాధవీ ప్రొడక్షన్స్
పాండవ వనవాసము
దర్శకత్వం: K. కామేశ్వరరావు B.A.,
నిర్మాత: A. S. R. ఆంజనేయులు
రచన: సముద్రాల ..... పాటలు: సముద్రాల, ఆరుద్ర, కొసరాజు ... మ్యూజిక్: ఘంటసాల.
ఫోటోగ్రఫీ: సి. నాగేశ్వరరావు ... కళ: యస్. వి. కృష్ణారావు ... డాన్సు: పసుమర్తి ... ఎడిటింగ్: సి. ఎంజేవి.

సీరియల్ కథలు

"హృదయకుసుమాలు" సీరియల్ నాలుగైదు వారముల క్రితమే అయిపోవలసింది. కాని రచయిత అనవసరపు సంఘటనలు చేర్చి కథను పొడిగించారు. చాలా చోట్ల సుదీర్ఘమైన సంభాషణల వలన విసుగు జనించినది.

బి. వి. ఎల్. ప్రసాద్ (కాకినాడ)

*　*　*

పాఠకుల హృదయాలలో ఒక ఉన్నతమైన స్థానం సంపాదించిన 'హరికిషన్' గారి 'హృదయ కుసుమాలు' సీరియల్ నవల అయిపోయింది అని చూడగానే ప్రియమైన ఒక వస్తువును పోగొట్టుకున్నట్లుగానే భావించాను. ఇందులో నిజానికి కథ తక్కువయినా మొదట్నుంచి చివరి వరకూ అతి సహజంగా సాగిన వారి కథనం నన్ను ముగ్ధుణ్ణి చేసింది. స్వామి, "స్టీ" వారు చెప్పిన జోస్యం, చివరికి రమాదేవి తండ్రిగారు సీతకిచ్చిన పాతిక వేల రూపాయల చెక్కు సంగతి మినహాయిస్తే, మిగతా కథ వాస్తవిక జీవితానికి ప్రతిబింబం అని చెప్పవచ్చు.

కావూరి భాస్కరరావు (సికింద్రాబాదు)

*　*　*

'హరికిషన్' గారు రచించిన 'హృదయ కుసుమాలు' సీరియల్ అయిపోయింది అనగానే ఈ ఉత్తరం వ్రాయకుండా ఉండలేక పోయాము. కథలో 'సీత' పాత్ర చాల కాలం పాఠకుల హృదయంలో ఒక కుసుమముగా నిలిచి పోతుంది.

హేమ, పూర్ణ, రాధ

*　*　*

"హృదయ కుసుమాలు" సీరియల్ చాలా సమంజసంగాను, చక్కగాను ముగిసింది. నిజానికి పాత్ర పోషణలోను, సహజత్వంలోను చాలా అద్భుతంగా ఉండటంలో అతిశయోక్తి లేదనే నా ఉద్దేశ్యం. రచయిత హరికిషన్ గారికి, నా హృదయపూర్వక కృతజ్ఞతాభివందనలు అందజేస్తున్నాను.

జీబుగుల కృష్ణమూర్తి (మిట్టపల్లి)

*　*　*

ఆంధ్ర సచిత్ర వారపత్రిక (11—12—64) హృదయ కుసుమాలు' సీరియల్‌లో రచయిత్రి గారు, సీత చేరింది. పి యు సి కోర్సులో సవియు రాధతో విశాఖపట్నంలో హానర్స్ సర్జన్‌గాచేసి ఆరు మాసాల క్రితమే జానకి నర్సింగ్‌హోమ్ స్థాపించి నట్లు వ్రాయ బరచారు. కోర్సు ప్రవేశ పెట్టిన సంవత్సరపు మొదటి బాచ్ ఇంతవరకును డాక్టర్లుగ వెలువడలేదేమో ?

శ్రీరాములు, దశరథరామిరెడ్డి (కోయంబత్తూర్)

*　*　*

'హరికిషన్' గారు రచించిన హృదయకుసుమాలు" యను సీరియల్, కథ నా హృదయమును కరిగించివేసినది. అందులో సీత పాత్ర చాలా బాగున్నది. సీత తన బావను తాను పెండ్లియాడక తన స్నేహితురాలైన రమాదేవికిని, తన బావకును, పెళ్లిచేసిన త్యాగశీలి.

కొప్పిశెట్టి పద్మ (మండపేట)

ఉత్తరాలు

హృదయకుసుమాలు నన్ను ఎంతో ఆకర్షించినది. చదువుచున్నప్పుడు మనిషిని ఎంతో పులకరించేది.

రాజారాం (వరంగల్)

క థ లు

"అఖండజ్యోతి" కథ నన్ను ఎంతో ఆకర్షించింది. అందులోని పాత్రలను రచయిత మరపురాని పాత్రలుగా చిత్రీకరించారు. సుదర్శనం—సుభద్ర—రఘుపతి వీరి సంబంధం ఎంతో అద్భుతమైనది. రచయితలకు ధన్యవాదాలు.

కె. కిశన్ (బోధన)

*　*　*

"అఖండ జ్యోతి" కథ చాలా బాగా వ్రాశారు. మంచి ఉన్నత భావాలతో నిండి ఉంది. అయితే చివర మాత్రం, ప్రి ప్రయిటరు అయిన రఘుపతి ప్రభాకరం రూముకి రావటం, అతనితో పాటు ప్రయాణ మవటం, కొంచెం అసమంజసంగా తోచాయి.

పి. భానుమూర్తి (ఏలూరు)

*　*　*

18—12—64 వారపత్రికలో "తీర్పు చెప్పిన రోజు" కథ బాగుంది. రచయిత సున్నిత భావాలను చాలా బాగా వ్యక్త పరిచారు.

రచయిత "ఒక నాటి మాట కలకాలం బ్రతుకు" "మానింది మందు, బ్రతికింది ఊరు" లాంటి సామెతలు వాడుటలో నేర్పు చూపించారు.

పి. తిరుపతిరెడ్డి (హనుమకొండ)

*　*　*

జట్లయ్య పాత్ర చిత్రణ బాగున్నది. కాని చివరిలో,

"జట్లయ్యకు చదువురాదు. సంస్కృతం అసలే రాదు. అయినా శ్లోకం అతని కర్థ మయినట్లుంది .." అని ఉంది.

కాని ఒక మాట, పాఠకులకు కూడ కొందరికి సంస్కృతం అసలే రాదు. అందువలన "ఆ చీకటిలో ఇంటివైపు సాగి పోయిన జట్లయ్య మనో నిశ్చయము, రచయిత భావము అర్థం కాలేదు. కొందరికి ... అయినట్లుంది.... కాదు అయినా.... కాలేదు..." క్షమించండి....

ఒక చదువరి (చిక్కడపల్లి)

*　*　*

'సిరిసివాడు" కథ ఈమధ్య ప్రచురితమైన కథలన్నిటిలోకి ఉత్తమమైనది. ఆనందరావు పాత్రలో పరిపూర్ణత్వం కనిపిస్తుంది. ఆనందరావు పిరికివాడే కావచ్చు, కాని నిజాయితి పరుడు. త్యాగి కాని అటువంటి వాళ్లకు ఈ కుత్సిత ప్రపంచంలో సుఖం లేదని ఈ కథ నిరూపిస్తుంది.

'శిశిరంలో వసంతం' కథ ముగింపులో రచయిత గారి ఉద్దేశం అర్థం కాలేదు

ఎస్. వెంకటేశ్వరరావు (హింజిలీకట్)

*　*　*

ఈ దీపావళి బహుమతి పొందిన కథల ప్రత్యేక విశిష్టత ఒకటుంది. శిల్పంలో, వస్తువులో, భావంలో, భాషలో నిర్దుష్టత, స్పష్టత, హృ ద య కం పి తా ను భూ తి ఉ న్నా యి. వాటికి మించిన అందం తెలుగుతనం. సామాన్యంగా ఆంధ్రుల జీవితానికి సంబంధించి ఉండాలనే నిబంధన కనిపిస్తుందే కాని బహుమతుల కెన్ని కొన్న కథానికల్లో ఆ నిబంధనకి ప్రాధాన్యత ఇచ్చినట్టు కనిపించదు. ఈ సారి మొదటి రెండు కథల్లో ఆ విలక్షణత కనిపించింది.

'తెర వెనుక దీపం' మార్గ శిరమాసం, భాగవతం దశమ స్కంధం, తిరుపతన్న తిట్లూ నాటికి నూరు పాళ్ల తెలుగుతనాన్ని నింపాయి. 'భార్యా రూపవతి—'లో తిరుపతి యాత్రికులు అని చెప్పడంలోనే ఆంధ్ర దేశంలోని ఏడుకొండల వాడి ప్రత్యేకత కళ్ళకి కడుతుంది. ఆ రకంగా తరతరాలు గర్వించ దగ్గ తెలుగుతనాన్ని పరిచయం చేసిన రచయితలు అభినందనీయులు.

శ్రీపతి (గోవిందపురం)

*　*　*

"మనిషి పగ" బాగా ఉంది.

'మనం బ్రతుకుదాం. వాళ్ళని బ్రతక నిద్దాం. సరేనా ?' అని కొసమెరుపుగా ఇనార్థనరావు చేత అనిపించిన మాటలు నేటి ప్రపంచములో ప్రజానీకానికి అత్యవసర మయిన ఒక సత్యాన్ని ప్రకటిస్తున్నాయి.

శ్రీ ఆదివిష్ణు గారికి నా హార్దికాభి వందనాలు.

కొండుగు వెంకటేశ్వరరావు (హైదరాబాదు)

వ్యాసాలు

ఈవారం పత్రికలో (18-12-64) 'చికిత్సల అవధులు' అన్న వ్యాసం చదివాక యీ వుత్తరం రాస్తున్నాను. ఆ వ్యాసంలో 'కొరొనరీ థ్రాంబోసిస్' గురించి రాస్తూ 'కొలెస్ట్రాల్' అన్న పదం వాడారు: 'చికిత్సల అవధులు' అన్న వ్యాసంలో 'కొలెస్టరాల్' (Cholesterol) అన్న పదం కూడా తప్పు రాయడం క్షమించరాని నేరం. కాదంటారా ?

ఒళ్ళెళ్లి (కాశీ)

* కాదనలేము!

*　*　*

4—12—64వ సంచిక ఆంధ్ర వారపత్రిక 55 వ పేజీ చూడండి

సవరణ

పోయిన వారం 25-12-'64 సంచిక ముఖచిత్రం "నాదీ ఆడజన్మే"లో సావిత్రి అని పాఠకులు గమనించ గోరుతున్నాము.

సం॥

ఆంధ్రసచిత్ర వారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు

శుక్రవారం. 1—1—'65
(క్రోధినామ సం॥ మార్గశిర్ష మాస బ॥ చతుర్థి)
సంపుటము 57 సంచిక : 18


స్థాపితము :
1908
*
ముఖ్య సంపాదకుడు :
శివలెంక శంభుప్రసాద్
*
సంపాదకుడు :
శివలెంక రాధాకృష్ణ
*

ఒక సంవత్సరం చందా వివరాలు

ఇండియా రూ. 15.60. ఇతర దేశాలు ఓడమీద (Sea Mail) రూ. 28 60. విమానం ద్వారా (Air Mail) బ్రిటన్, జర్మనీ, ఇతర యూరోప్, ఆఫ్రికా దేశాలు రూ. 120.00. అమెరికా రూ. 176.80. ఆస్ట్రేలియా రూ. 148.20.

విడి ప్రతి 30 పై.
సంవత్సర చందా 15.60 పై.
6 మాసాల చందా 7.80 పై.
*

ఆంధ్రపత్రిక కార్యాలయము
1, తంబుచెట్టి వీధి, మద్రాసు-1



"మంత్రిగారిని ఇప్పుడు చూడకూడదు! ఊరంతా ఆయన విగ్రహాన్ని ఇంకా పెట్టించలేదని మండిపడుతున్నారు!"

మనలో మాట

ఆంధ్ర సచిత్ర వారపత్రిక పాఠకులందరికీ నూతన సంవత్సరాభినందనలు!

*

స్థలాభావం చేత ఇటీవల చాలా ఉత్తరాలు మిగిలి పోయాయి. ఈ సంచికలో అవకాశం ఉండటం చూసి వీలయినన్ని ప్రచురిస్తున్నాము!

*

1964 లో జరిగిన వాటన్నిటిలోనూ మరువలేనిది, మరువరానిది జవహర్‌లాల్ నెహ్రూ అస్తమయం; కాని ఆ ఏక సంవత్సరంలో ఎన్నో విశేషాలు జరిగాయి, వాటి సమీక్ష ఒకటి పాఠకులకి అందిస్తున్నాము...

* *

ఈ వారంతో శ్రీ డేవిడ్ ఎట్రిక్ 'వ్యాసావళి' చికిత్సా అవధులు ముగుస్తుంది. పోయినవారం 'న్యూఢిల్లీ లేఖ' వెయ్యలేక పోయాము. ఇది గమనించి కొందరు పాఠకులు మాకు వ్రాశారు. ఈవారం తిరిగి 'న్యూఢిల్లీ లేఖ' యథాప్రకారం ఉండటం గమనిస్తారనుకుంటాము.

* * *


'గంధర్వ ప్రశ్నలు' పోటీకి గడువు తీరి అయిపోయినా కొందరు జవాబులు పంపుతున్నారు. దయచేసి అనవసర శ్రమకు లోనుకావద్దని పాఠకులకు విజ్ఞప్తి.

* * *

సంక్రాంతి సంచికలో 'బాలట్'తో పాటు సినిమా ప్రియులకు మరో విశేషముంటుంది.

విషయానుక్రమణిక

ముఖచిత్రం : శారద కృష్ణకుమారి


ప్రజల వ్యతిరేకత
చైనా అణుశక్తి ప్రమాదం
అధికారం
అధికారం
అధికారం
అధికారం
పౌరుడు
కంట్రోళ్ళు
కంట్రోళ్ళ మధ్య నలుగుతున్న ప్రజలు !
ఇదీ కథ !

న్యూ ఢిల్లీ లేఖ

ఆహారసమస్యకు పరిష్కారం ఎన్నడు?

కమ్యూనిటీ డెవెలప్‌మెంటు లోపాలు : ఒక పరిశీలన


మానవుని సంక్షేమానికీ, సౌభాగ్యానికీ ముఖ్యంగా కావలసిన అంశాలు తింటానికి తిండీ, ఉంటానికి ఇల్లూ, కట్టుకోటానికి బట్ట!

ఈ మూడింట్లో ముఖ్యాతి ముఖ్యమైనది తిండి ఈరోజున భారతీయులు స్వతంత్ర దేశంలో తిండి కోసం పడుతున్న తిప్పలు, ఇన్నీ, అన్నీ కావు. ఆహారం లేకపోతే క్షణం గడవదు కదా!

అధికార వర్గాల ద్వారా ఆహారోత్పత్తి— అంటే బియ్యం, గోధుమల ఉత్పత్తులకు సంబంధించిన వివరాలు ఇటీవలనే అందాయి ఏ ఏడాది ఎంత ఉత్పత్తి జరిగిందో, ఈ సందర్భంలో ఒక్కసారి గుర్తుకు తెచ్చుకోవటం అప్రస్తుతం కాదను కొంటాను ఉదాహరణకు 1961–62లోనే 34,807,000 టన్నుల బియ్యం ఉత్పత్తి అయ్యాయి 62—63లో 31,914,000 టన్నులూ, 63—64లో 36,489,000 టన్నులూ ఉత్పత్తి అయ్యాయి అదే వరుసలో 1962లో 390 000 టన్నులు 1963లో 483,000 టన్నులు 1964లోని మొదటి పదినెలల్లో 519,000 టన్నుల దిగుమతులు చేసుకోవటం జరిగింది అంటే మనదేశంలో పండే వాటితో పోల్చి చూసినపుడు సర్వాలుగు శాతం ధాన్యాన్ని దిగుమతి చేసికోవటం జరిగిందన్నమాట!

గోధుమలకు సంబంధించినంతవరకు, 1961—62లో 12,039,000 టన్నులు, 1962—63లో 10,829,000 టన్నులూ 1963—64 9,708 000 టన్నులూ, ఉత్పత్తి కావటం జరిగింది. దిగుమతులకు సంబంధించినంత వరకు 1962లో 3 250 000 టన్నులూ,


48 వ పేజీ చూడండి




... బహుమతిపొందిన 7 గురు ప్రముఖులకు డిసెంబరు 10 తేదీన స్టాక్‌హోమ్ (స్వీడన్)లోని నోబెల్ బహుమతి సంఘభవనంలో విందుచేయబడింది ఆ సందర్భంగా తీసిన యీ చిత్రంలో బహుమతి పొందినవారు (ఎడమనుంచి కుడి) (మ్యూనిచ్ వ్యాన్తవ్యుడు మెడిసిన్), నికొలాయ్ బసోవ్ మాస్కో—ఫిజిక్స్) డరోతి ఆర్ కొఘట్—హాడ్గిన్స్ (ఆక్స్‌ఫర్డ్—కెమిస్ట్రీ), ఛార్లెస్ టౌనెస్ (అమెరికా—ఫిజిక్సు), అలెగ్జాండర్ (ప్రోకొరవ్ మాస్కో—ఫిజిక్సు), కొన్రాడ్ బ్లాచ్ (హార్వర్డ్—మెడిసిన్))

గుడ్ బై '64 కథ

వీరాజీ



'64 లో వెళ్లిపోయారు





ఏమరాక్క— ఏడాది తిరిగిరాని మాయ గతంలోకి జారిపోయింది జీవరాశి ఉనికికి చైతన్యానికి కారణభూతమైన కాలప్రవాహాన్ని మైలురాళ్ళుగా విభజించే కాలెండర్ కాయితాలు పన్నెండూ చిరిగిపోయాయి '64 లో పదిహేడేళ్ల స్వతంత్ర భారత దేశం అదివరకెన్నడూ ఎరగని అనుభవాలకు లోనైంది ఇవాళ మరో ఏడాది అనుభవంలో గింజుకున్న సామాన్య మానవుడు - చిరునవ్వు పుంజుకుని కొత్త ఏడాదికి స్వాగతం చెబుతున్నాడు. అద్యంత రహితంగా నిరంతరం సాగిపోతున్న కాలాన్ని "ఆశ ఒక్కటే" – ముందున్న మన రోజులు మంచివౌతా యన్నది– ప్రేమపూర్వకంగా ఆహ్వానిస్తుంది ఇప్పుడో గడియో...

దేశానికి ముద్దు బిడ్డడు, ప్రజలకి ప్రియతమ నాయకుడు జవహర్‌లాల్ స్వతంత్ర భారత రథ సారధ్యాన్ని వదిలివేసిన తొలి ఏడాది '64 '64 వస్తూనే— తెల్లారేసరికి పేపర్లో రేడియోలో పలకరించే నెహ్రూ— మధుర గంభీర స్వరం భువనేశ్వర కాంగ్రెస్ (జనవరి)లో అస్వస్థకి లోనైంది దేశం అంతా అస్వస్థగా ఉక్కిరైంది '64 సంవత్సరం ఆదిలోనే గుండెల్లో "కలుక్కు" మంది ఆదే ఏడాది నెహ్రూ సారథ్యం పోయి, నెహ్రూ వదిలేసిన 'మంచి' మీద అధికారాన్ని నెహ్రూ వదిలేసిన బాధ్యత బరువులెత్తి ప్రశ్నని పంచుకోవల్సిన అవసరం వస్తుందని ఎవ్వరూ అనుకోలేదు కాని లాల్‌బహాదూర్ జనవరిలోనే శీర్ష్మ పోలియోలేని మంత్రిగా నెహ్రూ వెనుక నించోడం ఇవాళ ఆలోచించిన కొద్దీ నెహ్రూ దూరదృష్టికి నిదర్శనంగా తోస్తుంది.

[illegible]

మిత్రదేశం చైనాకి సాంధ్యాన్ని కోల్పోయింది! ప్రపంచ ఉద్రిక్తతను పగ్గాలువేసి పటిష్టంగా నొక్కి ఉంచగల ధీరోదాత్తులలో ఒకడు '64కి లేక పోగా, 'శాంతి కపోతం' లాంటి రెండోవాడు, '64 మేలో ఎవ్వరికీ ఇష్టంలేని 'గుడ్‌బై' చెప్పేశాడు రాజకీయ రంగంలో ఇది ఆందోళనకి కారణమైంది ప్రపంచాన్ని వైరంతోను, వర్ణ వివక్షతోను, అహంకార జనిత పిపాసతోను, ఉత్తరార్ధ పూర్వార్ధ గోళాల్లో— ఆఫ్రికా ఆసియా, యూరోపులోను ఇటీవల రకరకాలుగు రగులుతూ ఉన్న ఉద్రిక్తత '64లో ఏ క్షణంలోనూ ఆశాజనకంగా లేదు "ఇప్పుడో గడియో' అన్నట్లే ఉంది!

'కాశ్మీర్ సమస్య' శస్త్రచికిత్సకి ఎదురు చూస్తున్న వ్రణంలా ఉంది నెహ్రూ ఉన్న—లేని— సంవత్సరంగా '64 సామాన్యు మనిషి గుండెలు పిండుకుంది! షేక్ అబ్దుల్లాని 1953లో అతని తర్వాత వాడు పట్టుకున్నాడు అన్నాళ్ల నిర్బంధం తర్వాత షేక్ విడుదలై ఏప్రిల్‌లో దేశమంతా చాలా బొబ్బలు పెట్టాడు 'మే' లో తల్లిలాంటి నెహ్రూను వదులుకుంటానని ఎరుగని షేక్ దక్షిణాదిన రాజాజీతో కలిసిన చేతులతోనే మొహం కప్పుకుని వెక్కివెక్కి ఏడ్చాడు కాశ్మీర్‌లో కొత్త ప్రభుత్వం వచ్చాక మరో ఆశ్చర్యంగా 'షేక్'ని జైల్లో పెట్టి 'బక్షీ'ని సాదిక్ నిర్బంధించాడు ('64 అతన్ని మళ్లీ వదిలేసింది) పాకిస్తాన్ పీఠ్ని నప్పుడల్లా నో 'రాయి' ఇటు విసురుతూనే ఉంది కాని '64లో అక్కడ ఎన్నికల సంరంభం ఉధృతమైంది అయూబ్ మిలిటరీ శక్తిని (?) బెదరిస్తూ ఒక వృద్ధనారీసింహం' ఫాతిమాజిన్నా ప్రజాస్వామ్యమో అని అరుస్తున్నది

విజ్ఞానికి, నెహ్రూకి ప్రాతిపదిక వైఫల్యాన్ని అంటగట్టి జాబేవారు కూడా అతని అవసరాన్ని నో రోజు కోరోజు ఎక్కువగా గుర్తిస్తూనే వచ్చారు దేశంలో కొత్తగా వచ్చిన ప్రగతి తత్వాన్ని స్వార్థానికి వాడుకునే "ప్రతి తత్వం", వ్యక్తి చైతన్యం వల్ల తప్ప నశించదనే మెలకువ అప్పుడప్పుడు వస్తూన్నా, ప్రణాళికల దుబారా గొడ 'దుమారం' అప్పుడప్పుడు తెలలేక పోలేదు నెహ్రూ అంత త్యాగశీలంగా దేశానికి తెచ్చిన పలుకుబడి పదిహేడేళ్ల నిరంతర సేవ దేశానికి జాలవన్నంతగా—

[illegible]

'65 కి స్వాగతం!

అనుకుంటున్న క్షణంలో ఆ 'జ్యోతి' ఆరిపోయింది! తాత్కాలికమే అయినా నందా ఒక ప్రధాని, లాల్ ఆ తర్వాతమరో ప్రధాని అవిధంగా ఒకే ఏడాది దేశం ము గ్గురు ప్రధాన మంత్రులను చూసింది!

గృహదహనాలు: అతివృష్టి

దేశంలో రకరకాల అశాంతితో పాటు మంత్రుల అవినీతి, నల్లధనం లాంటి సమస్యలే గాక అతివృష్టి, అనావృష్టి కూడా తోడయ్యాయి. తిండిగింజల కటకట, శాస్త్రి కొత్త ప్రభుత్వానికి మూడ్రోజుల్లోనే అవిశ్వాస తీర్మానం నుంచి బయట పడే అగత్యాన్ని తెచ్చి పెట్టింది ప్రపంచ మంతా నెహ్రూలేని భారతదేశాన్ని కుతూహలంగా గమనిస్తున్న తరుణంలోనే, మన పవిత్ర ఆంధ్ర దేశాన్ని పవిత్ర భారతదేశం ముక్కున వేలేసుకుని చూసింది!

'గృహ దహన కాండ'లు దేశమంతటా పతాక శీర్షికలను రగిలించాయి! విజయవాడ పౌరులు రకరకాలుగా ధైర్య సాహసాలకి ప్రసిద్ధుట! నిప్పులతో ప్రజల జీవితాలతో అక్కడ 'చెలగాట' సాగింది!

ఆంధ్ర సచిత్ర వారపత్రిక '64 సంవత్సరంలో పాఠకులకు అప్పటికప్పుడు వివిధ విస్మయ వినోద సంఘటనలను, మనవి కాదనుకోకుండా, కను మాత్రంగానైనా పరిచయం చేస్తూ ఉండ టాన్ని, పాఠకులకు ఈ సందర్భంలో జ్ఞాపకం చేయడంచే కొనబలు కాదనుకుంటాను '64లో పత్రికను వారంవారం చదివే పాఠకులకు ప్రపంచ సంఘటనలు ఇక్కడ విపులంగా పేర్కొంటే పునరుక్తిగా అగుపిస్తాయేమో కూడా ....

నిప్పులు నీళ్లు

నిప్పులు తొక్కిన విజయవాడలో వానలు పరిసేసరికి వరదలు విరుచుకు పడ్డాయి

అగ్నిమాపక దళాలు, రక్షక వర్గాలు నిప్పుతో కుస్తీ పోయిన వాతావరణం చల్లబడకుండానే, వరదలు కృష్ణా గుంటూరు గోదావరి జిల్లాలను ముంచెత్తాయి ఇక్కడ పరిస్థితులు ఇలా ఉండగా అగస్టు నెల టోంకిన్ 'గల్ఫ్'లో కమ్యూనిస్టులు అమెరికను సాయుధ నౌకను ఎదుర్కొనడం జాన్సన్ చెయ్యి చేసుకోమని వెతాక్స్ యుద్ధ నౌకకు చెప్పడం జరగడంతో ప్రపంచయుద్ధమే వస్తుందా? అనుకున్నాము

అమెరికాలో గోల్డ్‌వాటరిజమ్ ఓటమి అందరూ అనుకున్నదే అయినా, ఇంగ్లాండ్‌లో విల్సన్ లేబర్ ఫలించి చాలాకాలానికి 'గద్దె' కెక్కడం చివరివరకూ అనుమానాస్పదంగా జరిగింది.

కాని అక్టోబరులో అకస్మాత్తుగా మహాతో లటన్న విధానమూర్తి అయిన కృశ్చేవ్‌కు పదవీచ్యుతి, అదే సమయంలో చైనావాడు అణ్వస్త్ర ప్రయోగం చేయడం జరిగాయి ముగ్గురిని ఒకే నౌకలో అంతరిక్ష లోకిపంపగల రష్యా ఇటాల్ ఓ మహానాయకుణ్ణి ఇంకో లోకంలోకి పంపి వేయడం కూడా చేయగలదని మరోసారి రుజువు చేసుకుంది పాకిస్తాన్‌లో అయూబ్ సభల్లో గల్లంతు జరగడం ఫాతిమా ఆడపులి గర్జన చెయ్యడం పత్రికల్లో కుతూహలంగా చదువుకుంటున్న తరుణంలో సింప్సన్ ఆస్ట్రేలియా జట్టు మీద మన వాళ్ల విజయం ఆనంద దాయకంగా పాఠకులు చూశారు— ఆధునిక విజ్ఞాన శాస్త్రంలో చైనావాడు అణ్వస్త్రాన్ని ఎన్నుకున్నాడు ఇటలీవాళ్లు మంచివాళ్లు తొలిసారిగా అంతరిక్షంలోకి ఉపగ్రహాన్ని (డిసెంబర్) పంపిం చారు "విజయంత్" అనే టాంకుని భారత దేశం విజయవంతంగా చెయ్యగలిగిందని చెప్పడం కొనబలుకాదు ప్రపంచంలో క్రైస్తవుల పలుకుబడి ప్రాధాన్యం ఎక్కువైన వాటికన్ పదవి ఎన్నడూ ఎరో కడ్డ మీద అడుగు పెట్టని పోప్‌పాల్ బొంబాయి యూకారిస్ట్ కాంగ్రెస్‌కు రావడం— అనుకొన్న పాటి వ్యతిరేకత కూడా లేకుండా క్రైస్తవ కాథలిక్ అభినందన మహాసభ జరిగిపోవడం ఈఏడాది చరిత్రలో మరో మైలురాయి— కాని సిలోన్‌లో వార్తాపత్రికల మీద సిరిమావో పరాజయమొందింది


ఇలా రాను రాను భవిష్యత్ మీద ఆశకన్నా ఆందోళనను పెంచిన ఈ ఏడాది చాలా పెద్దది. స్వతంత్రం వచ్చాక కనీవిని ఎరుగని (గాంధీజీ అస్తమయం తప్ప) విషాదం నెహ్రూ అస్తమయంతో దేశానికి ఈ ఏడాదే కలిగింది సమితి మీద పెద్దరికం, న్యాయాధిపత్యం, ఉండవల్సిన సభ్య ప్రపంచంలో, ఫిరంగి ప్రయోగం కూడా జరిగింది

పోయినేడాది వెళ్తూ వెళ్తూ మహానుభావులు, ద్వారం (కళ) హాల్డేన్ (శాస్త్రం) లను తీసుకుని పోయింది వరదలు, ఆకలి, చలి— ఉత్తరాదిన ప్రేలాపాలు జరిగొంటున్నది. చలి యూరిశియర్‌తో స్వైరవిహారం చేస్తూంది

ఎంత పెద్దైతే అంత త్వరగా దానికి గద్దెదిగే అంటే వేలు కాలంతో ప్రతికే మానవుడు మరు క్షణమే రానున్న కొత్త ఏడాదికి సిద్ధంగానే ఉన్నా చిరునవ్వుతో స్వాగతం పలుకుతున్నాడు—

"కాలమే ముందు" అంటారు. నెహ్రూ లోటును పూర్తి చేయడానికి ప్రతిఒక్కరూ ఇంతో అంతో చైతన్యం దేశానికి ఇస్తారని (ఇద్దాము ని)'65లో ఆశిద్దాం నెహ్రూ వైఫల్యాల పట్ల గోరంతలు కొండంతలుగా అనేవాళ్లకి ఆయన వదిలేసిన దగ్గర దేశావసరాలకి అవసరమైన త్యాగానికి పూనుకోమని మనవి— నెహ్రూనీవ్యక్తి వైఫల్యానికి కూడా బాధ్యత వహించాలని వాదించడం కన్నా ఇవాళ ఎవరికి వారే నీతి నియమాదుల నవలంబిస్తామని శపథం చెయ్యడం మంచిది.

కాలంలో ప్రతికే మనం ఎంత త్వరగా అనుకున్నా ఒక్కక్షణం ముందేనా "గుడ్‌బై" అనక పోయిన '64 కి గుడ్‌బై! ★





'65 లో వుంటారు..



నాట్యనటి జయలలిత పరిచయం



పూలతో పూబోణి జయలలిత

"నమస్తే, రండి!" అన్నది జయలలిత చిరునవ్వు లొలికించుతూ, గొంతును సన్నగా పలికించుతూ.

స్లీవ్‌లెస్ బ్లవుజు వేసుకుని, 'రాసీ' చీరలో ఎంతో అందంగా, కన్నుల విందుగా కనిపించినది దోర వయసులో వున్నది ఆ చిన్నది. పచ్చని శరీరంతో, సహజ సౌందర్యంతో మెరిసిపోతున్నది.

"కూర్చోండి." సోఫాలో ఒక ప్రక్కసీటును చూపుతూ అన్నది.

విశాలమైన హాలు అది. చిత్రంగా గోడలకి అద్దాలలోంచి అందంగా అమర్చబడి ఉన్న వెండి బొమ్మలూ, షీల్డులూ కనిపిస్తున్నవి. ఆమె నృత్యాలకు మెచ్చి, పెద్దలు ఇచ్చిన బహుమతులు అవి. ఒక్క ప్రక్కగా రేడియోగ్రామ్ ఉంది దానిపై ఒక రికార్డు.. రేడియోలో బీటిల్స్ సాంగ్ ఏదో చక్కగా మంద్రస్వరంలో వినిపిస్తున్నది

ట్యాప్ ఆపింది "ఏం కావాలో అడగండి" అంది జయలలిత.

ఆడవాళ్ళ వయసు . . .

"మీరెక్కడ పుట్టారు ?"

"ఇక్కడే మైసూర్‌లో, పుట్టిన తేది ఫిబ్రవరి 24",

"సంవత్సరం ?"

"ఆడవాళ్ళ వయసు అడగకూడదంటారు తెలియకా మీరు ఆ సంగతి మరచిపోయారు ఉండమ్మా" అన్నది నవ్వి.

జయలలితను గురించి చెప్పేప్పుడు శ్రీమతి సంధ్యను గూర్చి ఇక్కడ రెండు ముక్కలు చెప్ప వలసి ఉన్నది నటీ సంధ్య ఆమె. ఆంధ్రులకు చిర పరిచితురాలు ఆమె. నవమాసాలు మోసి కన్న బిడ్డ ఈ జయలలిత. నాకు తెలిసి ఉన్నంతవరకు జయలలిత వయసు ఇపుడు పదిహేను ఉండవచ్చు, సుమారుగా

విద్యాభ్యాసం - నిరాకరించిన అమూల్యావకాశం

"విద్యాభ్యాసం ఎక్కడ చేశారు ?"

"ఇక్కడే, చర్చిపార్క్ కాన్వెంటులో, ఫస్ట్ స్టాండర్డ్ నుంచి మెట్రిక్ వరకూ చదువుకున్నాను. మెట్రిక్‌లో ప్రథమశ్రేణిలో ఉత్తీర్ణురాలి నయ్యాను అది నాకు గర్వకారణం పరీక్షకు కూర్చున్న అన్ని వేల మందిలో నాకు ఫస్ట్‌క్లాస్ వచ్చిందంటే— నిజంగా అది గర్వించదగ్గ క్షణాలే కదా మరి! క్లాస్ వచ్చినందుకు ప్రభుత్వం వారు స్కాలర్‌షిప్— మంజూరు చేశారు కాని. అది నేను స్వీకరించలేదు."

ఆశ్చర్యంవేసింది స్కాలర్‌షిప్ రాక, దాని కోసం దేవుళ్ళాడే ఎంతో మందిని ఎరుగుదును. వచ్చిన అవకాశాన్ని నిరాకరించిన ఈ అమ్మాయిని చూసి ఆశ్చర్యమే కలిగినది

"ఎందుకని ?"

"మరోకారణంలో అందుకు ఎంతో సంతోషించి ఉండేవార్ను. నేనొక మహోత్తర కళాకారిణిగా—

మోహన్‌కుమార్

నటనలోను, నాట్యంలోను తీర్చి దిద్దాలని నా మమ్మీ ఆకాంక్ష. నా కాంక్ష కూడా అదే! మరో ప్రక్క మంచి సినిమా అవకాశాలు కూడ అప్పుడు వస్తున్నవి. సీటున్నిటి వల్ల అప్లికేషన్ను వదులుకున్నాను"

నాట్యాభ్యాసం-ప్రదర్శనాలు

"నృత్యం ఎవరి దగ్గర అభ్యసించారు ?"

'పసుమర్తి వద్ద తొమ్మిదో యేటనే నృత్యంలో ప్రవేశం కల్పించుకున్నాను. అరంగేట్రం ప్రథమంగా నెల్లూర్లోని ఆర్ ఆర్ సభలో జరిగింది. ప్రముఖ నటులు శ్రీ శివాజీ గణేశ్ అధ్యక్షత వహించారు. విజయా అధినేత శ్రీ నాగిరెడ్డి, దర్శకులు శ్రీ బి. యన్. రెడ్డిగార్లు కూడ ఆనాడు వచ్చారు. వారంతా నన్ను ఆశీర్వదించారు. ఆ దీవెనల్లో ఉత్సాహమూ, ఉజ్వల భవిష్యత్తూ అగుపించినవి'

"నృత్య ప్రదర్శనలు ఎక్కడెక్కడ ఇచ్చారు ?"

"61-62ల్లో రాజమండ్రి, కాకినాడ మొదలయిన పట్టణాలలో ఇచ్చాను. ఆ మధ్య నెల్లూరు జిల్లా ఆత్మకూరులో హైస్కూలు భవనాల ప్రారంభోత్సవానికి భరత నాట్యం చేశాను. ఆ సందర్భంలో శ్రీ బెజవాడ గోపాలరెడ్డి గారు నా అభినయాన్ని నృత్య రీతులను ప్రశంసిస్తూ సిల్వర్ షీల్డ్ ప్రజంట్ చేశారు'

'ఏయే నృత్యాలు మీరు చేయగలరు ?'

'పసుమర్తి వద్ద నేర్చుకొనిన తర్వాత నృత్యకులు చోప్రాగారి దగ్గర భరత్ కథక్ ఫోక్ లలో మూడేళ్ల శిక్షణ పొందాను. దాదాపు అన్ని రకాల నృత్యాలు ఇప్పుడు చేయగలను

తెలుగు చిత్రరంగ ప్రవేశం

'మీరు ప్రసాద్ ఆర్ట్స్ పిక్చర్స్ వారి కొత్త సాంఘిక చిత్రంలో నటిస్తున్నట్లు వినడం జరిగింది !"

' అవునండీ. ఆ చిత్రంలో ఓ ముఖ్య పాత్ర ధరిస్తున్నాను. శక్తివంచన లేకుండా, ఆ వేషం శ్రమించి పోషించేందుకు ప్రయత్నిస్తాను. ఈ చిత్రం ద్వారా ఆంధ్ర ప్రేక్షకుల ఆదరాభిమానాలను కూడ పొందాలని ఆశిస్తున్నాను"

కన్నడ చిత్రాల్లో ధ్రువతార

ప్రస్తుతం కుమారి జయలలిత కన్నడ చిత్రాల్లో ధ్రువతారగా వెలుగుతున్నది. పి ఏ పి వారు—వారి తెలుగు "ఇల్లరికం" చిత్రాన్ని కన్నడంలో 'మనే అళియ" అనే పేరుతో నిర్మించి టివిజన్నిమారు రాష్ట్రమంతటా విడుదల చేశారు. అందులో జయలలితది, తెలుగులో జమున వేసిన పాత్ర. దర్శకులు శ్రీధర్, బి ఆర్ పంతులు గార్లు నిర్మించే తమిళ కలర్ చిత్రాల్లోనూ నటిస్తున్నది జయలలిత. కథ నాయికగా

తీరిక సమయాల్లో...

తీరిక వేళల్లో మీరేం చేస్తూ ఉంటారు?"

"పుస్తకాలు చదువుతాను. ముఖ్యంగా ఇంగ్లీషు పుస్తకాలంటే ప్రాణమండి! పత్రికలు చూస్తాను. మంచి సినిమాలకు విడువకుండా వెళతాను. బొమ్మలు వేసుకుంటాను. అవి వేయడంతో ఎంతో ఉత్సాహం చూపుతాను"

మరోసారి ఆశ్చర్య మయినది. మిగిలిన వారికన్న, కొన్ని ఆధిక్యతలు, ఓ ప్రత్యేకత జయలలితలో ఉన్న వనిపించింది

"సినిమా నటి బొమ్మలు వేయడ మేమిటని ఆశ్చర్య పడుతున్నారు కదూ ?" ఎదుటి వారి మనసులు చదివే నేర్పు కూడ ఉంది ఈ అమ్మాయికి. 'కాన్వెంటులో చదువుకునేప్పుడు నేర్చుకున్నాను. ఉండండి చూపిస్తాను" అంటూ లోపలికి వెళ్ళి, తను గీసిన కొన్ని బొమ్మలు తెచ్చి చూపించింది

అవి కళాఖండాలు కాకపోయినా, వాటిలో కళ వెల్లివిరుస్తున్నది. చిత్రకళలో ఆమెకు గల ప్రావీణ్యాన్ని తెలుపుతున్నది. తగిన తీరిక ఉంటే మరిన్ని చక్కటి బొమ్మలు వేసేదేమో !

నటీనటుల బాధ్యత ?

వెళ్లేముందు మరొక్క ప్రశ్న అడగాలనిపించింది

ఇప్పుడు విడుదలవుతున్న చిత్రాల్ని మీ అభిప్రాయం చెబితే వినాలని ఉంది'

'చిత్రాల మీద అభిప్రాయాలు ప్రకటించేంత పెద్దతనం నాకు రాలేదు. నేనింకా పసిదాననే అంటుంది మమ్మీ. అందరూ తల్లో దృక్పథంతోనూ చిత్రాలు నిర్మిస్తున్నారు. వాటిలో తాము నటించే— ఆకారాల స్వభావాలకు సరిపోయిన ఆకృతులు ఇవ్వగలగడమే నటీనటుల బాధ్యత అని నా భావం!' అన్నది జయలలిత. ఆమె మాటల్లో లేటు, అందమూ ఉన్నవి

తారాపథానికి ఎక్కుతున్న జయలలితను చూసి, మీరు గర్వపడితే ఏమీ లేదు గాని దిక్కు—నివారికి ఆ హక్కు, ఈ చిన్నారిని కన్నతల్లి, నటి శ్రీమతి సంధ్యది. ఆమె దీవెనే సెంపకమ్మ, లక్ష్యమే— కుమారి జయలలిత నట జీవితానికి పూల బాట పరచింది ★



తారాపథానికి మెట్లమీద.

సరిగమాల — వి.ఎ.కె. రంగారావు

ఈ వారం విశేషించి పై వూళ్లనే మద్రాసు విశేషాలు చాలా తక్కువ. దానికి కారణం గత వారం పది రోజుల్లో నేను వూళ్లో ఉండక వూరూరూ తిరుగుతుండడమే.

తెనాలి :

యువ సమాజ్ వారు బాల దినోత్సవాన్ని పురస్కరించుకొని కొన్ని పోటీలు జరిపారు ఆ పోటీల్లో నాకు ముఖ్యమైనది గాత్రసంగీతం పోటీ కొన్ని కారణాంతరాలవేత యీ సంవత్సరం పాటలపోటీ కేవలం ఆడపిల్లలకే పరిమితం చేయబడిందని వచ్చే సంవత్సరం బాలురకు కూడా నిర్వహించాలనే ఉద్దేశం ఉందని నిర్వాహకవర్గం తెలియజేశారు. అది సరే ఇక పోటీ విషయం

సుమారు పదిహేనుమంది పిల్లాని ఉంటారు. ఇందులో మూడు పంతులు లలితసంగీతం, తక్కిన వంతు శాస్త్రీయ సంగీతం చెప్పకుంటే విచిత్ర మనిపిస్తుంది కాని సీనియర్సు కంటే జూనియర్సే బాగా పాడారనిపించింది నాకు మిక్కిలి సంతోష కరమైనది మరొకటి ఉన్నది. బహుమతులు పొందినా వారిద్దరూ, తక్కినవారితో బాగా పాడిన ఒక అమ్మాయీ, యీ ముగ్గురూ అన్నమయ్య పదములే పాడారు మా పూర్ణయ్యగారి దగ్గరుంటే మీకు వచ్చిన అన్నమయ్య పాడినదానికి యిచ్చారు బహుమతి అనే అపవాదు వక్రోక్తిగా వేసేఉండేవారు కాని నిజానికి అలాంటిదేమీ లేదు సంగీతం అంటే నిజమైన శ్రద్ధాసక్తులు ఉన్నవాళ్లు మంచి సాహిత్యాన్నే అభిమానిస్తారు

మొదటి బహుమతి పొందిన బి ప్రసూనాంబ 'నా విరహి తపరిచా విప్రపారాయణ' లో భాను మతి పాడిన పరవనే పాడింది పదేళ్ల అమ్మాయి కంఠంతో ఆ బాణీని ముదురు ఎన్ని తిరుగుళ్ళో అన్నిటినీ తిప్పించింది సాయంకాలం బహుమతి ప్రదాన సమయంలో మళ్లీ ఆ పాటనే పాడి శ్రోతలను మెప్పించింది. ముఖ్యంగా నిగదతి సాధన' అన్నచోట భానుమతినే తలపుకు రప్పించింది

ఇంతకు వారం ముందు పచ్చయప్ప కళాశాలలో అంతర్కళాశాల సంగీత పోటీలు జరిగినప్పుడు నిర్ణేతగా టి వి. రాజు నేను వ్యవహరించాం అక్కడ కూడా గుర్తించిన దేమిటంటే మొదటి రెండు బహుమతులు అందుకున్నవాళ్లూ అన్నమయ్య పదములు పాడిన వారే లలితసంగీతం గురించి ఒక విషయం మద్రాసులోనూ, తెనాలిలోనూ, యీ విభాగంలో వినిపించినవి చాలావరకు 'సుగాగమపదముల పాటలే

ఇటువంటి సంగీతపు పోటీలు నిర్వహించేవారికి చిన్న మాటన లలితసంగీతం, శాస్త్రీయసంగీతం అని విభాగించినప్పుడు, ఆ నియమావళితోబాటు లలిత శాస్త్రీయ, అన్న పదాలకు నిర్వచనాలు కూడ తెల్పాలి కాన శాస్త్రీయ సంగీతంతో పరిచయం ఉన్నవారి దృష్టిలో శాస్త్రీయ సంగీతం అంటే త్యాగరాజాదుల దీక్షితరుల కృతి లలితగీతమంటే తిల్లానా, అన్నమయ్య తరంగం, జావళి పదం యిత్యాది ఇక శాస్త్రీయ సంగీతంతో కర్ణ పరిచయం కూడా లేక కేవలం సినిమా సంగీత వానులకు లలితగీతమంటే ఏదో ఒక సినిమాపాట. లేకపోతే భావగీతం అదీ కాకపోతే జాతీయగీతం. ఇక శాస్త్రీయగీతం అంటే సినిమాలో వినిపించిన అన్నమయ్యదిగాని, తరంగం కాని ఈ రెంటిలో ఏది సక్రమమని నేను నిర్ణయించ బూనటం లేదు కాని పోటీ నిర్వాహకులు నిర్ధారించాలని మాత్రం అర్థిస్తున్నాను లేకపోతే పాల్గొనే వారికీ, నిర్ణేతలకూ, నిర్వహించేవారితో తలనొప్పి తప్పదు.

తెనాలి గురించి మరొక విషయం ఈ కార్యక్రమంలో ముఖ్య పాత్ర ధరించిన ఒక వ్యక్తి ఎంత ప్రతిభావంతుడో పడలేదు చివరికి,

పాట పాడుమనుచు పలుమారు వినకోక
కొట్టు చెరువేల గుట్టుగాను
ఎద్దుపేయుమన్న యిద్దియే నిరతి
జాణవయ్య బుచ్చి చౌదరయ్య

అన్న ఆశువుకూడ కదలించలేకపోయినది. అప్పుడు మరి పులిహోర పెట్టినవాళ్ళు ప్రతిమాలితే పాటేకాదు ఆట కూడ వచ్చేది అందుకనే మతుర్విధోపాయాలలో మొదటిదానికన్న ఒకోసారి నాల్గవదే బాగా పనిచేస్తుంది.

మదనపల్లి :

మదనపల్లికి వెళ్లటం యిదే మొదటిసారి ఈ సారి తొందరగా వెళ్లటంవలన ముందుగా పాతకులకు తెల్పటానికి అవకాశం లేకపోయింది వూరు చిన్నదైనా వూళ్లో ఉన్న రికార్డుల షాపు నాకు చాలా నచ్చింది శుచిగా, శుభ్రంగా ఉంది ఇటువంటి పరిమాణం కలిగిన వూళ్లలో కేవలం రికార్డుల అమ్మకంకైన షాపు, గ్రామఫోను కనుక తక్కిన విద్యుచ్ఛక్తి పరికరాలూ ఉన్నవి కాని అంతా గత్తరగా లేకుండా ప్రక్కగా అమర్చి కంటికింపుగా ఉన్నాయి

ఈసందర్భంలోనే మరొక విషయం ఈ మధ్య విజయవాడలో ఆంధ్రలో ఉన్న రికార్డు షాపుల సమావేశం జరిగిందట. అందులో నా ప్రశక్తి రాగా కొందరు నాకూ గ్రామఫోను కంపెనీలకు సంబంధం ఏమిటనీ, నేను కొన్నిరికార్డుల షాపులు సంగతి షాపుల్లోగా ఉన్నవని వ్రాస్తే గ్రామఫోను కంపెనీవారు ఎందుకు వూరుకున్నారనీ ప్రశ్నించారట. నేను డీలర్లకు ఎన్నో ఉత్తరాలు వ్రాశాను ఎన్నో రికార్డుల లిస్టులు పంపాను ఎందరినో ఎన్నోసార్లు కలుసుకొన్నాను కాని ఏ పరిస్థితిలో కూడా నాకూ, రికార్డుల కంపెనీకి సంబంధం ఉందనేమాట అనలేదు ఆ ఉద్దేశం వారిలో కలిగించటానికి అన్యాపదేశంగా

49 వ పేజీ చూడండి



రాజ్యం ప్రొడక్షన్స్ "శకుంతల" ప్రారంభోత్సవ సందర్భంలో ఎన్ టి రామారావు, సావిత్రి, లక్ష్మీరాజ్యంలు పాల్గొన్నారు.



గడ్డం అమ్మిన వాని కథ

పూర్వం ఒకవూళ్ళో యిద్దరు స్నేహితులుండేవారు. ఒకడికి గడ్డం వుండేది. ఇంకోడికి వుండేది కాదు. గడ్డంవాడి గడ్డం చాలా అందంగా, ఏపుగా వుండేది.

ఓనాడు వాళ్లిద్దరూ లోకం పోకడను గురించి మాట్లాడుకుంటున్నారు. వున్నట్టుండి గడ్డం లేనివాడు వున్నవాడితో, "నీ గడ్డం నాకమ్ముతావా?" అనడిగాడు ఆశగా. గడ్డంవాడో లిప్త ఆశ్చర్యపోయి "మంచి బేరంవస్తే మహారాజులా అమ్ముతా" నన్నాడు.

గడ్డం లేనివాడు గడ్డంవానిగడ్డం కొనేశాడు. కానీ ఓ షరతు పెట్టాడు. ఆ గడ్డం తనపేర అతని ముఖాన్నే వుండాలనీ, దానికయ్యే ఖర్చు, అత్తరు సెంటులు తనే భరిస్తానని, తనకు నచ్చినరీతిన పెంచాలనీ చెప్పాడు. గడ్డంవాడు సంతోషంగా ఒప్పుకున్నాడు. "నా గడ్డం-అది-అన్నట్టు నీ గడ్డం మీద [illegible] అన్నాడు. ఇద్దరూ ఒప్పందాన్ని రాసుకున్నారు.

గడ్డం లేనివాడు తను కొనుక్కున్న గడ్డాన్ని చూచి ముచ్చటపడి, మంచిమంచి నూనెలు రాసేవాడు. తనిష్టంవచ్చిన పద్ధతిలో కత్తిరించేవాడు. తనెప్పుడు ఆ గడ్డాన్ని చూడాలంటే అప్పుడు అవతలవాడు నిద్రపోతున్నా నరే లెక్కచెయ్యకుండా గడ్డాన్ని గుంజుతూ యించేవాడు. అలాంటి సమయాల్లో గడ్డంవాడు గావుకేకలు పెట్టేసేవాడు. ఓనాడు గడ్డంమీద సెంటు పోసి దువ్వేవాడు. మరోనాడు కోపంవస్తే ఏం పోసేశాడో ఆ దేవుడికే తెలియాలి. గడ్డం అమ్ముకున్నవాడు బాధతో విలవిల్లాడిపోయేవాడు. మొర్రోమని గోల పెట్టినా అవతలవాడు వినిపించుకునేవాడుకాదు. పైగా తను కొనుక్కున్న గడ్డంమీద అధికారం అంతా తనదేననేవాడు.

గడ్డం వానికి [illegible] అయ్యింది "బాబూ నీ పుణ్యం వుంటుంది నా ప్రాణం తియ్యకు" అని బ్రతిమాలాడు. గడ్డం కొన్నవాడు ససేమిరా అన్నాడు.

"నాగడ్డం తిరిగి నా కమ్మేయ్. నీ క్కావలసినంత డబ్బిస్తాను. నేను బాధపడలేను. చచ్చి నీ కడుపున పుడతాను" అని బ్రతిమాలుకున్నాడు.


"ఎంతిస్తావ్" అన్నాడు కొన్నవాడు అమ్మేధోరణిలో.

రెండు రెట్లిస్తానంటే ఒప్పుకోలేదువాడు. నాలుగు రెట్లు కావాలన్నాడు. "బాబోయ్ నాలుగురెట్లే" అంటే అవును అన్నాడు.

"కొన్నధర-దానికి సాకేటు ఖర్చు-పోతే మిగిలిన రెండురెట్లూ గడ్డం అమ్మిన నీ తెలివితక్కువతనానికి జుల్మానా." అన్నాడు గడ్డం లేనివాడు నవ్వుతూ.

గడ్డంవాడు ఏడుస్తూ ఆ డబ్బు యిచ్చేసి, వెంటనే మంగలిషాపుకు వెళ్లి గడ్డాన్ని పూర్తిగా గీయించేశాడు.

[illegible]



బంగారు నడచిన బాట

కలువకొలను సదానంద

[గతసంచిక తరువాయి]

రెండు రోజుల తర్వాత పులి మళ్ళీ ఆవుల మంద లోకి జొరబడి ఇంకొక ఆవును చంపబోయింది. ఆ సమయంలో బంగారు వద్ద కట్టెలు నరికే గొడ్డలి ఉంది. "స్వామీ! గొడ్డలి ఉంది కదా! పులి తలను తెగవేసెయి! వేగిరం!" అన్నాయి కుక్కలు. "ఓ య్యా బంగారూ! ఆలస్యం పనికి రాదు. ఊఁ! కానీ!" అన్నది చిట్టికోతి. బంగారు గొడ్డలి బాగా పదునుగా ఉంది. దానితో ఒక్క దెబ్బ వేస్తే పులి తలకాయ దోసకాయలా ఎగిరిపోతుంది. అయితే బంగారు మాత్రం అలా చేయలేదు.

"పులిరాజా! ఆగు! నా ఆవును చంపకు! నాతో నెయ్యాన్ని కోరిన వాడివి ఇప్పుడు కయ్యానికి దిగు తున్నావా? శాంతి మంత్రాలను పఠింపచలు చేస్తావా?... దౌర్జన్యంగా నా గోవులను చంపి తినడం అన్యాయం కాదా?..." అన్నాడు. అతని మాటలలో కోపం లేదు. వేదన ఉంది. వేడికోలు ఉంది.

పులి వినలేదు. "నీ కల్లబొల్లి మాటలు చాలించవోయ్ బంగారూ! శాంతి మంత్రి పంచకానికి స్వస్తి చెప్పిన వాడివి నువ్వు. దౌర్జన్యంతో నా జింకను హస్తగతం చేసుకున్న వాడివి నువ్వు. నా తో కయ్యానికి కాలుదువ్విన వాడివి నువ్వు. అన్యాయ మంతా నీదే! పైగా అన్యాయాన్ని నా మీద మోపు తున్నావు. నా జింకను నువ్వు కాజేశావు అందుకు బదులుగా నీ ఆవుల్ని నాకు చెందవలసి ఉంది. నా ఆవుల్ని నేను తీసుకోవడం అన్యాయమా?.. శాంతి శాంతి అని నీతులు వల్లిస్తూ, లోలోపల కోతులు ప్రత్యేకం నీ బోటి మోసగాళ్ళకే చెల్లును" అంటూ అది ఆవును చంపి, పిలి కొండల్లోకి ఎత్తుకు పోయింది.

"అయ్యో బంగారూ! మంత్రాలతో మామిడి కాయలు రాల్తాయా? గుడ్డివాడి చేతికి దీపమూ, నీ చేతికి గొడ్డలి రెండూ ఒకటే!" అంది చిట్టి కోతి.

బాలకాండ తర్వాత ఈ దాటికి— సర్వమంగళా నికీ, టక్కుటమారానికీ ప్రతి పూట గోమాంసం కళ్ళ జూసే భాగ్యం అబ్బింది. వాటికి ఇంత కంత కంటే కావలసిందేమున్నది? సర్వమంగళం తినగలిగి నంత తినగా మిగిలినది టక్కుటమారానికి. మొదటి నుంచీ నక్కకు బంగారు గోవులపైనే కన్ను! ఆ తనివి తీరాలంటే పులితో పొత్తుకంటే మంచి దారిలేదు. పులిగారితో తనకు పొత్తూ కుదిరింది, వారి అనుగ్రహమూ లభించింది. ఇకనేం? తన కలలు ఫలించాయి. పులి ఒక్కొక్క గోవును చంపి నప్పుడల్లా టక్కుటమారం "గురువు గారికీ జై!" అంటూ జేకొడుతుంది. గోమాంసంతో కడుపు నింపుకొన్న పిదప— "హమ్మయ్య! నా పొట్ట ఇప్పుడు చల్లగా ఉంది. నా పొట్ట ఏళ్ళూ చల్లగా ఉండాలంటే—" అని మనసులో అనుకుంటూ— "గురువుగారు పదేళ్ళు చల్లగా ఉండాలి?" అని బిగ్గరగా అంటుంది.

సర్వమంగళం సామాన్యమైనదా? ఆవరిస్తే ప్రేగులు లెక్కబెట్టే రకం అది. "శిష్యా! నీకు ఆ భయం లేదు. నీ పొట్ట పదేళ్ళు చల్లగా ఉంటుంది లే" అంటూ అది శిష్యుణ్ణి దీవిస్తుంది.

తాము గోవుల్ని చంపుతున్నామని, తాము చేస్తున్నది పాపమని అవి అనుకోవు అంతా పుణ్య కార్యమే అనుకుంటాయి. ఎట్లా అంటే— ఆవు శరీరావయవాలకు అవి కొన్ని పేర్లు పెట్టుకున్నాయి.

ఆవు రక్తం పేరు— భక్తి సుధ!
మెదడు— వేదాంతం.
గుండెకాయ— పరమాత్మ.
నాలుక— సత్యం.
కన్నులు— న్యాయం.
ప్రేగులు— తత్వం.
కండలు— తారకం.
క్రొవ్వు— బ్రహ్మం.
ఎముకలు— అహం.

... పులి "కృష్ణార్పణం" అంటూ ఆవు గొంతు పట్టుకుని భక్తిసుధ గ్రోలివేస్తుంది. కళేబరాన్ని పిలి కొండలలో మున్న ఒక చిన్న గుహలోకి మోసు కొస్తుంది. అక్కడ— వేదాంతం, పరమాత్మ మొదలైన వాటి నంతా విడివిడిగా పేరి పెడుతుంది. అన్నిటినీ రుచి చూస్తుంది.

"ఆహా! వేదాంతం ఎంత బాగుంది!"

"ఓహోహో! పరమాత్మ దివ్యంగా ఉంది!"

"భలే భలే! బ్రహ్మం బహు రుచికరం!"

"బాగు బాగు! సత్యం కడు మధురం!"

"వాహ్వా! తారకం దిల్ పసందు!"

టక్కుటమారమేమో లొట్టలు వేస్తూ చూస్తూ ఉంటుంది. చిట్టచివర దానికి దక్కేవి— కొసలని సంత తారకం, తత్వం, అహం! కడుపు చాలినంత అయ్యేవరకు నక్క తారకాన్ని, తత్వాన్ని తింటుంది. ... ఈ విందు ముగిసిన తర్వాత అహం మాత్రం మిగిలి పోతుంది. "గురో! అహాన్ని వదలిన వాడే జ్ఞాని! కనుక వదలివేస్తాను..." అంటుంది నక్క.

"తథాస్తు!" అంటుంది పులి.

పాపం— నక్కకు భక్తిసుధను గురించి, వేదాంతాన్ని గురించి, పరమాత్మను గురించి బొత్తిగా తెలియదు. గురువుగారు ఎప్పుడు కటాక్షిస్తారో?

సర్వమంగళం ఇప్పుడు చిన్న జంతువుల జోలికే పోవడంలేదు. కొండ మీది జింకలను కూడ ఎక్కువగా వేటాడటం లేదు. సుందరాంగం చలువ వల్ల రోజులు హాయిగానే గడిచిపోతున్నాయి...... సుందరాంగం బంగారును శరణు వేడింది. బంగారుతో స్నేహాన్ని తెగతెంపులు చేసుకోవడానికి, ఆవులను అపహరించడానికి మంచి నెపం దొరికింది!... అంతా దైవకృప!

13

తనవంటి మెతకవాడికి ఇటువంటి ఆపద వచ్చి పడు తుందని—బంగారు ఏనాడూ అనుకోలేదు. ఎవరికే ఏ అపకారమూ చేయలేదు. ధర్మం తప్పలేదు. మంచిని విడనాడ లేదు. తనకా ఈ ఘోర విపత్తు!

సర్వమంగళానికీ, బంగారుకు నలుపు తెలుపులకు ఉన్నంత తేడా ఉంది. లోపు దాల్చిన అధర్మం సర్వమంగళం. అది ధర్మాన్ని నిట్టనిలువుగా మ్రింగివేస్తున్నది. బంగారు క్రుంగి పోయాడు. "ధర్మమే జయం" అని గుండె దిటవు ఎరచుకున్నాడు.

"మిత్రులారా! పులి నా గోవుల్ని చంపి తింటున్నది. ఇది ధర్మమేనా?" అని తన మిత్రులందరినీ అడిగాడు బంగారు. చిలుకలు, కోయిలలు, పావురాలు, నెమళ్ళు కుందేళ్ళు, ఉడుతలు అన్నీకూడా "అధర్మం" అన్నాయి. "అధర్మం నశించాలి!" అన్నాయి.

"అధర్మం నశించాలి అంటే ఎలా నశిస్తుంది? ఎలా నశింపజేయాలి!?" అన్నాయి కుక్కలు.

"మీ అభిప్రాయ మేమిటి?" అని అడిగాడు బంగారు— పిల్లుల్ని. "పులి ధర్మం తప్పితే ప్రపంచం మునిగిపోదా? పులి గోవుల్ని తింటూ ఉందంటే అది ధర్మమే అయివుండాలి" అన్నాయి పిల్లులు.

కుక్కలు కస్సు మన్నాయి "పులి మనకు ప్రత్యక్ష శత్రువైతే —ఈపిల్లులు మనకు అనుకూల శత్రువులు! ఆవుపాలు గొంతుదాకా త్రాగి, ఆ ఆవులకే ద్రోహం తలపెడుతున్నాయివి పిలికి కృతజ్ఞత,విశ్వాసం అనేవి ఆవగింజంతైనా లేవు నీతిమాలి జాత్యభిమానముతో పక్షపాతం చూపుతున్నాయివి శాంతికి పట్టిన పీడ వదిలించుకోవాలంటే—సర్వమంగళాన్ని చంపడానికి

ముందుగా ఈ పేర్లన్నీ ; టక్కరిసక్కాని పొట్టపెట్టాలి. ..'......'' అన్నారు.

''ఊరుకోండూరుకోండి ! వాటి అభిప్రాయాల పైన మనకేమీ అధికారంలేదు. పక్షపాతం ఉన్నంత మాత్రాన అవి మనకు చేసే అపకారమేమీ లేదు. '' అన్నాడు బంగారు.

ఒకనాడు అతనికి చిట్టడవి చివర టక్కుటమారం కనిపించింది. ''తమ్ముడూ ! పులి సాగోపుల్ని చంపి తింటున్నది. ఇది ధర్మమంటావా '' అని అడిగాడు.

''మీగొడవలునాకనవసరం! అయినా అడిగావుగనుక లోకాభిప్రాయాన్ని ఏమిటో చెప్పక తప్పదు. నాకు తెలిసినంతవరకు సర్వమంగళ పాల్భౌముఃవారు అపర ధర్మరాజు !...సముద్రాలు ఇంకిపోవచ్చు, సూర్యుడు పడమటి దిక్కున పుట్టవచ్చు, ఆకాశం బ్రద్దలు కావచ్చు, కాని... సర్వమంగళంగారు ధర్మం తప్పడం మాత్రం జరగదు అటువంటివారు సి గోవుల్ని చంపుతున్నారంటే — అధర్మానికి నువ్వే పాలుపడి ఉండాలి. పులిరాజువారు వారిధర్మాన్ని కాపాడు కోవడానికి సి గోవుల్ని చంపుతూండాలి.'' అన్నది టక్కుటమారం.

చెట్టు మీద నక్కివున్న చిట్టికోతికూడా ఈమాటలు విన్నది. 'అయ్యా బంగారూ ! టక్కుటమారమే సర్వమంగళం, సర్వమంగళమే టక్కుటమారం! కనుక వారుచేసే ప్రతిపనీ ధర్మబద్ధమైనదేనంటారు వీరు. అలా అనకపోతె తారకమంత్రమూ లేదు, తత్వావృలమూ లేదు'

కోతి ఇలా అనగానే— టక్కుటమారం ఇకఅక్కడ ఆగకుండా, నీలికొండల వైపు పరుగు తీసింది.

...బంగారు ఓర్వగలిగినంత వరకూ ఓర్చాడు సర్వమంగళం దౌర్జన్యానికి అంతూ పొంతూ లేక పోడంతో——అతని ఓపిక పూర్తిగా నశించిపోయింది కోపమంటే ఏమిటో ఎరుగని బంగారు కోపోద్రిక్తుడై పోయాడు. తన గోవుల్ని రక్షించుకోవడం తన కర్తవ్యమను కున్నాడు. అతని నిర్ణయాన్ని విని సెబాసన్నాయి.—కుక్కలు.

ఒకనాడు పులి ఒక ఆవును చంపింది. బంగారు తన చేతిలోని గొడ్డలిని బలంకొద్దీ విసిరాడు. పులి దెబ్బను తప్పించుకొంది. ఆవుశవాన్ని అలాగే వదిలిపెట్టి నీలి కొండలలోకి పారిపోయింది.

లేగదూడ —చచ్చిపోయిన తనతల్లి శవంచుట్టూ తిరుగుతూ కన్నీళ్ళు కార్చింది. గుండెలు పగిలిపోయేటట్లు 'అంబా' అంటూ రోదించింది. ప్రాణంలేని తల్లి పొదుగును ఆకలితో నాకింది. ఈ దృశ్యం చూచి బంగారు గుండె పగిలి పోయింది.

''గోపాలురారా ! పులి ఆటలు ఇక ఎన్నో రోజులు కొనసాగవు దాన్నితరిమేస్తాను. ధైర్యంగా ఉండండి'' అన్నాడు ఆవులతో.

పులిని పారద్రోలటం బంగారుకు సాధ్యం కాలేదు పులి సుంతైనా భయపడటం లేదు. అతడు గొడ్డలి విసరినప్పటినుంచీ, అది చాలాజాగ్రత్తగావచ్చి ఆవులను తస్కరిస్తోంది. తనగొడ్డలితో బంగారుదాన్ని ఏమీ చేయలేక పోయాడు. అదిగూడా బంగారును ఎదుర్కొని అతన్ని చీల్చి వేయడానికి తయారుగానే ఉంది.

సర్వమంగళం పీడవదిలించుకోవడం అన్నపాపియాలకంటే ముఖ్యంగా కనిపించింది బంగారుకు. ఎంత చెప్పినా వినని ఆమొండి జంతువును చంపకుండా తాను పింఛధర ప్రతాపకరం [illegible] పులిని చంపి వేయ దలచు కున్నాడు, అయితే అతని ఎంత త్యాగానికి జరిగితే అంత మేలు !... కాని సర్వమంగళం బలవంతమైన జంతువు. దానికి బాకులవంటి కోరలు, ఉలుల వంటి గోళ్ళూ ఉన్నాయి. దానిముందు తాను బలహీనుడు. ఏదైనా మంచి ఆయుధం సంపాదించ గలిగితే తప్ప—సర్వమంగళాన్ని జయించటం అసాధ్యం !

పట్నానికి వెళ్ళి తుపాకీ ఒకటి కొని తేవాలనుకున్నాడు బంగారు. తుపాకితో పులిని బెదిరించవచ్చు. అప్పటికీ అది దాని అలవాటు మానక పోతే— దూరం నుంచే కాల్చి చంపి వేయవచ్చు. కనుక తన గోవులను రక్షించ గలిగినది—తుపాకి ! ....

14

ఆకాశవాణికి ఇప్పుడు క్షణమైనా తీరిక ఉండటం లేదు. అరణ్యమంతా తిరుగుతూ— సర్వమంగళం బంగారుల వివాదంగూర్చి ప్రచారాలు చేయసాగింది. బంగారును మిత్రద్రోహి అన్నది సర్వమంగళాన్ని శాంతి దేవత అన్నది.

''బంగారు పరమ దుర్మార్గుడు ! రాక్షసుడు ! తేనె పూసిన కత్తి ! తియ్యటిమాటలతో ఇంతవరకు గోవుల్ని మోసగించాడు : చివరికి—ప్రాణం ఇచ్చే పులిరాజును కూడా మోసగించ దలచు కున్నాడు ''

బంగారు నాయకం—ప్రపంచానికి వెల్లడై పోయింది. వాడు మద్యం త్రాగుతాడు మాంసం తింటాడు జూదమాడు తాడు శత్రుకాఠిన్యం పంది పులిరాజుగారి మకాంపెట్టిన నీలికొండలను ఆక్రమించ [illegible] ?...

బంగారు అక్రమంగా నీలి కొండలలోకి వచ్చా [illegible] కీకారణ్యంలోకూడా జొరబడ్డాడు వారాలే [illegible] కర్రీ వేటాడు తీసు పోవ [illegible] మొదలుపెట్టాడు [illegible] పట్టుకొన్నా అతడు ఎలాగూ ఎప్పుడైనా [illegible] మాంసం తినమరిగిన బంగారు [illegible] దౌర్జన్యం మానుకోలేదు ఇక [illegible] పులిరాజు [illegible] ధర్మాన్ని [illegible] మోసానికి మోసం [illegible] బంగారు [illegible] పులిరాజుగారు గోవుల [illegible] కోసం [illegible] కుంటున్నారా ? [illegible] ! [illegible] ఒకటి, పులిరాజుగారు [illegible] దానం చేస్తున్నాడు [illegible] దొంగ, మోస [illegible]



[illegible] పులి రాజాను దాగలమన్న మేమీ లేదు. ధర్మం అతని పక్షంలో ఉంది. ధర్మానికి, అధర్మానికి నడుమ చెలరేగుతున్న ఈ సంఘర్షణలో పులిరాజా అద్భుత విజయాన్ని సాధిస్తాడు. అతని విజయం మన విజయమే నండోయ్. పులిరాజా వర్ధిల్లాలి! బంగారు నశించాలి!..." అంటూ ఆకాశవాణి ఉపన్యాసాలు దంచేస్తోంది. సర్వమంగళం ఈ మాటల్ని ఆకాశవాణిచేత కంఠతా పట్టించి, మరీ ప్రచారానికి పంపింది.

అప్పుడప్పుడు టక్కుటమారంకూడా బంగారును గూర్చి దుష్ప్రచారం చేస్తూ ఉంది.

"సోదరులారా!. బంగారును నాఅన్న అని చెప్పుకోవడానికి నేను చాలా సిగ్గు పడుతున్నాను. పెద్దవారితో సోదరత్వం కంటే శత్రుత్వమే మేలుకదా? అతడు పయోముఖ విషకుంభమని నాకిన్నాళ్ళూ తెలియలేదు. అతని అక్రమాలూ, దౌర్జన్యాలు మితిమీరి పోతున్నాయి. నేను అతని తమ్ముడను కదా? నా విషయంలోకూడా నీతి, నిజాయితీలను పాటించక, నన్ను దిక్కులేని అనాధుణ్ణి చేశాడు. అతని గోవులలో నాకు సగభాగం రావాలికాదా? అయితే అవుల్ని మాత్రమే నాకిచ్చి, మిగిలిన వాటిని కైవసం చేసుకున్నాడు. న్యాయంగా నాకింకా చాలా గోవులు రావలసి ఉన్నాయి. నేను నోరులేని వాణ్ణి! ఈ అన్యాయాన్ని నేను సహించి ఊరుకున్నానే కాని, అవతార పురుషులైనటువంటి సర్వమంగళంగారు సహించగలరా? వినాశకాలే విపరీత బుద్ధి అంటారు పెద్దలు. వినాశకాలం దాపురించింది గనుకనే బంగారు శాంతిసూత్రాలనిచ్చి పూర్తిగా నాశనం చేసి, హద్దుమీరి ప్రవర్తిస్తున్నాడు. సర్వమంగళంగారు ఆదుర్మార్గుణ్ణి అణచి వేసి, ధర్మాన్ని పునరుద్ధరింపగల సందుగ గోజు దగ్గరలోనే ఉంది సర్వమంగళ చక్రవర్తికి." అంటూ శ్రోతలవైపు పరికాయించి చూసిందిటక్కుటమారం.

ఒక్క జంతువైనా జై కొట్ట లేదు.

టక్కుటమారమే "జై" అని కేకవేసి, రెండోసారి "సర్వమంగళం చక్రవర్తికీ—" అంది మళ్ళీతానే "జై" అనుకొంది. ప్రతిసారీ దానికి ఇలాగే జరిగింది.

"గురూ! మాట్లాడు తున్నంతసేపూ — జంతువులు వింటూయిగాని, తమరి పేరు చెబితేమాత్రం జేకొట్టడం లేదు. వాటిలో ఉత్సాహం కనిపించడం లేదు." అన్నది సర్వమంగళంతో.

"అంతేనట్రా తిండిపోతా? అయితే నీకు పెడుతున్న పిండాకూడు దండగేనన్నమాట!" అన్నది పులి చులకనగా. టక్కుటమారం మనసు చాలా బాధపడింది. సర్వమంగళం తనని ఏహ్య భావంతో చూడటం ఇదే మొదటి సారి గురువుగారికి తనపట్ల ఏర్పడిన దురభిప్రాయాన్ని పోగొట్టు కోవడానికి టక్కుటమారం రేయింబవళ్ళు కష్టపడి ప్రచారంచేయసాగింది.

తీరుబడిగా ఉన్నప్పుడెల్లా సర్వమంగళం కారడవికిపోయి, బహిరంగ సభలు జరిపి, బంగారును తూర్పారబట్టి వస్తున్నది.

ఇది ఇలా ఉండగా— కోయిలలు, చిలుకలు, పిచ్చుకలు జరిగినది జరిగినట్లే చెప్పుకోసాగాయి. చిట్టి

బంగారు నడచిన బాట

[illegible] చెప్పసాగాయి.

"[illegible]
[illegible]
అందాల బావా!......"

ఈ విధంగా పులిపాటలు ఒక్కొక్కటే పెరిగిపోతున్నాయి. బంగారు వద్దన్నాడు. గ్రామవాలు కున్నాడు బెదిరించాడు. లాభం లేకపోయింది. మూర్ఖుడి మనస్సు ఎవరు మార్చగలరు? చెడిపోయే వాణ్ణి ఎవరు బాగు చెయ్యగలరు? బంగారు సహనం కోల్పోయాడు. ప్రళయకాల రుద్రుడే అయినాడు........"

"ప్రళయకాల రుద్రుడే అయిపోయాడా? అయితే పులిగాడి పాపం పండిందన్నమాటేగదా అన్నయ్యా?",

"కానోయ్ తమ్ముయ్యా! బంగారుకు కోపం రాదు వచ్చిందా ఇక తిరుగు లేదు...

పటపటమని పండ్లు కొరికా— సై
పులిరాజా పాపాలు ... — సై
బంగారన్న తుపాకీ తెచ్చెరా— సై
పెను గుండ్లు ధామ్మనుచు ప్రేల్చెరా— సై
పులి బుడగలా పేలి పోవురా — సై
ప్రాణాలంతా సంతసించురా— సై
భళాహోయి భాయి తమ్ముడా"

బంగారు తుపాకీ తెస్తున్న విషయం సర్వమంగళానికి తెలిసింది మళ్ళీ అడవిలోకి వెళ్ళింది "ప్రజలారా! బంగారు రాక్షసుడు శాంతి సూత్రాలకు తిలోదకాలిచ్చి [illegible] ఇదితలపెట్టి తుపాకీ తెస్తున్నాడు. ప్రతి జీవిని చంపాలని వచ్చేస్తున్నాడు. నిరుపమాన వనాన్ని నాశనం చేయాలని చూస్తున్నాడు. ఆ మహాత్ముడు మీ అందరినీ రక్షించాడు. తిరుగుబాటు చేయాలని ముహూర్తం [illegible] దమ్ములను బంగారు మీ వర్గీయులను తుదముట్టించాలని బంగారు మీ మీదికి దాడి చేస్తున్నాడు. దాని శిక్ష మీకొచ్చి పడుతుంది. మీకోసం పులి మీకోసం ఉంది. అడవి వదలిపోరా! మాకోసం పడుకున్న పక్షికోసం కోపడానికి ఇదే తక్కువ అవకాశం!... ప్రాణాలు వదలండి! మీ మాతృ ప్రకృతి కోసం ప్రాణాలర్పించండి! ఇది సమయం! మహావీరులారా! మీ ధైర్య సాహసాలు చూపండి! విజయ లక్ష్మి మిమ్మల్ని వరిస్తుంది! విజయం మీదే!.....అంతలోకం..."

"వర్ధిల్లాలి!" అన్నాయి జంతువులు.

"బంగారు—"

"వర్ధిల్లాలి!"


"అంతలోకం కాదు! బంగారు..."

"అదే! వర్ధిల్లాలి!"

టక్కుటమారం మాత్రం "చావాలి!" అని అరిచింది. తర్వాత అది "సర్వమంగళ చక్రవర్తికీ— అంది. మామూలు ప్రకారం రాకపోయేసరికి "జై!" అన్నది.


జంతువుల గుంపు ఆవేశంతో పిండిపోయింది. అవి అనుకోకుండా లేచిన సర్వమంగళం గర్జించింది. "నోరు ముయ్! చెప్పినది వినకుండా మీరు [illegible]" అంటూ టక్కుటమారాన్ని కసురుకొంది.

(సశేషం)



సంపెంగలూ సన్నజాజులూ

అవసరాల రామకృష్ణారావు



2

ఇంటర్ పరీక్ష ప్రైవేటుగాకట్టి ప్యాసవడం తప్ప నా జీవితంలో ఆ తరువాత చెప్పుకోతగ్గ పెద్దమార్పు లేవీలేవు. అన్నయ్య అదివరకే బీ కాం ప్యాసై బాంకులో ఉద్యోగం చేస్తున్నాడు. వాళ్లిద్దరి అదరాభిమానాలతో నా జీవితం తెలుసుకోలేనంత వేగంతో గాలి పడగలా, పూల పడవలా గడచి పోయింది.

అన్నయ్య ఒకనాడు ఎవరో ఒకాయన్ని తీసుకొచ్చి పరిచయం చేశాడు. ఆయన బియ్యే ప్యాసయ్యాడట. ఏదో కంపెనీలో పనిట. పరిచయ వాక్యాలలోనే పూర్తి భోగట్టాలు చెప్పి 'మీరు కూచుని మాటాడుకుంటూ ఉండండి, నేను బట్టలు మార్చుకు వస్తాను' అని లోపలికి వెళ్లేడు. ఆయన నా కుర్చీకి ఎదురుగా కూచుని నన్ను పరీక్షించడం ప్రారంభించాడు. నాకు ఒళ్లు మండింది ఆయనమీద కాదు, అన్నయ్యమీద.

'ఇల్లు గూడ్దురుగాని రండి. ఫరవాలేదు అలా బూట్సుతో రావచ్చు' అని ఆయన్ని లోపలికి తీసికెళ్లేరు. అలా అన్ని గదులూతిప్పి అన్నయ్య గదిలోకి తీసికెళ్లి కూచోపెట్టేను.

'ఇదిగో మా అన్నయ్య గది. ఈ పేపరు చదువుకుంటూ ఉండండి. అన్నయ్య వస్తాడు, మాటాడవచ్చు. పాపం మీరు వాడికోసమేగా వస్తా? నా క్కొంచెం పనుంది, అలా వెళ్లొస్తా. మరేం అనుకోరుగా?' అంటూ ఆయన తెలతెలబోతూంటే నేను ముసి ముసినవ్వులు నవ్వుతూ ఇవతలి కొచ్చేశాను. ఆయన్ని వెళ్లనిచ్చి వదినతో అన్నయ్యంటాడూ:

'చూశావా మంగళా, ఇది ఆ పెద్ద మనిషికి చేసిన మర్యాదా?'

'ఓ! ఒడ్డూ పొడుగూ చాలా పెద్ద మనిషి. నువ్వెంత పెద్ద మనిషివో. ముక్కూ మొగం తెలియనివాణ్ణి ముందు కూచోపెట్టి మాట్లాడుతూ ఉండండని నీ పటుకు నువ్వు జారుకోడమేకదూ మర్యాద! దానికి తగిన మర్యాదే నేనూ చేశాను. అయినా పరాయి ఆడదాన్ని అలా రెప్ప వాల్చకుండా చూస్తూ కూచోడానికి అతని కెంత సిగ్గు లేకపోయిందో!'

ఈసారి వదిన అందుకుంది. మా ఇంటికొచ్చి మాటా పలుకూ నేర్చిన మైన కోరే అది. మా దగ్గిర నేర్చి మమ్మల్నిమించిన మాటల మరాటీ అది.

'పరాయి ఆడదాన్ని ఒళ్లూ పయీ తెలీకుండా చూడ్డానికి అతగాడేం అంత పోకిరీమనిషి కాదు ఒకవేళ చూసినా ఆ తప్పు అతని కళ్లదిగాని అతనిది కాదు. ఇంతటి చక్కదనం చూస్తే ఏ రెప్పవాలు తుంది!'

నేను వదిన్ని వెక్కిరించాను. ఆమె మళ్లీ వెక్కిరించింది.

'మీ ఇద్దరిమధ్యా నేనున్నాను. ఇద్దరూ కలిసి గుంభనగా నన్ను వెక్కిరించడం కాదుగద ఇది?' అన్నాడు అన్నయ్య నవ్వుతూ. మళ్లీ తనే మొదలు పెట్టేడు.

'ఇలాంటి మనిషికోసం ఇన్నాళ్లూ వెతుకుతున్నాను. ఇప్పటికి దొరికేడు. నా సెలక్షను మంచిదో కాదో ఇక కాలమే నిర్ణయించాలి. తల్లీ తండ్రీ మశూచికం వచ్చి ఒక్కరోజు తేడాలో పోయారట. 'ఇద్దరూ కలిసి రాలేదుగాని కలిసి ప్రయాణం చేశారు. కలిసి వెళ్లిపోయారు ఎంత అదృష్టవంతులు!' అంటాడు. అంతేగాని కన్నీరు కార్చడు ఉన్న పొలం కాస్తా తండ్రి పెట్టిన లిటిగేషన్ క్రింద తీరిపోయిందిట. 'సొంత భూమి దున్నుకు సుఖపడ్డ వాడెవడు?' అంటాడు. చేతిలో రేఖ ఉండాలి రెక్కలో సత్తు ఉండాలి. బుర్రలో బుద్ధి ఉండాలి ఇవుంటే మనకేంలోటు?' అంటాడు. అప్పుడే బుక్‌స్టాల్‌లోకి వచ్చిన కొత్త ఇంగ్లీషు నవల కొనుక్కుని చేతిలో పట్టుకుని లాంబ్రెట్టా ఎక్కి అలా తిరుగుతూ ఉంటాడు. సరదా మనిషి. చూసి సరదా పడవలసిన మనిషి. అంతేకాదు. చెయ్యెత్తు మనిషి. చెయ్యెత్తి దండం పెట్టవలసిన మనిషి ముఖ్యంగా నీలాంటి దానితో చెయ్యి కలపవలసిన మనిషి అతని లాంబ్రెట్టాలో ఇంకా వెనకసీటు ఖాళీగా ఉండడం మన అదృష్టం. నాకు అన్ని విధాలా నచ్చిన సంబంధమిది. నీకు నచ్చేదని నీ మొహం చూడగానే......'

అన్నయ్య ఇంకా ఏమోమో చెప్పుకుపోతున్నాడు. చెప్పలేని సిగ్గు తెరలు నన్ను ముంచుకు వచ్చాయి. నన్ను పరీక్ష చేస్తున్న తెల్లని మొహమూ ఎత్తైన బుగ్గలూ, చిన్నకళ్లూ, ఉంగరాల జుట్టూ స్మృతిపథంలోకివచ్చి మరక్కడ ఉండలేక గది లోకిపోయి తలుపేసుకున్నాను వదిన వచ్చి తలుపు కొట్టింది. కిటికీ దగ్గిరకు వచ్చింది. నేను ఆ తలుపులూ మూసేశాను.

'కిటికీ తలుపులు కూడా బిడాయించుకోవలసిన రోజులు ముందున్నాయిగాని నాకు లోపల కొంచెం పనుంది. తలుపు తియ్యి'

వదిన తలుపులు విరగబాదినా నేను తియ్యలేదు.

'తలుపు గడియ పెట్టగలవుగాని నా నోటికి గడియ పెట్టలేవుగా? నే నన్నమాటలు నీ చెవిలో పడకుండా ఉంటాయా? నోటికీ కళ్లకీ మూతలు పెట్టిన బ్రహ్మ తన తెలివి తక్కువ తలంపుకొద్దీ చెవి మూత పడిందని మానవుల్ని కరుణించి చెవులకి మూత పెట్టలేదని నీకు తెలుసుగా?' నేను రెండు చెవుల్లోనూ వేళ్లు పెట్టుకున్నాను. వదిన తలుపు సందుల్లోంచి చూసింది.

'వేళ్లు పెట్టుకున్నా లాభంలేదు, నేనన్న మాటలు వినపడక మానవు. ఒకప్పుడు ఒకరికి చిరుమీసం ఉందని అన్నగారిని బెదరగొట్టిన అమ్మాయిగారూ? ఇప్పుడు మీ వంతు వచ్చిందండి. అబ్బాయిగారి స్వరూపంచూసి ఇదయిపోయినట్టున్నారు, అతనికి తగుమాత్రం మూగ అని తమకి తెలియదు కాబోలు! అయినా శుభమా అని పెళ్లి చేసుకోబోతున్న తమరిని వేళాకోళం పట్టిస్తే నాకేం కలిసొచ్చెగాని ఉన్నమాట చెప్పకుండా దాచిపెట్టడం భావ్యం కాదు చూడండీ. ... పెళ్లి కొమారుడి గొంతుకుంది చిత్తగించారూ, ఆడ మేకపిల్ల గొంతుక కూడా ఆగదు. అదేం పెద్ద లోటనికాదుగాని......' వదిన మ్యేహేహే అని మేకలా అరిచింది. నేను ఒళ్లుమండి భళ్లున తలుపు తీశాను.

'నీకేమైనా మతి పోయిందా ఏమిటి వదినా ఇవాళ? ఏ డ్యాన్సుచేసే ఆట బొమ్మకైన 'కీ' ఇంత సేపని ఉంటుంది. నీకు మా అన్నయ్య బతికున్నాళ్లకీ సరిపడే కీ ఇచ్చి వదిలి పెట్టేశాడా ఏమిటమ్మా?'

'నాక్కాదు. మతిపోయిందెవరికో ఓసారి అద్దంలో చూసుకుంటే సరీ..... ఆ ఎరుపెక్కిన ఒళ్లూ, ఆ మెరుపెక్కిన కళ్లూ......'

నేను మళ్లీ తలుపేసేశాను. అయిదు నిముషాలు ఆగినట్టు ఆగి వదిన తలుపు దడ దడ కొట్టింది.

'మంజూ, మంజూ, త్వరగా తలుపు తియ్యాలి. మీ అన్నయ్యా అతనూ మళ్లీ ఇలా వస్తున్నారు.'

నేను హడావిడిగా తలుపుతీసి వంటింటివైపు పరిగెత్తేను. మొహం రుద్దుకుని పెరట్లోంచి వస్తున్న అన్నయ్యను ఢీ కొన్నాను. వదిన నవ్వింది.

'చూడన్నయ్యా వదిన నన్నివాళ ఎలా ఫూల్‌ని చేస్తోందో'

'సైకలా ఉందిగాని ఆమె ఉత్సాహానికి కారణం వేరులే. ఇలారా చెప్తాను'

వదిన మొహం ఒక్కసారి వెలిగిపోయింది.

'వద్దొద్దు, చెప్పొద్దు—నామీద ఒట్టే' అని వదిన అంటూనే ఉంది. అన్నయ్య ఎడంచేత్తో పొట్ట చూపించి కుడిచేత్తో మూడువేళ్లు చూపించాడు.

'అమ్మ! ఎంత గడుగ్గాయివి! ఎంత గడుస్దానివి! పరమేశ్వరా, మా వదిన సుకుమారి. మళ్లీ మళ్లీ కనలేదు. నీ దయవల్ల ఒకసారే ఇద్దరు గాని ముగ్గురుగాని......'

'అలాగే నువ్వు కందువుగాని......'

'నీ తిక్క కుదరాలంటే అదేమందు. ఏరా, అన్నా సినిమా పార్టీ ఏదిరా మరి?'

'అలాగే ఇవాళే వెడదాం' వదిన అందుకుంది,

'మేకపిల్లని కూడా తీసి కెళ్దామా, గుస గుస లాడుతూ కూడా వస్తుంది'

'చూశావురా, ఇలా అయితే నే సినిమాకు రాను'

'మా చక్కా వస్తావు. వస్తానని చెప్పి నువ్వు వచ్చిందెప్పుడు గనక!' అన్నాడు అన్నయ్య. మేం నలుగురం బయలుదేరి వెళ్లేసరికి ఆ సినిమా సగంవరకు అయిపోయింది. మే మిద్దరం వేరే వెళ్లేసరికి ఆ సినిమాయే ఆ ఊళ్లోంచి వెళ్ళిపోయింది!

ఏ వస్తువా సరి అయిన ధరకు దొరకని ఈ రోజుల్లో పెళ్లికొడుకు రేటు పెరిగిపోడంలో పెద్ద విశేష మేమీలేదు. అక్కడికి ఆ నామాన్ని కట్టుకుని పెళ్లికి వచ్చిన వాళ్లకోసం పెళ్లి తంతు సక్రమంగా జరగడంకోసం మరో ఇంత డబ్బు ఖర్చు పెట్టడంలో పిల్ల నిచ్చుకున్నవాళ్ల పెళ్లి ముందయిపోడంలో ఆశ్చర్యమూ లేదు. అన్నిటినీ మించి సాధారణంగా పెళ్లిళ్ల ముహూర్తాలు రాత్రి పన్నెండు దాటితేగాని పెట్టుకోరు. దొంగలు పెట్టుకునే ముహూర్తాలు కూడా ఆ దరిదాపుల్లోనే ఉంటాయి కాబట్టి శుభ ముహూర్తం అంటే అల్లుడు అత్తవారింట్లో కన్నంవేసే సుముహూర్తం అనే నా నిర్వచనానికి అట్టే ఆక్షేపణ ఉండదనుకుంటాను.

ఇక అర్ధరాత్రివేళ అందరూ 'ఆడంబరాలు' ధరించి జరీ నగలూ, రాళ్ల నగలూ గుచ్చుకుంటూండగా, ఏడుస్తున్న పిల్లల్ని ఎగదోసుకుంటూ నూటికి తొంభైపాళ్లు అక్షింతలు 'పురోహితుల'పై జల్లుతూండగా ఉక్కలో, పొగలో చెవులు చిల్లులుపడే మంత్రాల, బ్యాండు మేళాల, ఓకార్డుల త్రిధ్వని సంగమంలో మునుగుతూ తేలుతూ కళ్లు జ్యోతుల్లా మండుతూండగా 'నాసిక' కోదా వారి జన్మస్థానమని రుజువు చేస్తూండగా, కర్పూరపు దండల్లోనూ, పూలమాలికల్లోనూ విశ్వ విహారంచేసే క్రిమి కీటకాల్ని ఏరుకుంటూ లోళ్ళ కుంటూ—ఒక్కొక్కరు ఏమనుకుంటున్నారో ఏడుకొండలవాడికే ఎరుక. వారు 'మమ' అని పైకంటున్నారో 'యమా' అని లోలోపల ద్విజుణ్ణి దీవిస్తున్నారో వారికే ఎరుక. ఎందుకంటే ఈ తంతు అంతా అన్నయ్య పెళ్లిలో చూశాను, అంతకంటె యథావిధిగా జరిగిన మా ఫ్రెండు వసుంధర పెళ్ళి కూడా చూశాను. దాని కసలే పెళ్లి ముందునుంచీ కళ్ల జబ్బు. పెళ్లయినా తరువాత కొయ్యకండలు పెరిగేయి. వాటితో ఆర్నెల్లపాటు నరకం అనుభవించింది. ప్రస్తుతం అంగుళం దళసరి కళ్లద్దాల సహాయంతో అరగజం దూరంలో ఉన్నది ఆడమనిషో, మగమనిషో పోల్చ గలుగుతూందనుకోండి. అది వేరే విషయం.

కొండమీద చాలామంది దేవుళ్లు వెలిశారు గాని కొండమీద, మేడమీద కాపుర మున్నవారు అరుదు. అలాంటి అన్నవరం—ఇది కూడా మా



సంపెంగలూ సన్నజాజులూ

అన్నవరమే!—సత్యనారాయణస్వామి సమక్షంలో, ఒక చల్లటి సాయం సమయంలో బంధువులూ, స్నేహితులూ కలిసి పదిహేను ఇరవైమంది వర్య వేక్షణలో మా ఆపెళ్లి ఆధునిక ఆదర్శాలకు అనుగుణంగా క్లుప్తంగా పొందుగా ముగిసింది ఇందులో ఇందుకు విరుద్ధమైన వెలితి కలిగించే విషయం కూడా ఒకటుంది ఆయన కట్నం పుచ్చుకోడం, మేం ఇవ్వడం ఏవిధంగా సమర్థనీయమూ అవి నాకోసం నాన్నగారు ప్రత్యేకించిన సొమ్ము వగైరా విధంగానూ ఉపయోగించడం అన్నయ్యకిష్టం లేదు అదిగాక ఆయన చదువుకని బాగా అప్పు అయిందట ప్రస్తుతానికి అది తీర్చి క్రమంగా ఏ నగలో చేయించి నా సొమ్ము నాకు ఇచ్చి వేబుదామని మావారి ఉద్దేశం.

పెళ్లికి మా వసుంధరా దాని మొగుడూ వచ్చారు వదిన తఃఫున వాళ్ల నాన్నగారు సత్యనారాయణ గారూ, ఆయన తోడల్లుడూ, మరో ముసిలావిడా వచ్చారు ఆయన తఃఫున వాళ్ల మేనేజరుగారి కుటుంబమూ ఒకరిద్దరూ కోవర్కర్సూ వచ్చారు. మావారి బంధువుఃంటూ వచ్చింది వారి అక్క వరసలు కామేశ్వరి అని ఒకావిడా, ఆవిడ పినతల్లి కనకమహాలక్ష్మమ్మగారూ నాను అన్నయ్య బ్యాంకు ఏజెంటూ, చైనీస్ యోగ మాయాదేవీ, ఆవిడ అన్నయ్య వచ్చారు

వీళ్లందరికీ ఆ రాత్రి విందు ఏర్పాటు చేశాడు అన్నయ్య ఆహూతులు తక్కువమంది అవడంచేత ఎక్కువ పదార్థాలు రుచికరంగా చేయించడానికి వీలైంది నలుగు రైదుగురు పెద్దవాళ్లూ ఒకరిద్దరు పిల్లలూ తప్ప మిగిలిన వాళ్లంతా ఇంచుమించు ఒకే వయసు వాళ్లం అవడంచేత విందు తమాషా కబుర్లతో చాలా సరదాగా గడిచింది చుక్కల ఆకాశం చాందినీగా, వెన్నెల బార్లైట్ కాంతిగా, విశాలమైన ఆరు బయలు డైనింగు హాలుగా చల్లని పిల్లగాలి అనుభవం ఎయిర్ కండిషన్‌గా ఆ వైశాఖ బహుళ దశమినాడు ఏ విధమైన హెచ్చు తగ్గులు లేకుండా పరస్పరం జోక్సు విసురుకుంటూ గడిపిన ఆ వివాహంనాటి విందు రాత్రి అనుభవం నేనెప్పుడూ మరచి పోలేనిది

పెళ్లికి నాకు చాలా రకం బహుమతులు వచ్చాయి కాని నేను కలకాలం జ్ఞాపకం ఉంచుకునేది అందులో ఒకటే ఒకటి అది అన్నయ్య నా కిచ్చిన భాగవతం అందులో ముందు పేజీలో ఇలా ఉంది

> ఇచ్చెడిది భాగవతమట
> పుచ్చుకొనెడి ధన్య తోడ పుట్టినదట నే
> నిచ్చెడిది పెళ్ళిలోనట
> ఇచ్చెద వేరొండు పొత్త మివ్వగనేలా?

ఎంత బాగా రాశాడు అన్నయ్య! ఎంత చక్కటి కానుక ఇచ్చాడు! భావాలుఉంటే ఉండుగాక వాటిని వ్యక్తీకరించి సందర్భానుసారంగా వాడుకొనే చాతుర్యం మాత్రం అందరికీ ఉండొద్దూ? అసలు బీదవాడని భావించబడే పోతన ఎంత గొప్పవాడని! రాముడికి నైవేద్యంగా బెల్లం ముక్క పెట్టినట్టు ప్రతిస్కంధం ముందూ ఒక పద్యంలో ప్రార్థన సమర్పించి—అంకితమివ్వాలని - బాటక వాడి—మొగలిరేకు అన్ని పుటలలో అన్ని రూపాలనూ కృష్ణుడికే అర్పించిన పోతన ఎంత కొంటెవాడని! ఆ పుస్తకం నా హృదయానికి హత్తుకున్నాను. నా శిరస్సుకు తాకించాను నేను చదువుకునే గదిలో నాకు అందుబాటులో ఎప్పుడూ ఆ పుస్తకం ఉంటుంది రాత్రి పడుకోబోయేముందు అందు లోనివి కనీసం ఒకటి రెండు పద్యాలైనా చదువుకుంటేగాని నాకు తృప్తి కలిగేదికాదు.

నన్ను ఆయన కాపురానికి తీసికెళ్లే రోజున అన్నయ్యా వదినా స్టేషనుకి వచ్చారు దుఃఖంతో బొంగురుపోయిన కంఠంతో అన్నాను.

'వెలితి నిండిఉన్న ప్రపంచంలో మేటి విలువైన మనసులు మీవి! మీలాగే 'మనుష్యుల్ని నిండుగా' బ్రతకమని దీవించండి'

ఇదేమిటేవ్, ఈ పిలుపు ఎక్కడ్నుంచి? పిలుపులు వల్లేవేస్తూ కూచుంటే చేతులు చెప్పు చేతల్లో ఉండవు జాగర్త'

'ఒక అయ్య చేతిలో పెట్టాక ఇక చెప్పు చేతల్లో ఉండేదేమిటి? ఇంకో నేఃపోయాక మీ చెల్లి మిమ్మల్ని ఇలా పలకరిస్తే అదే గొప్పమాట!' అంది వదిన

అన్నయ్యా వదినా ఆ పరిస్థితుల్లో అలా మాట్లాడానికి మనస్సుకి ఎంతగా శిక్షణ ఇచ్చుకున్నారో నాకు తెలీదుగాని నిమిషాలు గడిచిన కొద్దీ జరగబోయే ఎడబాటు వూహిస్తూ నా గుండె కొట్టుకోసాగింది అసలానేళ పొద్దుట్నుంచి నా మనసు మనసులోలేదు ఈ ప్రయాణానికి సిద్ధమై ఎలా వచ్చానో నాకే తెలీదు వెంటనే ఉత్తరం రాయమనిగాని, ఇల్లు జాగర్త అనిగాని ఇలాంటి ఒక్కముక్క, వదిన మాట అటుంచి అన్నయ్య నోటినుంచి అయినా రాలేదు, ఎందుకని? లభిమానంలేదా? ఆందోళన ఉండదా? పైకి ప్రకటించలేమని?

పైగా అన్నయ్య నవ్వుతూ ఒక కొత్త పేకా, ఒక కోవా బిళ్లల పేకెట్టూ నాకు అందచేశాడు.

'చూడండి! హాయిగా ఈ బిళ్లలు చప్పరిస్తూ ఈ పేక ఆడుతూ కూచోండి ప్రయాణం చేసినట్టే ఉండదు కాలం గడిచినట్టే ఉండదు'

'ఏమమ్మోయ్ మంజూ అతని కివ్వకుండా బిళ్లలన్నీ నువ్వే కాచేసేవు గనక!' గంటయింది మరి వస్తాం టా టా'

ఒక్క ఊపుతో రైలు కదిలింది నా కళ్లను కన్నీటి తెర కప్పేసింది ఆ తెర తీస్తే జరిగిపోయిన చిన్న నాటిక నా కళ్లముందు మెదిలింది వాళ్ల బాస్ గురించి అన్నయ్య చెబుతూ ఉండేవాడు ఒకసారి క్యాజువల్ లీవు శాంక్షను చేయించుకోడానికి అన్నయ్య వాళ్లింటికి వెళ్లేడుట

భాస్కరరామయ్యగారిల్లు పెద్ద బంగళాట. అందులో డ్రాయింగు రూం అమర్చిన పద్ధతి, కర్టెన్లకీ, తలగడా గలీబులకీ గోడకీ, నేలకీ ఉపయోగించిన లేత రంగులూ, లతలూ చూస్తే కళంటే తెలిసిన మొహం కంకణంకట్టక మానదట 'ఆ ప్రశాంతతా' నిశ్శబ్దతా చూస్తే అందమూ ఆనందమూ అనేవి వేరే ఎక్కడున్నాయి ఇలాంటి చోటున తప్ప!' అని ఎవడు అనుకుంటూండగా

43 వ పేజీ చూడండి



న్యూయార్క్

వరల్డ్ ఫెయిర్!

సి. రమాదేవి

[న్యూయార్క్‌లో చాలా పెద్దదిగా జరిగిన-జరగనున్న "ప్రపంచ సంత"ను ప్రత్యక్షంగా చూసి అమెరికానుంచి పంపిన శ్రీమతి రమాదేవిగారి వ్యాసం యిక్కడ వేస్తున్నాము. సం॥]

పన్నెండంతస్తుల ఎత్తైన స్టెయిన్ లెస్‌స్టీల్ గోళం 'యూనిస్ఫియర్'

1964-65 వరల్డ్ ఫేర్‌ను గురించి అందరూ వినే ఉంటారు మన పేపర్లు కూడా బాగా రాసి ఉంటాయి వివిధ దేశాలు, రకరకాల పరిశ్రమలు మొదలైనవి పాల్గొన్న ఈ 'ప్రపంచ సంత'ను చూడాలనిపించింది

మిషిగన్ స్టేట్ నుండి ఇక్కడకు ఆరువందల మైళ్ళ దూరంలో నున్న న్యూయార్క్, వరల్డ్ ఫేర్ చూడటానికి వెళ్ళాము న్యూయార్క్‌లో దిగంగానే కంగారు పుట్టింది ఎక్కడ చూచినా చీమల్లాగా మనుష్యులే, ఎవరిని చూచినా ఏదో పని మీద హడావిడిగా పోతున్నట్లే కనుపిస్తారు ఏ రోడు మీద చూచినా ఎన్ని వేలకార్లో! అక్కడ కారు డ్రైవింగ్ చాలా కష్టం కాని బస్సులు, సబ్ వేస (భూగర్భంలో నుంచి ప్రయాణం చేసే రైళ్ళ) మొదలైన వాటన్నిటి మూలకంగా ప్రయాణం మాత్రం చాలా సౌకర్యంగా ఉంటుంది ముఖ్యంగా ఈ దేశంలో దాదాపు అన్ని ఊళ్ళలోనూ, సిటీ మాప్‌లు దొరుకుతాయి మాప్ మూలంగా మనం ఎక్కడ ఉన్నామో?, ఎక్కడికైనా పోవాలంటే ఎలా పోవాలో మొదలైనవన్ని సులభంగా తెలుసుకో వచ్చు సిటీమాప్ మాదిరిగానే వరల్డ్ ఫేరంతటికి కూడా ఒక పెద్ద 'మాప్' దొరుకుతుంది

వరల్డ్ ఫేర్‌కు వెళ్ళడానికి రద్దీ ఎక్కువగా ఉంటుందని ప్రత్యేకంగా కొన్ని బస్సులు అవి నియమించారు రోడల మీద మార్కులు దోవను చూపుతూ ఉంటాయి అందుకని వరల్డ్ ఫేర్‌కు సులవుగా వెళ్ళవచ్చు

1964—65లో ఉండబోయే ఈ 'సంత' దాదాపు 360 రోజులు తెరచి ఉంచబోతున్నారు 64వ సంవత్సరంలో ఏప్రియల్ 22న ఈ దేశపు ప్రెసిడెంట్ జాన్సన్‌తో ప్రారంభోత్సవం చేశారు తిరిగి 64వ సంవత్సరం అక్టోబర్ 18వ తారీఖు మూసివేశారు మళ్ళీ ఈ సంవత్సరం అంటే 1965 ఏప్రియల్ 21న ప్రారంభించి, అక్టోబరు 17న మూసి వేయ బోతున్నారు మామూలుగా ఈ దేశంలో అక్టోబర్ ఆఖరు నుండి మార్చి నెలాఖరువరకు చలికాలం ఉధృతంగా ఉంటుంది అందు మూలంగా ఇలా చేయువలసి వచ్చింది.

ఇంక ఈ వరల్డ్ ఫేర్ ఆవరణ అంతా కలిపి దాదాపు 6000 ఎకరాలు ఉంది సుమారు రెండు ఏళ్ల నుండి కట్టడం ప్రారంభించారు ఈ ఫేర్‌లో ఉన్న 150 పెవిలియన్స్‌కు (ప్రదర్శనలకు) శాశ్వతమైన బిల్డింగ్‌లు కట్టారు లోపలంతా విశాలమైన వీధులతో, లైట్లతో ఒక చిన్న వూరు మాదిరిగా నిర్మించారు ఈ ఫేర్‌ను చూడటానికి వచ్చే ప్రయాణీకుల కార్లు పార్కు చెయ్యడానికి నాలుగు బ్రహ్మాండమైన పార్కింగ్ ప్రదేశాలు ఏర్పాటు చేశారు ఈ నాలుగు ప్రదేశములలో 20,000 కార్లు పార్కు చేసేందుకు స్థలం ఉంది ప్రతి పార్కింగ్ ప్రదేశం దగ్గర ఆటోమాటిక్ మీటర్స్ ఉన్నాయి పార్కింగ్ ప్రదేశంలో ఇంకా కార్లు పెట్టటానికి చోటు ఉన్నది లేనిది తెలుపుతాయి ఈ పార్కింగ్ ప్రదేశం నుండి అసలు ఫేర్‌కు వెళ్ళడానికి ప్రయాణీకులకు ఉచితంగా బస్సులు ఏర్పాటు చేశారు మామూలుగా వచ్చే ప్రయాణీకులకు ప్రత్యేకంగా ఎక్కువ బస్సులు, సబ్‌వేస్ ఏర్పాటు చేశారు ఈ వరల్డ్ ఫెయిర్ నిర్మాణానికి సుమారు 2 బిలియన్ల (రెండు వందల కోట్ల) డాలర్లు ఖర్చు చేశారు

ఈ ఫేర్‌లో నలభై ఐదు దేశాలు, నలభై ఆరు పారిశ్రామిక శాఖలు, యునైటెడ్ స్టేట్స్‌లోని 20 రాష్ట్రాలు, కార్లు, మెషిన్లు, ప్రయాణ సౌకర్యాలకు సంబంధించిన మరో నలభై పారిశ్రామిక సంస్థలు, వినోదాలకి సంబంధించిన ఇరవై శాఖలు పాల్గొన్నాయి మొత్తం అన్ని కలిపి వరల్డ్ ఫేర్‌లో నూటయాభై పెవిలియన్స్ ఉన్నాయి ప్రతి ఒక్క బిల్డింగ్ చూడంగానే దేనికదే బ్రహ్మాండమైన భవనం లాగా కనుపిస్తుంది ప్రతి ఇండస్ట్రియల్, మెకానికల్ పెవిలియన్‌కు లక్షలమీద ఖర్చు పెట్టారు

టిక్కెట్టు తీసుకుని లోపలకు వెడ్తూంటే 'ఆటోమాటిక్'గా రికార్డు అయిపోయేందుకు మెషిన్లు పెట్టారు వీటిమూలంగా ఫేర్‌ను చూడటానికి ఎంత మంది వస్తారో తెలుస్తుంది 'సంత' లోపలకు వెళ్ళంగానే మన మొక పెద్ద ఎగ్జిబిషన్ చూడటానికి వెడ్తున్నామన్న భావన పొరపాటున కూడా రాదు ఇదొక పెద్ద నగరం ఒక నగరానికి ఉండాల్సిన హంగులన్ని ఉన్నాయి ఎక్కడ పడితే అక్కడ. రెస్టారెంట్స్, పబ్లిక్ టెలిఫోను బూత్స్, సర్వీస్ బూత్స్, తప్పిపోయిన పిల్లలు రిపోర్ట్ ఇవ్వడానికి, తెచ్చుకోవడానికి మొదలైన ఏర్పాటు అన్ని ఉన్నాయి అంత దాకా ఎందుకు ఎవరైనా చిన్న పిల్లలతో వచ్చి తోపుడు బళ్ళు లేకుండా ఉంటె, వాటిని అద్దెకు ఇచ్చే ఏర్పాటు కూడా ఉంది ఫేర్ అంతా నడిచి చూడలేని వాళ్ళకు చిన్న, చిన్న బళ్ళు మాదిరివి ఉన్నాయి అందులో, నలుగురు, ఐదుగురు కలసి కూర్చోవచ్చు, ఇంకా ఎక్కువ మంది కూర్చునేందుకు వీలైనవి ఉన్నాయి పైన టాపు అంతా తెరిచి ఉండి, అన్నీ చూసేందుకు వీలుగా ఉంటుంది బండిని పోనిస్తూ డ్రైవర్ ప్రతి ప్రదేశాన్ని వివరిస్తాడు ఇంకా ఈ ఫేర్ అంతా ఆకాశంలో నుంచి చూడటానికి హెలికాప్టర్ రైడ్స్, స్కై రైడ్స్, (చిన్న బుట్ట లాంటిది ఇనప వైరు మీద నుంచి వెడ్తుంది, 'అగ్గిరాముడు' సినిమాలో లోయలు దాటే వాటి లాగా ఉంటాయి) మోనోరైలు (క్రింద ఏమీ పట్టులేకుండా రైలు పెట్టె పై భాగం మాత్రం అతుక్కుని ఉంటుంది ఇదంతా ఎలెక్ట్రిసిటీతో నడప బడుతుంది ఇలాటివి ఈ దేశంలో మామూలు రోజు ప్రయాణాలకు కూడ ఏర్పాటు చెయ్యాలనుకుంటున్నారు) మొదలైనవి ఉన్నాయి

ఇక ఈ ఫేర్‌లో బెర్లిన్, ఇండియా, ఐర్లండ్, కొరియా, డెన్మార్క్, వెనెజులా, హాంగ్‌కాంగ్, స్పెయిన్, ఆస్ట్రేలియా, జపెన్, బెల్జియమ్, ఫ్రాన్స్, స్వీడన్, స్విట్జర్లాండ్, మలేషియా, ఆఫ్రికా, గ్రీస్, ఫిలిపియన్స్, చైనా, థాయ్‌లాండ్, మెక్సికో, ఇండోనేషియా, ఇంకా కొన్ని చిన్న చిన్న దేశాలతో కలిపి 44 దేశాలు పాల్గొన్నాయి

మెరిలాండ్, మాంటానా, వెస్ట్ వర్జీనియా ఇలినాయ్స్ న్యూమెక్సికో, హాలివుడ్, న్యూ ఇంగ్లండ్, వోక్లహామా, న్యూయార్క్, విస్కాన్‌సిన్, న్యూజెర్సి, మిస్సోరి, అలాస్క, లూసియానా, మిన్నిసోటా మొదలైన రాష్ట్రాలు పాల్గొన్నాయి ఇవికాక యింకా సుమారు 20 పెవిలియన్స్, వినోదాలకు సంబంధించి వి ఉన్నాయి పైన చెప్పిన పెవిలియన్స్‌లో ప్రతి దానికి బ్రహ్మాండమైన భవనాలు కట్టుకున్నారు ముఖ్యంగా జనరల్ మోటార్స్, జనరల్ ఎలెక్ట్రిక్ పోర్డు, క్రైజ్లర్, బెల్ టెలిఫోను లాంటి పెద్ద సంస్థలు కట్టిన భవనాలన్నీ ప్రత్యేక ఆకర్షణలు

వరల్డ్ ఫేర్ అగపటికే ప్రత్యేకత, ఆకర్షణ "యూనిస్ఫియర్." ఇది వరల్డ్ ఫేర్‌కు చిహ్నం.

ఈ దేశమేలో 'ఒక పెద్ద ఉక్కు [illegible] వాళ్ళు, వరల్డ్ ఫేర్‌కు చిహ్నంగా ఒక గోళం తయారుచేసి ఫేర్‌లో పెట్టారు ఇంతవరకు ప్రపంచంలో మానవుని చేత తయారు కాబడిన ఏకైక పెద్ద గోళం దానిని స్టెయిన్‌లెస్ స్టీల్‌తో తయారు చేశారు ఈ గ్లోబుకి తొమ్మిది లక్షల, నలభై వేల (9,40,000) టనుల లోహం ఉపయోగించబడింది దీని ఎత్తు నూట నలభై (140'), అడుగులు, వ్యాసం నూట ఇరవై అడుగులు గ్లోబు మీద ఉన్న ప్రతి దేశపు రాజధాని ఒక లైటుతో మార్క్ చెయ్యబడింది దీని చుట్టు రంగురంగుల లైట్లతో గుండ్రంగా ఫౌంటెన్స్ ఏర్పాటు చేశారు వీటన్నిటి కంటె ఈ 'యూనిస్పియర్' ప్రత్యేకత ఏమిటంటే! ఆకాశంపై భాగాన ఆరు వేల మైళ్ల (6000) ఎత్తు నుండి క్రింద నున్న భూమిని చూస్తే ఏ విధంగా కనపిస్తుందో అదే విధంగా కనుపించేటట్లు తయారు కాబడింది

ఈ వరల్డ్ ఫేర్‌ను పూర్తిగా చూడ్డమనేది ఎవరికి సాధ్యం కాని దనుకుంటాను పంతలో ఉన్న పెవిలియన్స్‌లో దాదాపు మూడు వంతులకు పైగా ఉచితంగానే వెళ్ళవచ్చు ఇంత వరకు వరల్డ్ ఫేర్‌కు సంబంధించిన విషయాలు రాశాను ఇంక పెవిలియన్స్ లోని విశేషాలు

న్యూయార్క్...

కొన్ని ప్రదర్శనలు

పెప్సికోలా పెప్సికోలా అంటె అందరికి తెలిసే ఉంటుంది ఇది ఒక కూల్ డ్రింక్ ఒక కూల్ డ్రింక్ కంపెని వాళ్ళు ఇంత చక్కటి పెవిలియన్‌ను ఎలా తయారు చేశారా అనిపిస్తుంది ఈ పెవిలియన్ చూడాక వాల్ట్ డిస్నీ పిల్లల కోసం పుట్టిన ఒక ప్రత్యేక వ్యక్తి అని ఒప్పుకోవాలి ఈ పెవిలియన్ మటుట్టు రకరకాల తోలుబొమ్మలు లాంటివి పెట్టారు లోపలకు వెళ్ళగానే అక్కడ ఒక చిన్న పిటకాలువ ఉంటుంది ఆ కాలువలో ఒక చిన్న బోటు ప్రయాణం చెయ్యాలి ఒక్కొక్క బోటులో నలుగురు కూర్చునేందుకు వీలవుతుంది వరుసగా ఈ బోట్లన్ని ఒక చిన్న గుహను ప్రవేశిస్తాయి ఆ గుహ లోపలకు వెడుతుండగానే మనకు 'ఇది ఒక చిన్న ప్రపంచం' అన్న పాట వినిపిస్తుంది అది నిజంగానే ఒక ప్రపంచం ఆ గుహలోపలంతా చిన్న చిన్న బొమ్మలు, పక్షులు, జంతువులు డాన్సులు చేస్తాయి రకరకాల గొప్ప అలంకారాలతో రంగు రంగుల లైట్లతో ఆకాశంలో దేవకన్యలు లాగా నక్షత్రాలు, చంద్రుడు మేఘాల మధ్య డాన్సులు ఉన్నాయి

'బొమ్మలన్ని రకరకాల వాయిద్యాలు పట్టుకుని వాయిస్తూ ఉంటాయి ఈ బొమ్మలు కూడ రకరకాల దేశాలకు సంబంధించినవి ఉన్నాయి అమెరికా, జపాన్ ఇండియా, ఇంకా మొదలైన దేశాలు, వాటి తాలుకు బొమ్మలు, ఆ బొమ్మలకు ఆయా దేశాల పద్ధతులతో అలంకరణతో ఆయా దేశపు తాలూకు డాన్సులు చేశాయి ఇండియాకు సంబంధించిన చోట బుట్ట బొమ్మలు లాగా పరికిణీలు, మణిపూరి డాన్సు బట్టలు పాపిడి పిందిరీలు, మొదలైనవన్ని ఉన్నాయి ఏ దేశపు బొమ్మలు వచ్చినప్పుడు ఆ దేశములో ప్రాముఖ్యత వహించిన భవనాలు వెనుక కదిలే బొమ్మలతో ఏర్పాటు చేశారు ఫ్రాన్సు బొమ్మలకు ఐఫిల్ టవర్, ఇండియాకు తాజ్ మహల్ ఈ విధంగానే మిగిలిన దేశాలకు కూడా చేశారు ఆ పాట కూడా రకరకాల భాషలతో ఉంటుంది ఇదంతా కలిపి 5, 6 నిముషాల పడవ ప్రయాణం ఉంటుంది మనం లోపలకు ప్రవేశించి ఆ బొమ్మలన్ని చూడంగానే మన నోరు కళ్ళూ కూడా మూతబడవు మూసేది కొద్ది నిముషాలైనా మర్చిపోలేము ఇంత మటుకు తక్కిన విషయాలను గురించి వివరంగా రాయగలిగేవేమో కాని దీన్ని గురించి రాయలేక పోయానని ఒప్పుకోవాలి దీన్ని గురించి ఎవరూ రాయలేరు అది చూచి ఆనందించాల్సిందే!

ఇండియా


మన ఇండియా పెవిలియన్ బిల్డింగ్ బావుంది. ఇండియాలోని పరిశ్రమల పురోభివృద్ధి, ప్రస్తుతం ఇండియాలో మనం తయారు చేసుకో గలుగుతున్న మిషినులు, వస్తువులు చూపాలి పెవిలియన్ అంతా మన ఇండియన్ మ్యూజిక్ వినబడేటట్లు చేశారు. కాని మన పెవిలియన్ కొద్దిగా నిరుత్సాహపరచిందనే చెప్పాలి వస్తోంది మంచి అవకాశం సద్వినియోగ పర్చుకోలేక పోయింది మన దేశంలో తయారయ్యే బొమ్మలు (దంతపువి, కొండపల్లివి) వస్తువులు ఇక్కడ వారు చాలా ఇష్టం పడుతారు. అలాటి వస్తువులు ఎక్కువ అమ్మకానికి లేవు ఉన్నవి కూడా చాలా ఖరీదుగా ఉన్నాయి రకరకాల గుడ్డలు మాత్రం బాగా అమ్మేరు ఇండియన్ రెస్టారెంటులో ఆహారము కూడా చాలా ఖరీదుగా ఉంది. అక్కడ అన్నిటి కంటె చవుక భోజనం 4 డాలర్లు నెహ్రూ స్పీచెస్, పుస్తకాలు, ఇండియన్ మ్యూజిక్ అమ్మకానికి ఉన్నా ఏమోనని అడిగి చాలా మంది నిరుత్సాహ పడ్డారు మనకంటె పాకిస్తాని వాళ్ళు వస్తువులు బాగా అమ్ము గలిగారు.

థాయ్‌లాండ్

ఇది ఒక చిన్న దేశము ఈ దేశపు నాగరికతకు మన దేశపు నాగరికతకు చాలా పోలికలు కనుపిస్తాయి వీళ్ళకు కూడా గుళ్ళు గోపురాలు ఉన్నాయి వీళ్ళ పెవిలియన్‌ని బాంకాక్‌లోని బుద్ధుని పాద ముద్రలు ఉన్న పెంబూరి మండపానికి నకలుగా ఈ భవనాన్ని కట్టారు ఇది పూర్తిగా ఇండియాలోని దేవాలయాలను పోలి ఉంటుంది.

జనరల్ ఎలెక్ట్రిక్

జనరల్ ఎలెక్ట్రిక్ ఈ దేశము ఒక పెద్ద పారిశ్రామిక కార్పొరేషన్, చిన్న చిన్న ఎలెక్ట్రికల్



“ఎలక్ట్రిక్. పవర్ బిల్డింగ్స్” దగ్గర ఒక దృశ్యం.

విద్యుత్ ద్వారా జరిగే అణుశక్తి కి రకరకాలైన పరికరముల దాకా సమస్తమైన వస్తువులు తయారు చేయు విధం. పిల్ల పెవిలియన్‌కి 'ప్రోగ్రెస్ లాండ్' అని పేరు పెట్టి ఎలెక్ట్రిసిటీ వచ్చినప్పటి నుండి ఇప్పటి వరకు సామాన్య అమెరికన్ కుటుంబము ఎలెక్ట్రిసిటీ, దాని వల్ల వడవ బడువస్తువులు ఏ విధంగా ఉపయోగించుకుంటూ ఉన్నారో, 1910 నుండి 1960 వరకు వస్తువులలో మార్పు, అందం, పురోభివృద్ధిని చూపించారు. ఒక్కొక్కసారి 250 ప్రేక్షకులకు కుర్చీలు ఏర్పాటు చేసి ఆ కుర్చీలు, కుర్చీల ముందున్న స్టేజి, ఆ భవనము అంతా కదులుతూ ఒక్కొక్క భాగమే చూపుతుంది. ఈ భవనం అంతా ఒక 'డోమ్'ని బోర్లించినట్లు ఉంటుంది. ఆకాశంలో నక్షత్ర పరిశోధన శాలవలె ఏర్పాటు చేసి, దాని లోపల సూర్యుడు అణువులు, వాటి నుండి వెలువడు బ్రహ్మాండమైన శక్తిని చూపిస్తారు.

ఇంకా తక్కిన పెవిలియన్స్‌లో ఒక చోట ఇంకొక పది సంవత్సరములలో అమెరికా ఎలా అభివృద్ధి చెందుతుందో వూహించి, నిర్మించి ఒక చోట చూపారు. స్పేస్ అభివృద్ధిని ఒక చోట, రకరకాల కెమికల్స్, వాటి మిశ్రమము వలన వచ్చే పరిణామము, తయారగు పరిశ్రమలు మరియొక పెవిలియన్‌లోనూ, రకరకాల తల రంగులు, గృహాలంకరణకు సంబంధించినవి మొదలైనవని విడి విడిగా పెవిలియన్స్‌లో చూపించారు. ఇంకా ఇందులో రకరకాల సర్కస్సులు, పిల్లలు ఆడుకునేందుకు పార్కులు, ఆడిటోరియంలు, "జూ"లు ఫేర్‌ను అంతా ఎత్తు నుండి చూచేందుకు ఎత్తైన టవర్లు, ఫ్లాట్‌ఫారమ్, సినిరమా వంటి సినిమాలు ఇంకా ఎన్నో ఎన్నో ఉన్నాయి.

ఈ వరల్డ్ ఫేర్‌ను ప్రయివేటు కంపెనీలు కొన్ని కలసి ఏర్పాటు చేశాయి. ఈ ఫేర్ ఇంత వరకు నిర్మించిన సంతలన్నింటికన్నా పెద్దది. ఫేర్‌ను ఇన్స్యూర్ చేసిన ఇన్స్యూరెన్స్ కంపెనీ వాళ్ళు దానిలోపల ఉన్న వస్తువులను దాదాపు నూట యాభై కోట్ల రూపాయలకు పైగా విలువ కట్టారు. ఫేర్ అంతటిలో దాదాపు ముప్పై వేల మంది మనుష్యులు పని చేస్తున్నారు. ఫేర్‌ను ప్రారంభోత్సవం జరపక మునుపే మూడు కోట్ల టిక్కెట్లకు పైగా అమ్ముడు పోయాయి. ఫేర్‌ను తెరచి ఉంచే రోజుల్లో 70 మిలియన్ల (ఏడు కోట్ల మందికి) పైగా చూడటానికి వస్తారని అంచనా వేశారు. ఈ వరల్డ్ ఫేర్ న్యూయార్క్ నగరంలో నిర్మించినందువలన ఆ నగర వాసులకు 23 మిలియన్ డాలర్ల ఖరీదు చేసే పార్కు, "జూ"లు, యూనిస్ ఫేర్ ఇంకా ఎన్నో లభించాయి. శాశ్వతంగా నిర్మించిన రకరకాల భవనలన్నిటితో ఒక పెద్ద కాలేజిని ఏర్పరచాలని చూస్తున్నారు.

వరల్డ్ ఫేర్ చూస్తున్నంత సేపు కలానికి అందని ఏవో అనుభూతులకు లోనవుతాము. నూట యాభై పెవిలియన్స్‌లో పదిహేను పెవిలియన్లని గురించి కూడా రాయలేక పోవటానికి కూడా కారణం స్థలాభావమే! ★

ఎదిగే పిల్లల సమస్య

మీ అభిప్రాయం ఏమిటో...?

విశాఖ గారి 'ఎదిగే పిల్లల సమస్య' చదివిన తరువాత ఆ వ్యాసానికి కొన్ని సవరణలు అవసరమేమో నని సూచిస్తున్నాను. ఈ విషయంలో పాఠకులు కూడా ఏకీభవిస్తారనుకుంటాను.

విశాఖగారి ఉద్దేశ్యాల ప్రకారం ఎదిగే పిల్లల విషయం, ముఖ్యంగా ఆడపిల్లల విషయం ఒక గడ్డు సమస్యగా ఉన్న మాట వాస్తవమే. కాని ఇది ఎటువంటి కుటుంబాలలో ఉన్నదీ అనే విషయం మనం కాస్త లోతుగా ఆలోచించి చూడాలి. ఆవిడ వ్రాసిన ప్రకారం రోజూ సాయంకాల మయ్యే సరికి సింగారించుకుని స్నేహితురాళ్ళ ఇళ్ళకు వెళ్ళటానికి ఎంత మంది సామాన్య కుటుంబాలలో వీలవుతుంది? సామాన్యంగా మధ్య తరగతి కుటుంబాలలోను, బీదకుటుంబాలలోను ఆడపిల్లల చదువు అనుకున్నంత తేలికగా జరిగే విషయం కాదు. వారికి కావలసిన పుస్తకాలు కొని, జీతాలు చెల్లించి (స్కూల్సులో అక్కరలేదేమో అనుకోకండి. కళాశాలల్లో కావాలి కదా), కొంచం అనువైన బట్టలు నాలుగు జతలు కుట్టించేసరికి పై చెప్పిన కుటుంబాలలో ఆర్థికంగా కొంత ఇబ్బంది కలుగుతుంది. పైగా ఈ విధమైన కుటుంబాలలో ఏదో ఒక రకంగా మగ పిల్లలకు అన్ని సౌకర్యాలు కలిగేలా చూస్తారు. ఆ పద్ధతిలోనే ఆడపిల్లలకు సౌకర్యాలు కల్పించాలంటే సామాన్యమైన విషయం కాదు. అందులోనూ ఈ కరువు రోజుల్లో. అదీకాక ఈ విధమైన కుటుంబాలలో సామాన్యంగా ఆడపిల్లలు 13, 14 ఏళ్ళు రాగానే తల్లికి గృహ కృత్యాలలో సహాయం చేయవలసి వస్తుంది. ఇక ఆ పిల్ల అందరిలోకి పెద్దదై యుండి, తరువాత చిన్న పిల్లలు — తమ్ముళ్ళు, చెల్లెళ్ళు ఉన్నారంటే ఆ అమ్మాయికి స్కూలుకు వెళ్ళేందుకే టైము చాలదేమో అనటంలో అతిశయోక్తి లేదనుకుంటాను. ఇక ఇటువంటి వారు రోజు కొక ఇస్త్రీ జత బట్టలు కట్టుకుని సాయంత్ర మయ్యేసరికి షికారుకు పోవటమంటే, అంది ఎంత వరకు సాధ్యపడుతుందో మనం వూహించవచ్చు.

కాని విశాఖ గారు వ్రాసిన విధంగా కొంత వరకు సంపన్న కుటుంబాలలో జరగటానికి అవకాశం ఉంటుంది. ఇటువంటి కుటుంబాలలో కల ఆడ పిల్లలకు మగ పిల్లలతోపాటు అన్ని సౌకర్యాలు కలిగిస్తారు. పైగా రోజు కొక ఇస్త్రీ జత బట్టలు వాడటానికి కాని, సాయంత్ర మయ్యేసరికి సింగారించుకుని స్నేహితురాళ్ళ ఇళ్ళకు పోవడానికి కాని, ద్వారాల దగ్గర నిలబడటానికి గాని ఇటువంటి వారికి కొంతవరకు అవకాశం ఉంటుంది. వారికి ఇంటియందు ఎటువంటి బరువులు, బాధ్యతలు ఉండవు. పెద్ద వారే ఇంటి విషయాలన్నీ సమర్థించుకుంటారు. పైగా వంట మనుష్యులు, నౌకర్లు, వారికి అన్ని ఏర్పాట్లూ ఉంటాయి. కనుక 24 గంటలూ రేడియో వద్ద కూర్చునేందుకు గాని, పత్రికలు చదవటాన్ని గాని వారికున్నంత అవకాశం సామాన్యమైన కుటుంబాలలో అసాధ్యం. ఇది చదివిన సంపన్న కుటుంబాలు నా మీద దండెత్తకుందురు గాక! ఎందుకంటే ఉన్న విషయం విపులీకరించాను. అలో చిస్తే ఉన్న నిజం బోధపడక పోదు.

ఎదిగే పిల్లల విషయం ఎంత సమస్యగా ఉందో ఎదిగిన పిల్లల విషయం కూడా అంతే సమస్యగా ఉంది. ఎలాగో కష్టపడి కళాశాల చదువు పూర్తి చేస్తారు. అదృష్టం లేకపోతే కొందరికి అదీ పూర్తి కాదు. మధ్యలోనే నిలిచిపోతుంది. పోనీ డిగ్రీలు పొందాము కదా ఉద్యోగాలు చేద్దామంటే అదీ ఏమంత సులువు కాదు కదా. ఎన్నెన్ని ఉద్యోగాలు, రికమండేషన్లు, లంచాలు కావటుకే సరిపోవటం లేదు. అటువంటప్పుడు కష్టపడి చదువుకుని డిగ్రీలు పొందిన అమ్మాయిలు చేయగలిగిందేముంది. ఉద్యోగం వచ్చినప్పటికే వస్తుందని ఇనవద్ద ఉద్యోగానికల్లా దరఖాస్తు పంపుకుని మెదలకుండా కూర్చోవలసిందే కదా! ఈ ఉద్యోగాన్వేషణతోనే అమ్మాయికి 1, 2 సంవత్సరాలు గడిచి పోతాయ్. ఇంతలోకే అమ్మాయికి 21, 22 సంవత్సరాలు వస్తాయ్. పోనీ చదువుకున్న పిల్లకదా అని కట్నం లేకుండా వివాహం చేసుకునే సత్పురుషుడొక్కడూ ఉండడు.

పోనీ కట్నం ఇచ్చి వివాహం చేద్దామా అంటే ఇటు అమ్మాయి చదువు కొరకూ ఖర్చు పెట్టి మళ్ళీ 5, 6 వేలు కట్నంగా ఇవ్వటానికి అమ్మాయి తల్లి దండ్రులకు తాహతు ఉండదు. ఇక ఈ పరిస్థితులలో అమ్మాయి ఏ రెండో పెళ్ళి వాడినో లేక తన కన్నా తక్కువ చదువున్న వాడినో తక్కువ కట్నంతో చేసుకోవలసి వస్తుంది. ఇవన్నీ ఇట్లా ఉండగా ఎవరి దారిన వాళ్ళను బ్రతకనివ్వాలని లోకానికి అనిపించదు. 'అమ్మాయికి పెళ్ళెప్పుడు చేస్తారు? సంబంధాలేమైనా చూస్తున్నారా' ఈ విధమైన ప్రశ్నలతో లోకులు ఎదురుగా తల్లి దండ్రులను బాధిస్తారు. చాటుగానేమో అమ్మలక్కలు అంతా చేరి 'ఆ, దానికి పాతికేళ్ళొస్తుంటే ఇంకేం పెళ్ళి! పిల్ల బాగా ముదిరిపోయింది' ఈ విధమైన విమర్శలు చేస్తుంటారు. ఇదే సంపన్న కుటుంబాలలో అయితే చదువు చెప్పించినప్పటికీ అవసరమయినంత కట్నం ఇచ్చి అమ్మాయిలకు వివాహాలు కూడా చేయటానికి అవకాశం ఉంటుంది.

ఎటువంటి సమస్యలైనా సామాన్య, బీద కుటుంబాలలోనే అధికంగా ఎదుర్కోవలసి వస్తున్నది. ఈ విషయంలో పాఠకుల అభిప్రాయమేమిటో తెలుసుకుందామని ఉంది. ఇంతవరకు అమ్మాయిలకు (ఎదిగిన) ఉద్యోగావకాశాలు కల్పించ బడితే సమస్య తీరుతుందని వూహించ వచ్చునేమో!

— 'కౌశిక్' ★



శ్రీరస్తూ శుభమస్తూ శం
టరం.... తరం.... టరం

అన్న ప్రియ కృతిలోని ఒక్కొక్క చరణాన్ని ఒక్కొక్క స్థాయిలో పాడుతూ తలదువ్వుకుంటున్నాడు వేణుగోపాలం.

హఠాత్తుగా పాటఆపి వంటింట్లోకి పరుగెత్తాడు.

“లలితా !”

పూజ చేసుకుంటున్న లలిత ఇటు తిరిగింది.

“ఇటురా ! ఒక నిమిషం.... అర్జెంటు....”

అయిదు నిముషాలయింది. ఆమె వచ్చింది.

అతడి కళ్లల్లోని వెలుగు చూచింది. ఇందాకటి సంగీతం కూడా విన్నది మరి. ఏమిటి— అని అడిగింది నోరు తెరవకనే.

“సువార్త, సుందరీ ! సువార్త ! ఇవాళ నీ నాథుడి చేతికి రెండు వందల నలభై రూపాయలొస్తాయి.”

“ఎక్కడి నుండి ?”

“మహా ఘనత వహించిన సర్కారు వారి నుండి! నాకు మన ఇంక్రిమెంటు ఇవ్వకుండా రెండేళ్ళు నిద్దరోయి— ఈ మధ్య మేలుకున్నారు.”

“ఓహో—”

“అంచేత ఈ సుముహూర్తాన నేను నీకు ఏదయినా కొని పెట్టదలచుకున్నాను. ఏం కావాలి కోరుకో !”— అని గర్వంగా, భక్తుడి ఎదుట ప్రత్యక్షమయిన మహావిష్ణువులా అడిగాడు వేణు. ఆవిధంగా అతడు అడగగలిగిన అవకాశాలు వాళ్ళ జీవితాల్లో ఎన్నో రాలేదు.

తన భర్త మీద జీవితం చల్లని చూపు చూడలేదని—ఎందరో భార్యల్లాగే లలిత కూడా నమ్మేది.

ఇప్పుడతడి చూపులో, మాటలో చిందుతున్న సంతోషం ఆమె గమనించింది. నచ్చిన బొమ్మతో ఆడుకుంటున్న బిడ్డను చూచిన తల్లిలా— నిండి పోయింది ఆమె మనసు.

“ఊ— కోరుకో ! ఒక జత బంగారు గాజులు —ధర్మవరం పట్టుచీర— మహాబలిపురం యాత్ర —ఏది కావాలో కోరుకో—”

“నాకేమీ వద్దండీ— చింతా చికాకూ లేకుండా, హాయిగా నవ్వుతున్న మీరే నాకు అన్ని ఇహపరాలూను—”

“ప్రతి రత్నాకరం చదవడం మానేయి—”

“నిజంగానే నాకేమీ వద్దు—”

“అట్లాకాదు. నేను ఏదో ఒకటి కొన దలచుకున్నాను నీకు—”

“అయితే మీ ఇష్టం— మీకేది నచ్చితే అది తీసుకురండి—”

“అదుగో ఆ మాటంటేనే నాకు మండుకొస్తుంది. నిన్నొక మనిషిగా పిలిచి ఏమికావాలని అడుగుతున్నానా ?—నీ ఇష్టా నిష్టాలు తెలుసుకుండా నా ఇష్ట ప్రకారం కొనమంటావేం ? నీకు మనసులేదా,— నీ కొక అభిప్రాయం ఉండదా— నువ్వొక వ్యక్తివి కావా— అన్నీ నాకు వదిలేస్తే ఏమిటని నీ అర్థం ?.... నువ్వు ఒక మనిషివి. నా నీడవి కావు. అది తెలుసుకో—” అని గబగబ బట్టలు మార్చుకోసాగాడు వేణుగోపాలం.

“ఏవిటో బాబూ— నాకేమీ తెలియదు—” అంటూ పడ్డపని కుపక్రమించింది లలిత.

భోజనం ముగించి బయటపడి తొమ్మిదిన్నరకు బస్‌స్టాండ్‌లో నిల్చొని ఉన్నాడు వేణుగోపాలం— డెబ్బై తొమ్మిది మంది గల ‘క్యూ’లో డెబ్బై ఆరవ వాడుగా.

పది అయింది. మూడు బస్సులు రావడం, వాటిలో రెండు ఆగక పోవడం, ఆగిన ఒక దాని కోసం ‘క్యూ’ తప్పి ప్రతుకడం— అన్నీ జరిగాయి.

నాలుగవ బస్సు వచ్చి సగం జనం తగ్గేసరికి పదీ పది అయింది. వేణు ఆఫీసు పదింబావుకు మొదలవుతుంది.

ఆఫీసుకు వెళ్ళి చెక్కు అందుకుని బ్యాంకికి పంపాలి. ఆ వేళ శనివారం. పన్నెండు దాటితే బ్యాంకు వాళ్ళు డబ్బులివ్వరు. ఇవాళ ఆ డబ్బు అందక పోతే చాల ఘోరంగా ఉంటుంది. నిప్పుల మీద నిల్చున్న వాడిలా చిందులు త్రొక్కాడు వేణుగోపాలం. తన ప్రక్కనున్న, సూటువేసుకున్న బట్టతలాయనతో అంతవరకూ సైప్రసు వ్యవహారమూ అతీ మాట్లాడిన వాడల్లా ఠొప్పుని విషయం మార్చేసి— “ఛీ ! వెధవ బస్సులూ, వెధవ జనమూ....కారు గనుక ఉంటే ఈ చండాలమంతా లేదు. అనుకున్న చోటికి, అనుకున్న వేళకు వెళ్ళి పోవచ్చు—” అన్నాడు వేణు.

సూ. వే. బట్టతలాయన ఒకసారి తలమీది చర్మాన్ని రుమాలుతో తుడుచుకుని— ‘ప్చ్’— అన్నారు.

అంటే ఏమిటని మీ ఉద్దేశం— అని కళ్ళతో అన్నాడు— ఖాళీగా వెళ్ళి పోతున్న టాక్సీని పిలవడానికి డబ్బుల్లేని వేణుగోపాలం.

ఆ టాక్సీని గమనించని సూ. వే. బ. త. చెప్ప సాగారు— “అబ్బే, కారులున్నా లాభం లేదండి ! నాకు చూడండి, ఒకటికి రెండు కార్లున్నాయి. కాని ఏం లాభం.... ఒకటేమో మా ఆవిడ తీసుకు వెళ్తుంది. ఇహ రెండోది నాది, దానిని మా అబ్బాయి తీసుకు వెళ్ళి లారీకి గుద్దించాడు. అంచేత ఇదిగో ఇక్కడ ‘క్యూ’లో ఏడుస్తున్నాను.... గనుక కారుల విషయంలో మీ నమ్మకం ఉత్త భ్రమ మాత్రమే అని చెప్పగలను.... కారు ఉంటే హాయిగా, జోరుగా ఉషారుగా వెళ్లిపోవచ్చునికదూ అన్నారు.... అది చాల పెద్ద అచ్చు పొరబాటు ! కారు అంటూ ఉంటే మీ ఒక్కరికే ఉండదుగా— అడ్డమైన వాళ్ళందరికీ ఉంటాయి కార్లు. . ఆ తర్వాత మరి, కార్లు నడవడానికి రోడ్లు కావాలిగా— రోడ్లు? ఆ రోడ్ల మీద అడ్డదిడ్డంగా సవాలక్ష కార్లు, ట్రక్కులు, బస్సులు, సైకిళ్లు, మనుష్యులు— వీటన్నిటిని మించి ఎర్రదీపాలు, ఉంటాయి. చూశారా, అందుకని కారున్నా సరే ఈ త్రొక్కిడి, ఈ జనమ్ము ఇంకో విధంగా అనుభవించక తప్పదు.” అని చాల వివరంగానే చెప్పారాయన.

అవును— ఇదీ నిజంలాగే ఉంది అనుకుని తల వూపాడు వేణు. కాని లోలోపల ఎక్కడో ఏదో బంకమట్టి ముద్దలా ఉన్నట్లనిపించింది.

ఇంతలో ఒక వింత విషయం జరిగింది.

ఒక ఖాళీ బస్సు వచ్చింది ! ఆ ‘క్యూ’ని మింగ సాగింది.

స్టాప్‌కొచ్చేసరికి తిరిగొచ్చాడని.

కిటికీ ప్రక్కగా కూర్చున్న వేణుగోపాలానికి పంకాతో అవసరం లేదు. కాని దాని గాలి అతడి టేబిలు మీదికి రాక మానదు: అక్కడి కాగితాలని రెపరెపలాడించక మానదు. ఇంతక్కా కిటికీలోంచి గాలి వస్తూంటే పంకా ఎందుకు వేసుకోవాలో తెలియదు వేణుగోపాలానికి. ఆ మాటే మునుపోసారి చెబితే ఆగుర్నాథమూ, వేలుమణీ, పోట్లాటకొచ్చారు. “చెమటతో తడిసి చస్తున్నాం మేము. ఇది ఆఫీసు పంకా, దీన్ని ఆపమనడానికి మీరెవరు ? పంకా అక్కర్లేకపోతే వెళ్లి వరండాలో కూచో—” అన్నారు. ఏమిటో— అసలీ వాడు ఒక మనిషిని గమనించరు కదా !

గడియారం టంగుమని పలికింది. పదకొండున్నర అయింది. ప్యూన్ రజాక్‌ని బ్యాంకికి పంపి అర గంటయింది. వాడింకో గంటలో వస్తాడేమో తన డబ్బుతో....

“వేణుగోపాల్ గారూ !”

ప్యూన్ గొంతువిని అదిరి పడి లేచాడు ఆ పేరు గలవాడు. ప్యూన్ పిలిచాడంటే పెద్ద దొరగారు పిలుస్తున్నారన్నమాట.

వెళ్ళి పెద్ద దొరగదిలో నిల్చున్నాడు వేణుగోపాలం. విశాలమైన మంచంలాంటి టేబిల్‌కావతలగా, నోరంటి పెట్టుకుని భయ భక్తులతో నిల్చుని ఉన్నాడు. దంతం రంగు టెలిఫోను, గాజు పలక మీద పార్కర్ పెన్నులు రెండు, రంగుపెన్సిళ్లు, చిన్న తెల్లకాగితాల పుస్తకం, ముద్దొచ్చే పేపర్ వెయిట్లు నాలుగు, రెండు ట్రేలు, ఇన్— ట్రే— గల ఆ టేబిలు ఉపరితలం ఇంకేదో లోకానికి అద్దం పడుతున్నది.... తాను లోపలికి రావడం గమనించకుండానే గ్రహించిన దొరగారు తన వైపు చూడకుండా, ఎదుట ఉన్న ఫైలుని చూస్తూ పైపుని పీలుస్తూ మధ్యమధ్య కళ్ళు మూస్తూ మళ్లీ తెరుస్తూ, పొగ విడుస్తూ ఉంటే— వారి దృష్టిలో తను నాక మనిషా, లేక ఆ గదిలో ఉన్న వస్తువులలో ఒకటా అన్న సంశయం వచ్చింది వేణుగోపాలానికి.

ఆ సంశయం అట్టేకాలం బతకలేదు.

“ఇదిగో చూడూ ! నువ్వు ఏమిటి ?—”

లేని ... లేక మట్టిలో పడి పొర్లాడుతున్న వాడిని ఇలా మాటల్లో రాపడం మొదలయింది.

ఆ గొంతే మళ్ళీ పలికింది— “నువ్వు గుమాస్తావి....”

నువ్వు పెద్ద యంత్రంలో ఎక్కడో చాల చిన్న మరవి.

మహారణ్యంలో— లేత ఆకువి.

సాహిత్యంలో ‘కామా’ గుర్తువి.

మహా సముద్రంలో నీటి బొట్టువి.

పది వేల లక్షల కోట్లలో ఒక— అంకెవి.

—“నువ్వు గుమాస్తావి. అంతే కాని డైరెక్టరువి కావు ... బహుశా ఎప్పుడూ ప్రమాదం కూడా లేదు....”

నవ్వు— రాక్షసుడి కోరల్లాటి, గుండెల్లోకి విసిరే విషపు ముల్లులాటి, బట్టల్లేని వాడి మీద వీచే డిగ్రీ చలిగాలి లాటి— నవ్వు

...తరువాత ఆ 'సెలో'ని 'ఫ్లగ్' చేసి కాగి తం అక్కడ పెడితే, విష్యయం ఏదో నేను తీసుకో గలను—''

అసలు విష్యయాన్ని తల, తోక ఇపుడే గ్రహించిన వేణుగోపాలం పలికాడు— "ఈవెనింగ్ కాలేజీలో చదువుతామనేవారికి సాధారణంగా 'పర్మిషన్' ఇవ్వమనే 'రూల్' అంటుండండి..., అలాగే ఇస్తున్నామండి.... స్లైలు రెండుసార్లు తిరగడం

మందీ మరొక్కడూ

ఎందుకని ఒక్కసారే 'డ్రాఫ్ట్' కూడా పెట్టేశా నండి—'' అని వివరించాడు.

"అదే చేయవద్దన్నది— నేను విడికి 'పర్మిషన్' ఇవ్వదలచుకోలేదనుకో —, అపుడు ?'' అని, బ్రహ్మాండమైన సమస్యని సృష్టించి పారేసిన

పేజీలో తలను వెనక్కు వాల్చి తన ఆఫీసులో శలాలు నడిపే వారిలో ఒకడయిన ఈ కుర్రవాడి వైపు ఒక్కక్షణం చూచి, ఆ స్లైలు మీద ఏదో గీకి, దానిని నేల మీదకు విసిరి పారేసి, స్పైన్ని గట్టిగా పట్టి పైకి చూశాటు డైరెక్టరుగారు. ఇంకు వారి దృష్టిలో తను లేనని తెలిసి బయట పడ్డాడ, వేణుగోపాలం.

అతడి మనసు ఏమిటో గోంగోలగా ఉంది. ఎవరో లోపల్నుంచి ఏదేదో అడుగుతున్నారు; ఏం చెప్పాలో తెలియులేదు. కుర్చీలో కూలబడి ఎక్కడో చూస్తున్నాడు వేణు. బంకమట్టి ముద్ద .... బరువుగా కదిలినట్లయింది.

సరిగ్గా ఆ సమయంలో బజాక్ రూపంలో దగుపించింది ధ్రువతార.

వేణుగోపాలం అంతరంగంలోని గొంతుకలు చచ్చినట్లు పూరుకున్నాయి.

"ఇదిగోనండిసార్.... అన్నీ కొత్త నోట్లు !'' అని రెండు వందల నలభై రూపాయలిచ్చాడు బజాక్.''

"ఇంద, నువ్వుంచుకో—'' రెండు వందల ముప్ఫై తొమ్మిది రూపాయలు తీసుకున్నాడు వేణుగోపాలం.

అతడి జేబులోకి వెళ్ళాయి ఆ నోట్లు.

అతడి లోలోపల క్రొత్త బలం— కాల్షియం గ్లూకొనేట్ ఇంజక్షన్‌లా— పాకింది.

అతడి మనసు డైరెక్టర్ జనరల్ అమ్మ మొగుడిలా వుంది.

అరఘంట తర్వాత ఒంటిగంటయింది. కాని వెంటనే ఆఫీసు విడవలేక పోయాడు వేణుగోపాలం. పనింతా ఒక పద్ధతిలో తెముల్చుకుని బయట పడేసరికి రెండయింది. తనకు డబ్బు వచ్చిన విషయం ఆఘ్రాణించి— సినిమా, టీపార్టీ— అంటూ స్లోగన్లు మొదలెట్టారు గురునాథమూ ఇంకో ఇద్దరు మిత్రులూ.

సరే, మ్యాటినీ చూశారు. అరయింది. హోటలుకు వెళ్ళితే ఇంకో మూడు రూపాయలు వదిలాయి. అక్కడితో తమతమ జీవితాశయాలు నెరవేరినట్లుగా సెలవు తీసుకున్నారు మిత్రులు ముగ్గురూ.

వేణుగోపాలం ఒక్కడే మిగిలాడు.

ఇటూ అటూ తోసుకు పోతున్న మూకని చూస్తే జాలివేసింది అతడికి. ఉత్సాహాల్ని గాని మొహాలున్నట్లు అన్పించలేదు ఆ గుంపుకి. ఏమిటో ఈ గుంపు, ఎక్కడికో ఈ తొందర— పాపం, వీళ్ళందరికీ కాసేపు ఆగి, నిలబడి ఆలోచించి, ఏ సినిమాయో చూసి, వాళ్ళవాళ్ళకి ఏదయినా కొనుక్కు వెళదామని వుండదు కాబోలు— క్కో, పాపం !

నెమ్మదిగా నడుస్తున్న వేణుకు—ఉన్నట్లుండి, తన చెప్పులలో ఒకటి తత్సంబంధమైన పాదంతో సహకరించడం లేదని తెలియ వచ్చింది. చూడగా కుడి పాదపు చెప్పు చాల కీలకమయిన చోట విడి పోయినట్లు కనబడింది. ఇంకొకప్పుడయితే చెప్పు మీద చాల కోపం— మధ్యాహ్నం డైరెక్టరు మీద వచ్చినంత కోపం— వచ్చి ఉండేది. కాని, ఇపుడతడు చాల అసాధారణమయిన దశలో, ఆ సాత

చెప్పుల్ని అలా గిరవాటేసి, క్రొత్తవి—సరిక్రొత్తవి కొనగలిగి ఎటో ఉన్నాడావో! అందుకని ఆ చెప్పుల మీద జాలేసింది వేణుగోపాలానికి. 'మై డియర్ చెప్పులారా! పాపం మీరు— నాకు రెండున్నర సంవత్సరాలు అమోఘమైన సేవ చేశారు నేను తొక్కిపెట్టినా నలిగారు. ఒకటి రెండుసార్లు కాగోలు అతుకుల కోసం అడిగారు అవి ఇచ్చేసిన తర్వాత మంచి అబ్బాయిల్లా మెలిగారు కాని,— ఇప్పుడు నన్ను మీరు క్షమించాలి— మనం విడిపోక తప్పదు—' అనుకుంటూ—

విశాలమైన హాల్లో, చెప్పుల గోడల మధ్య, నియాన్ దీపాల క్రింద, మెత్తని కుర్చీలలో చేరగిలబడి కూర్చుని, పాదాలకు క్రొత్త లక్షలు తగిలిస్తున్న వారిని క్రీగంటితో చూస్తున్న అదృష్టవంతుల లోకంలోకి అడుగు పెట్టాడు వేణుగోపాలం

పది నిముషాలకి. అతడి దగ్గర కొచ్చాడు షాపు కుర్రవాడు.

"బూట్లా, శాండల్సా..?" అని అడిగాడు

"చెప్పులు—" అన్నాడు వేణుగోపాలం తనొక మనిషి, తనకొక ఇష్టం ఉంది అన్న విషయం స్పష్టం చేస్తూ.

షాపు కుర్రవాడు ఒక జత నల్ల చెప్పులు తెచ్చాడు అవి వేణుగోపాలం పాదాలకు సరిపోయాయి కాని—

"ఇట్లాంటివే నాకు 'బ్రౌన్' రంగులో కావాలి" కుర్రవాడు, చెప్పుల గోడలోంచి ఇటుకరాయి లాంటి అట్టపెట్టెని వెతికించి తీసుకొచ్చాడు ఆ చెప్పుల్ని వేణుగోపాలం పాదాలకి తొడిగాడు.

వేణు తేలికైన క్రొత్త చెప్పులతో ఇటూ అటూ ఏడడుగులు వేశాడు కాని స్నేహం కుదరలేదు

కొద్దిగా పాదం వేలికి తగులుతున్నట్లు అనిపించింది వంగి చూశాడు నిజమే! చెప్పుల పొడవు ఓ అంగుళం తక్కువ

"అబ్బే, సరిపోలేదు—"

"ఇది ఆరో నెంబరు, మీ సైజే సార్"

"దీని తర్వాతి సైజు ఏడవ్వాలి— తీసుకురా!"

"అది పెద్దవుతుంది సార్—"

"ఏమిటయ్యా నీ గోల— నా పాదం సైజు ని పాదండే గాని మీ అట్టపెట్టె మీద అంకె కాదుగా—"

కుర్రవాడు మళ్ళీ వెళ్ళి వచ్చాడు

ఆ తర్వాతి సైజు వేణుకి పెద్దదయింది కాస్త చిరాకనిపించింది వేణుకు

"మొదట చూసిన ఆ నల్లవే బాగున్నాయి సార్—" అని సూచించాడు షాపు కుర్రవాడు

"నల్లని రంగు నాకు నచ్చదు"

"అయితే ఉండండి— అవి బ్రౌన్ రంగులో ఇంకో జత చెప్పులు తెచ్చాడు కుర్రవాడు. అవి వేణుకు సరిపోయాయి. 'అమ్మయ్య! అనుకున్నాడు కుర్రవాడు

కాని వేణు— "అబ్బే, ఈ బకిల్స్, లేసు అల్లికలూ చూస్తే నాకు రోత... అసలు ఈ డిజైను బాగులేదు" అన్నాడు.

కుర్రవాడి ఓపిక కొంత కర్పూరమయింది —"మరేం చెయ్యమంటారు సార్ దేశంనిండా మా షాపు బ్రాంచీలు [illegible]

మా కంపెనీ పాదరక్షలు ఏటా ఆరుకోట్ల జతలు అమ్ముడు పోతాయి. అట్లాంటప్పుడు అయిదు కోట్ల మందికి అయిదు కోట్ల డిజైన్లు రమ్మంటే ఎలా వస్తాయి? ఏవో కొన్ని డిజైన్లు, కొన్ని రంగులు వస్తాయి వాటిలో ఏదో ఒకటి ఎన్నుకోవాలి గాని, మీ ప్రత్యేక—అభిరుచి ప్రకారం కావాలి అంటే కష్టమే సార్—" అన్నాడు.

ఇదేదో పాతపాటే, పదేపదే పాడుతున్నారు! లోలోపల, బాబోయ్, ఆ బంకమట్టి ముద్దకు ఏదో ఆకారం వస్తున్నట్లుంది పాత చెప్పులనే తొక్కుకుంటూ రోడ్డు మీదికొచ్చాడు వేణు సందులోకి తిరిగాడు

'అక్కడొక జనులు వాడే 'హోటల్' పోస్టరొకటి గోడమీద నవ్వింది అతడిని చూసి

ఎవరో తరుముతున్నట్లుగా నడవసాగాడు వేణుగోపాలం

అట్లా తాను నడుస్తున్నట్లు తెలిసిన క్షణం తక్షణ ఆగిపోయాడు. జ్ఞాపకం వచ్చింది నెమ్మదిగా నడవద్దామని నాలుగడుగులు వేశాడు

'అయ్యా! మీ చెప్పు ఇట్లా ఇవ్వండి— బాగు చేసిస్తా—"

ఎవరు వారు — తన్నే గాక, నడకలో ఉన్న తన చెప్పు స్థితిని సైతం గమనించి— తన అవసరాన్ని గుర్తిస్తున్నారు—? అనుకున్న మరుక్షణం ఒక ప్రక్కగా కూర్చుని ఉన్న చెప్పులు కుట్టే మనిషి కనుపించాడు

వేణు ఆగి, వాడిని సమీపించి, తన కుడి చెప్పుని వదిలాడు వాడు దానిని పరిశీలించి, కుట్టసాగాడు కుడుతూ అన్నాడు— "అయ్యా— ఇది బాగా అరిగిపోయిందండి, క్రొత్తవి కుట్టించుకోండి దొరా—"

"క్రొత్తవి ఎంతవుతాయి?"

చెప్పుల వాడిలో ఆశ మొదలయింది

"మంచి తోలువేసి, గట్టిగా కుడతానండి. ఎంత తిరిగినా రెండేళ్ళు నడవాలి! ఆ..! మరి.. ఆరు రూపాయలవుతుందండి—"

"నాకు 'బ్రౌన్' రంగులోనే కావాలి చెప్పులు"

"అట్లాగేనండి—"

"ఇది నను కాలివేళ్ళ దగ్గరొక పట్టీ— దానికి కొంచెం వెనక ఇంకో వెడల్పు పట్టీ ఉండాలి"

"ఓ—అట్లానే—"

"బొటన వేలికి 'రింగ్' ఉండాలి ఏం. ఇంక దానికి బకిల్సూ డిజైన్లూ ఏమీ— [illegible] చాల సింపుల్గా ఉండాలి—"

"ఓ మీరు చెబితే అట్లా కుట్టి పెడతాను దొరా పని జాలాక చెప్పండి. కుట్టి నాకు చూడండి. అవసరం ఉంటే మార్పులు చేసిస్తాను తమరికి పూర్తిగా తృప్తి అనిపించినాకనే డబ్బు లివ్వండి—" అన్నాడు ఆ వేళ పొద్దుటి నుండి రూపాయి కూడ సంపాదించని చెప్పులవాడు

వేణుగోపాలానికి తానొక క్రొత్త ప్రపంచంలోకి వచ్చినట్లనిపించింది

— "మీరు చెబితే అట్లా—"

— "తమరికి పూర్తిగా తృప్తి—"

ఆహా!! ఆహాహా!!!

అంతేగాని—

— "అయిదు కోట్ల జతలు—"

— "ఏదో ఒకటి తీసుకోవాలి గాని—" కాదు!!

మరి? మరి.. ఆ.. అదీ.. బంకమట్టికి ప్రాణమే కాదు రాక్షసుడి రూపమూ వచ్చింది నేను నాగరికతను అని నవ్వుతున్నాడు!

విశాలమైన — గంభీరమైన — [illegible] మనిషి కొరుక్కుతింటున్నాడు, బాబోయ్!!

"అయ్యా ఇదిగో పాతచెప్పు! ఏదీ ఆ పాదం ఈ అట్ట మీద ఉంచండి, కొలత తీసుకుంటా—"

బలి శిరస్సు మీద వామనుడిలా అట్ట మీద కుడిపాదం ఉంచిన వేణుగోపాలుడిలో ఎక్కడో ఉన్న దీపం వెలిగినట్లయింది 'త్వరగా ఆ రాక్షసుణ్ణి అణిచేసి తొక్కుకుపోవాలి— ... కొని తీరాలి'

దీపం పెద్దదయి, ఇంకా పెద్దదయి చీకటిని చంపింది

పళ్ళులేని రాక్షసుడు పాపం, తలవంచుకొని నిల్చున్నాడు!

"రేపిపాటికి క్రొత్త జోళ్ళు తయారవుతాయండి—" అన్నాడు చెప్పులవాడు.

పాత చెప్పులలో పాదాలుంచి చకచక నడిచాడు వేణు సందు విడిచి పెద్ద రోడ్డు మీదికి నడిచాడు

నడుస్తూ నడుస్తూ—

'అరె! ఈ పాత జోళ్ళు బాగానే ఉన్నాయే— రేపు క్రొత్తవి వచ్చినా వీటిని పారవెయ్యక్కర్లేదు—' అనుకున్నాడు! ★



1965

జనవరి

ఆది	సోమ	మం	బుధ	గురు	శుక్ర	శని
31					1	2
3	4	5	6	7	8	9
10	11	12	13	14	15	16
17	18	19	20	21	22	23
24	25	26	27	28	29	30

ఫిబ్రవరి

ఆది	సోమ	మం	బుధ	గురు	శుక్ర	శని
	1	2	3	4	5	6
7	8	9	10	11	12	13
14	15	16	17	18	19	20
21	22	23	24	25	26	27
28						

మార్చి

	1	2	3	4	5	6
7	8	9	10	11	12	13
14	15	16	17	18	19	20
21	22	23	24	25	26	27
28	29	30	31			

ఏప్రిల్

				1	2	3
4	5	6	7	8	9	10
11	12	13	14	15	16	17
18	19	20	21	22	23	24
25	26	27	28	29	30	

మే

30	31					1
2	3	4	5	6	7	8
9	10	11	12	13	14	15
16	17	18	19	20	21	22
23	24	25	26	27	28	29

జూన్

		1	2	3	4	5
6	7	8	9	10	11	12
13	14	15	16	17	18	19
20	21	22	23	24	25	26
27	28	29	30			

జూలై

ఆగస్టు

నెహ్రూ లేని సంవత్సరం.



4	5	6	7	8	9	10
11	12	13	14	15	16	17
18	19	20	21	22	23	24
25	26	27	28	29	30	31

8	9	10	11	12	13	14
15	16	17	18	19	20	21
22	23	24	25	26	27	28
29	30	31				

సెప్టెంబర్

			1	2	3	4
5	6	7	8	9	10	11
12	13	14	15	16	17	18
19	20	21	22	23	24	25
26	27	28	29	30		

అక్టోబర్


31					1	2
3	4	5	6	7	8	9
10	11	12	13	14	15	16
17	18	19	20	21	22	23
24	25	26	27	28	29	30

నవంబర్

	1	2	3	4	5	6
7	8	9	10	11	12	13
14	15	16	17	18	19	20
21	22	23	24	25	26	27
28	29	30				

డిశంబర్

			1	2	3	4
5	6	7	8	9	10	11
12	13	14	15	16	17	18
19	20	21	22	23	24	25
26	27	28	29	30	31	



ఆంధ్రసచిత్రవారపత్రిక

1-1-1965 శుక్రవారం మొదలు
7-1-1965 గురువారం వరకు.

మేషం :

(అశ్విని, భరణి, కృత్తిక 1 పా.)

ఈవారం ప్రారంభంలో వృత్తి వ్యాపారాల్లో ఆందోళన కలగవచ్చునుకాని తరువాత పరిస్థితి క్రమంగా చక్కబడగల సూచనలు ఉన్నాయి కొంతమంది వ్యక్తులు మిమ్మల్ని గొప్పగ ట్టి మీ ద్వారా తమ కార్యాల్ని సాధించుకోడానికి ప్రయత్నిస్తారు ఆర్థిక వ్యవహారాలు ఇదివరకటికంటే అనుకూలంగా ఉంటాయి. ఉద్యోగంలో మీ పరిస్థితి బాగానే ఉంటుంది. కోర్టు వ్యవహారాల్లో కొత్త సమస్యలు తల ఎత్తవచ్చునుగాని వ్యతిరేకత యేమీ కలగదు ఆరోగ్యం ప్రస్తుతం బాగా ఉన్నా నిర్లక్ష్యం చేయతగదు. దూర ప్రయాణాలు వాయిదా వేయడం మంచిది.

స్త్రీలకు—ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది కుటుంబ కార్యక్రమాలు సంతృప్తికరంగా నెరవేరుతాయి ఎవరితోను వాదనలు పెట్టుకోవడం మంచిదికాదు.

వృషభం :

(కృత్తిక 2, 3, 4 పా, రోహిణి, మృగ 1, 2 పా.)

ఈవారం గత వారంకంటే బాగా ఉంటుంది. వృత్తి వ్యాపారాల్లో సంతృప్తికరమైన పరిస్థితులు ఏర్పడతాయి భాగస్వాములతో స్వల్ప భేదాభిప్రాయాలు రాగల సూచనలు ఉన్నాయి వ్యాపార విస్తరణ ప్రయత్నాలు సామాన్యంగా ఉన్నా ముఖ్యంగా లాభించుటకు అవసరమైన సంఘటనలు జరుగుతాయి వృత్తిలో పోటీవారితో పోటీ తగ్గవచ్చును ఉద్యోగంలో మీ పరిస్థితి సంతృప్తికరంగా ఉంటుంది. ఆర్థిక వ్యవహారాలు ఇదివరకటికంటే బాగా ఉన్నా సాహసముతో కూడిన వ్యవహారాలు అంతగా రాణించక పోవచ్చును ఆరోగ్యం బాగానే ఉంటుంది. సజ్జన సాంగత్యం లభిస్తుంది.

స్త్రీలకు—ఆరోగ్యం సాధారణంగా ఉంటుంది. కుటుంబ వ్యవహారాల్లో కార్యభారం పెరిగే సూచనలు ఉన్నాయి. అలంకార వస్తువులు కొంటారు.

మిథునం :

(మృగశిర 3, 4 పా, ఆర్ద్ర, పునర్వసు, 1, 2, 3 పా.)

ఈవారం కూడా అంత బాగా ఉంటుందని ఆశించడానికి అవకాశంలేదు. కొన్ని వ్యవహారాలు లాభదాయకంగా ఉన్నా, మరికొన్ని వ్యవహారాల్లో మీరు అనేకమైన వ్యయ, ప్రయాసలకు గురి కావడంవలన ఈ వారం మీరు సాధించినది ఏమీ ఉండకపోవచ్చును ముఖ్యమైన వ్యవహారాలు భాగస్వాముల నిర్ణయానికి వదలి వేయడం మంచిది వృత్తిలో కొంతమంది వ్యక్తులు మీకు లేనిపోని ఆశలు కల్పించి తాము ఆనందించడానికి ప్రయత్నం చేస్తారు. ఉద్యోగంలో మీ పరిస్థితి సామాన్యంగా ఉంటుంది. ఆరోగ్య విషయంలో జాగ్రత్త అవసరం రాజకీయ వ్యవహారాల్లో ప్రతిపక్షాల బలం పెరగగల సూచనలు ఉన్నాయి

స్త్రీలకు—ఆరోగ్యం ఇదివరకటికంటే బాగా ఉంటుంది బంధువుల వ్యవహారాల్లో అనుకూలత లభిస్తుంది పుణ్యకార్యాలు చేస్తారు.

మీ	మే	వృ	మి
	గు	రా	
శ	వారఫలం		
	మహేష్		
ర	చం, బు శు, కే		కు

కర్కాటకం :

(పునర్వసు 4 పా, పుష్యమి, ఆశ్లేష)

వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు మీరు ఊహించిన దానికంటే చురుకుగా సాగగల సూచనలు ఉన్నాయి భారీ ఎత్తున చేసే వ్యాపారాల్లో నూతనావకాశాలు లభిస్తాయి వృత్తిలో పోటీ వారు మీ ఔన్నత్యాన్ని గుర్తిస్తారు. ఉద్యోగంలో మీ పరిస్థితి సంతృప్తికరంగా ఉంటుంది అధికారులు కూడా మీ అభిప్రాయాలపట్ల శ్రద్ధ చూపుతారు సాహసముతో కూడిన వ్యవహారాలు స్వల్పంగా లాభించవచ్చును కొన్ని అనవసరమైన వ్యవహారాల్లో చిక్కుకొని ఇటువంటి అమూల్యమైన కాలాన్ని వ్యర్థం చేసికొనే ప్రమాదం ఉంది. కోర్టు వ్యవహారాల్లో కొంచెం శ్రమ కలగవచ్చును

స్త్రీలకు—ఆరోగ్యం బాగానే ఉంటుంది కుటుంబ వ్యవహారాల్లో అనుకూలమైన మార్పులు వస్తాయి ప్రయాణాలోచనలు చేస్తారు.

సింహం :

(మఖ, పుబ్బ, ఉత్తర 1 పా.)

ఈ వారం వృత్తి వ్యాపారాల్లో ఆదాయం మాట ఎలాగ ఉన్నా ఆడంబరం మాత్రం అధికంగా ఉంటుంది. కొన్ని వ్యవహారాల్లో మీ ప్రయత్నాలు వ్యర్థమయినట్లు కన్పిస్తాయిగాని వాటి ప్రయోజనాన్ని ముందుముందు మీరు పొందగలరు వృత్తిలో మీ అభిప్రాయాలకు తగిన అవకాశాలు లభించవచ్చునుగాని ఫలితం అంత సంతృప్తికరంగా ఉండదు. ఉద్యోగంలో అనుకూలమైన వార్తలను వింటారు. ఆర్థిక వ్యవహారాల్లో నూతన సమస్యలు తల ఎత్తగల సూచనలు ఉన్నాయి రావలసిన డబ్బు కూడా చేతికి వచ్చేవరకు నమ్మడానికి వీలులేదు. ఆరోగ్యం బాగానే ఉంటుంది.

స్త్రీలకు—సాంఘిక వ్యవహారాల్లో గౌరవం బాగా ఉంటుంది. సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది.

ఈవారం ధరలు

అపరాల ధరలు కొంచెం తగ్గవచ్చును. వెనుము ధర పెరగడానికి అవకాశం ఉంది బంగారం ధరలో ఒడుదుడుకులు వస్తాయి నూనె, నువ్వుల ధరలు నిలకడగా ఉండి వారాంతంలో కొంచెం పెరగవచ్చును. అలంకార వస్తువుల ధరలు పెరుగుతాయి.

కన్య :

(ఉత్తర 2, 3 4 పా, హస్త, చిత్త 1, 2 పా)

వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలకు ఎన్నో ఆటంకాలు కలుగుతుండడంవలన మీరు ఇదివరకు చేసిన ప్రయత్నాలకు తగిన ప్రతిఫలాన్ని పొందినా కూడా ఈవారం అంత సంతృప్తికరంగా ఉండదు. ఇతరుల వాగ్దానాలను నమ్మి నూతన వ్యవహారాలను ప్రారంభించడంవలన తరువాత పశ్చాత్తాపపడవలసిన పరిస్థితి ఏర్పడుతుంది ఉద్యోగంలో కొంతమంది వ్యక్తులు పనిగట్టుకొని మీమీద దుష్ప్రచారం చేయవచ్చును ఆర్థిక వ్యవహారాలు బాగానే ఉంటాయికాని మీరు మొగమాటాలకు లొంగిపోవడంవలన వారం మధ్యలో కొంత ఒత్తిడి రావచ్చును ఆరోగ్యం అంత బాగా ఉండదు.

స్త్రీలకు—ఆరోగ్యం బాగానే ఉంటుంది. బంధు మిత్రులను కలుసుకొంటారు. వినోద కార్యక్రమాల్లో పాల్గొంటారు

తుల :

(చిత్త 3,4 పాదాలు, స్వాతి, విశాఖ, 1,2,3 పా)

వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు సంతృప్తికరంగా సాగిపోతున్నా, మీకు ఇంతవరకు సహాయం చేస్తున్న వ్యక్తులకు కొన్ని చికాకులు కలగడం వలన మీరు కూడా ఇబ్బందులకు గురి కాగల సూచనలు ఉన్నాయి వ్యాపారంలో ఇంతవరకు అనిశ్చితంగా ఉన్న వ్యవహారాలు మీకు అనుకూలంగా పరిష్కారం కావచ్చును వృత్తిలో కొంతమంది వ్యక్తులు మీకు ఆశలు చూపించి మోసం చేయడానికి ప్రయత్నించవచ్చును ఉద్యోగంలో కార్యభారం పెరిగినా, మీ కృషి అధికారులచేత గుర్తింపబడుతుంది స్థిరాస్తి వ్యవహారాల్లో చేయవలసిన ముఖ్యమైన నిర్ణయాలను వాయిదా వేయడం మంచిది ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది

స్త్రీలకు — స్వల్ప అనారోగ్య సూచనలు ఉన్నాయి కుటుంబ వ్యవహారాల్లో ఏర్పడిన భేదాభిప్రాయాలు తొలగిపోతాయి

వృశ్చికం :

(విశాఖ 4-వ పాదం, అనూరాధ, జ్యేష్ఠ)

వారం ప్రారంభంలో వృత్తి వ్యాపారాల్లో కొద్ది చికాకులు కల్గేటట్లు కన్పిస్తాయిగాని మీ వాక్చాతుర్యంవల్ల వాటిని తప్పించుకోగల సూచనలు ఉన్నాయి. వ్యాపార విస్తరణ ప్రయత్నాల్లో అంతగా ప్రోత్సాహం లభించక పోవచ్చును భాగస్వాములతో కలిసిచేసే వ్యాపారాల్లో నూతనావకాశాలు లభి

స్తాయి. వృత్తిలో మీ ప్రయత్నాలు ఫలించడం వలన విజయాన్ని సాధించామనే సంతృప్తి లభిస్తుంది. ఉద్యోగంలో మీ పరిస్థితి బాగానే ఉన్నా ఇతరులకు ఉపకారం చేయడానికి ప్రయత్నించడం వలన అనవసరమైన చిక్కుల్లో పడగల ప్రమాదం ఉంది. ఆరోగ్యం ప్రస్తుతం బాగా ఉన్నా నిర్లక్ష్యం చేయుతగదు.

స్త్రీలకు—కుటుంబ వ్యవహారాల్లో భేదాభిప్రాయాలు రావచ్చును. బంధువులకు సహాయం చేస్తారు. బంధువుల వ్యవహారాల్లో సంతోషకరమైన వార్తలను వింటారు.

ధనుస్సు :

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా.)

వృత్తి వ్యాపారాల్లో కొన్ని వ్యవహారాలు మీ అదుపు తప్పి మీరు వూహించని పరిణామాలకు గురి కాగల సూచనలు ఉన్నాయి. వ్యాపారంలో మీ కార్యక్రమాలు అంత సంతృప్తికరంగా ఉండవు. వృత్తిలో ఆరంభంలో కనిపించిన అనుకూలత ఆఖరువరకు నిలవదు. అధికారులవలన జరగవలసిన వ్యవహారాల్లో అధికారులు మీపట్ల అనుకూలంగానే ఉన్నా ఇతరుల జోక్యంవలన ఆటంకాలు రాగల సూచనలు ఉన్నాయి ఆర్థిక వ్యవహారాలు సామాన్యంగా ఉంటాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు అంతగా రాణించవు బంధువుల వ్యవహారాల్లో కొత్త సమస్యలు రావచ్చును. ఆరోగ్య విషయంలో జాగ్రత్త అవసరం.

స్త్రీలకు—ఆరోగ్యం బాగానేఉంటుంది కుటుంబ కార్యక్రమాల్లో కొంచెం శ్రమ కలిగినా మొత్తం మీద సంతృప్తికరంగా ఉంటాయి.

మకరం :

(ఉషా 2, 3, 4 పా, శ్రవణం, ధనిష్ఠ 1,2 పా.)

ఆర్థికంగా బాగానే ఉన్నా వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు అనుకొన్నట్లుగా జరుగకపోవడం వలన ఈవారం అంత సంతృప్తికరంగా కన్పించదు వ్యాపార విస్తరణ ప్రయత్నాల్లో ఏర్పడిన అవరోధాలు తొలగిపోతాయి. వృత్తిలో పోటీ వారితో పోటీ పెరగవచ్చును. ఉద్యోగంలో మీరు మొగమాటానికి లొంగిపోవడంవలన అదనంగా శ్రమ పొందవలసి వస్తుంది. సమయానికి డబ్బు అందకపోవడంవలన లాభం రావలసిన వ్యవహారాలను కూడా వదులుకోవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. సాహసముతో కూడిన వ్యవహారాలు కొంచెం లాభించగల సూచనలు ఉన్నాయి. ఆరోగ్యం బాగా ఉంటుంది.

స్త్రీలకు—ఆరోగ్యం ఇదివరకటికంటే బాగా ఉంటుంది. సాంఘిక వ్యవహారాల్లో ప్రాముఖ్యత పెరుగుతుంది. నూతన విషయాలను తెల్పుకొంటారు.

కుంభం :

(ధనిష్ఠ 3, 4 పా, శతభిషం, పూ. భా. 1, 2, 3పా)

వృత్తి వ్యాపారాల్లో మీ అభిప్రాయాలకు తగిన అవకాశాలు లభించడంవలన కేవలం అధికాదాయమేమీ కాకుండా పోటీవారిలో మేటితనాన్ని కూడా పొందగలరు. భాగస్వాములతో కలసిచేసే వ్యాపారాలకంటే మీరు స్వంతంగా చేసే వ్యాపారాలు బాగా ఉంటాయి. వృత్తిలో ప్రయోజనంగల సంభాషణలు జరుపుతారు. ఉద్యోగంలో గౌరవం బాగా ఉంటుంది. ఆర్థిక వ్యవహారాలు బాగానే ఉన్నా, వ్యాపారం భారీ ఎత్తున చేయడంవలన అప్పుడప్పుడు పెట్టుబడి చాలక ఇబ్బంది కలుగుతుంది. ఆరోగ్యం బాగానే ఉంటుంది. సాంఘిక వ్యవహారాలు సంతృప్తికరంగా ఉంటాయి.

స్త్రీలకు—ఆరోగ్యం బాగా ఉంటుంది. కుటుంబ కార్యక్రమాలు నిరాటంకంగా నెరవేరతాయి. బంధు మిత్రులను కల్సుకొంటారు.

మీనం :

(పూ. భాద్ర, 4 పా, ఉ. భా. రేవతి.)

ఇతరుల దృష్టిలో ఈవారం మీకు యోగవంతంమైనదేకాని మీకు అంత సంతృప్తికరంగా కన్పించదు. వృత్తి వ్యాపారాల్లో సామాన్య వ్యవహారాలకు కూడా ఎంతో కృషి చేయవలసిన అవసరం ఏర్పడుతుంది. రావలసిన డబ్బుమీద ఆధారపడి నూతన వ్యవహారాలు ప్రారంభించడం మంచిది. కాదు. భాగస్వాములతో కలసిచేసే వ్యాపారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. వృత్తిలో ప్రయాణం ద్వారా కార్యసాధన జరగవచ్చును. ఉద్యోగంలో మీ పరిస్థితి సాధారణంగా ఉంటుంది. ఆరోగ్యం అంత బాగా ఉండదు. సాహిత్య కళారంగాల్లో మీ కృషి రాణించుటకు తగిన అవకాశం లభిస్తుంది.

స్త్రీలకు—ఆరోగ్యం బాగానే ఉంటుంది. కుటుంబ వ్యవహారాలు ఇదివరకటికంటే బాగా ఉంటాయి. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు ★

జన్మదినఫలం

జనవరి-1

ఈ సంవత్సరం వృత్తి వ్యాపారాల్లో మీరు ఎన్నో చికాకులను ఎదుర్కోవలసి ఉంటుంది గాని మీరు ఆత్మ విశ్వాసంతో వ్యవహరించడం వలన వాటిని అధిగమించడమే కాకుండా తగిన అభివృద్ధిని సాధించడానికి అవకాశం ఉంది. ఇంతవరకు నమ్మకంగా ప్రవర్తిస్తున్న వారే మిమ్మల్ని మోసం చేయడానికి ప్రయత్నం చేయవచ్చును. అందుచేత సాధ్యమైనంత వరకు ముఖ్యమైన వ్యవహారాలు మీరు స్వయంగా చూడడం మంచిది. ఉద్యోగంలో మీ పరిస్థితి బాగానే ఉన్నా, పోటీవారి అసూయకు గురికావడం వలన అంత సంతృప్తికరంగా కన్పించదు. ఆరోగ్యం బాగానే ఉంటుంది. కుటుంబ వ్యవహారాల్లో శుభమూలంగా వ్యయం జరుగుతుంది. తీర్థయాత్రలు చేస్తారు. బంధువర్గంలో మీ ప్రాముఖ్యత పెరుగుతుంది. విద్యార్థులు కొంచెం శ్రమ మీద, మంచి మార్కులతో కృతార్థులు కావచ్చును.

జనవరి-2

ఈ సంవత్సరం మీరు ఘన విజయాల్ని దేనినీ సాధించలేక పోయినా, మీరు గత సంవత్సరం చేసిన ప్రయత్నాలకు తగిన ఫలితాన్ని ఇప్పుడు పొందగల సూచనలు ఉన్నాయి. భారీ యెత్తున చేసే వ్యాపారాల్లో క్రమాభివృద్ధిని సాధిస్తారు. మీరు స్వంతంగా చేసే వ్యాపారాల కంటే భాగస్వాములతో కలసి చేసే వ్యాపారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. వృత్తిలో ప్రయోజనం గల మార్పులు రావచ్చును. ఉద్యోగంలో గౌరవం బాగా ఉంటుంది. ఆర్థిక వ్యవహారాలు బాగానే ఉన్నా సాహసముతో కూడిన వ్యవహారాలు అంతగా రాణించకపోవచ్చును. ఆరోగ్యం సామాన్యంగా ఉన్నా బలహీనత కన్పించవచ్చును. సంతానానికి సౌఖ్య సంతోషాలు లభిస్తాయి. దైవ కార్యాలు నిరాటంకంగా నెరవేరతాయి. విద్యార్థులు సాధారణంగా కృతార్థులు కాగలరు. కళాకారులకు, రాజకీయ నాయకులకు యోగవంతమైన సమయం.

జనవరి-3

ఈ సంవత్సరం అన్ని విధాలా అనుకూలంగా ఉంటుంది. ఇటువంటి సమయాలు జీవితంలో చాలా అరుదుగా వస్తాయి గాబట్టి దీపం ఉండగానే ఇల్లు చక్క బెట్టుకోవాలి అన్నట్లుగా మీ భవిష్యదభివృద్ధికి తగిన ప్రయత్నాలు చేయడానికి అనువైన సమయం. మీరు విశేషమైన ప్రయత్నం చేయకుండానే వృత్తి వ్యాపారాల్లో అనుకూలమైన మార్పులు వస్తాయి. వృత్తిలో ఆదాయంతో పాటు అంతస్తు కూడా పెరుగుతుంది. ఉద్యోగంలో ఉన్నత స్థానం లభించడానికి అవకాశం ఉంది. అన్ని వ్యవహారాలు అనుకూలంగానే ఉన్నా కొంత మంది సన్నిహితులతో భేదాభిప్రాయాలు రావడం వలన కొంచెం అసంతృప్తి కలుగుతుంది. ఆరోగ్యం బాగా ఉంటుంది. కుటుంబ వ్యవహారాలు మాత్రం అంత బాగా ఉండక పోవచ్చును. విలాసయాత్రలు చేస్తారు. విద్యార్థులకు క్లాసు రాగల సూచనలు ఉన్నాయి.

జనవరి-4

అప్పుడప్పుడు కొన్ని అవాంఛనీయమైన పరిస్థితులు ఏర్పడినా మొత్తంమీద ఈ సంవత్సరం సంతృప్తికరంగానే ఉంటుంది. వృత్తి వ్యాపారాల్లో క్రమాభివృద్ధిని సాధించగలరు. మీరు తొందరపాటుతో వ్యవహరించడం వలన చేజిక్కిన అవకాశాలను కూడా కోల్పోయే ప్రమాదం ఉంది. వృత్తిలో మీకు ఎన్నో ఆలోచనలు కలుగుతూ ఉంటాయి కాని వాటిని ఆచరణలోనికి తీసికొని రావడానికి ప్రయత్నించడం వలన యెంతో శ్రమకు గురికావలసి వస్తుంది. ఉద్యోగంలో అనుకూలమైన మార్పులు రావచ్చును. ఆర్థిక వ్యవహారాల్లో అభివృద్ధి ఉంటుంది. ఆరోగ్యం బాగా ఉన్నా అప్పుడప్పుడు మానసికాందోళన కలుగుతుంది. కొంత మంది బంధువులు మీకుటుంబంలో భేదాభిప్రాయాలు కల్గించడానికి ప్రయత్నం చేస్తారు. విద్యార్థులు సామాన్యంగా కృతార్థులు కావచ్చును.

జన్మదినఫలం

జనవరి-5


ఆర్థికంగా బాగా ఉన్నా, వృత్తి వ్యాపారాల్లో, మీ కార్యక్రమాలు అనుకొన్నట్లుగా జరగక పోవడం వలన ఈ సంవత్సరం అంత సంతృప్తికరంగా ఉండక పోవచ్చును అధికారుల వలన జరగవలసిన పనులకు అధిక క్షణంతో ఆటంకాలు ఏర్పడడం వలన వ్యాపారంలో మీకు కొంత నష్టం రావచ్చును. భాగస్వాములతో కలిసి చేసే వ్యాపారాల్లో నూతనావకాశాలు లభించనున్నాయి [illegible] ఇదివరకు ఏర్పడిన చికాకులు చాలవరకు తొలగి పోవడం వల్ల మీకు మానసికంగా ప్రశాంతి లభిస్తుంది ఉద్యోగంలో మీరు అందరి మంచితనాన్ని కోరి వ్యవహరించడం వలన అదనంగా శ్రమ పొందవలసి వస్తుంది. ఆరోగ్యం బాగానే ఉంటుంది. కుటుంబ వ్యవహారాల్లో కార్యభారం పెరుగుతుంది. విద్యార్థులు శ్రమ మీద సాధారణంగ కృతార్థులు కావచ్చును.

జనవరి-6

ఈ సంవత్సరం గడచిన కొద్ది సంవత్సరాల కంటే అనుకూలంగా ఉంటుంది వృత్తి వ్యాపారాల్లో మీకు ఇంతవరకు ఆందోళన కలిగించిన వ్యవహారాలు మీకు అనుకూలంగా పరిష్కారం కావడం వలన నూతన వ్యవహారాల్లో కృషి చేయడానికి అవకాశం లభిస్తుంది వ్యాపార విస్తరణ ప్రయత్నాలు ప్రస్తుతం సామాన్యంగా ఉన్నా రాను రాను ప్రోత్సాహకరంగా ఉంటాయి ఉద్యోగానికి సంబంధించిన విద్యలో ఉత్తీర్ణులు కాగల సూచనలు ఉన్నాయి మీరు ఈ సంవత్సరం జరిపే వ్యవహారాల్లో కొంత డబ్బు చిక్కుబడి పోయే ప్రమాదం ఉంది ఆరోగ్యం సంతృప్తికరంగా ఉంటుంది సాహిత్య కళా రంగాల్లో మీ కృషి పరిగణనకు వస్తుంది. విద్యార్థులు సామాన్యంగా కృతార్థులు కాగలరు. వస్త్ర వ్యాపారులకు వైద్యులకు అనుకూలమైన సమయం

జనవరి-7

ఆర్థికంగా సామాన్యంగా ఉన్నా ఈ సంవత్సరం వృత్తి వ్యాపారాల్లో కొంత ప్రాబల్యాలు బాగా ఉంటాయి మీకంటే పెద్దవారు కూడా మీ అభిప్రాయాలను ఆమోదిస్తారు వ్యాపారంలో సంవత్సరం మధ్యలో నూతనావకాశాలు లభించగల సూచనలు ఉన్నాయి ఇతరుల మీద ఆధారపడి వృత్తిలో ఏ కార్యక్రమమూ ప్రారంభించడం మంచిది కాదు ఉద్యోగంలో మీ పరిస్థితి సంతృప్తికరంగా ఉంటుంది స్థిరాస్తి వ్యవహారాల్లో ఏర్పడిన చికాకులు తొలగిపోతాయి స్నేహ వివాహాది ప్రయత్నాలు చురుకుగా సాగుతాయి ఆరోగ్యం ఇదివరకటి కంటే బాగా ఉంటుంది కుటుంబ వ్యవహారాలు సామాన్యంగా ఉంటాయి రాజకీయ వ్యవహారాల్లో శ్రమ మీద విజయాన్ని సాధించగలరు విద్యార్థులు మంచి మార్కులతో కృతార్థులు కావచ్చును. ★



జరిగిన కథ

విభిన్న మనస్తత్వాలు గల ఐదుగురమ్మాయిల తండ్రి రామయ్యగారు. ఆయన స్నేహితుని కొడుకు సుధాకర్ మద్రాస్ చూడ్డానికొచ్చి కళను ప్రేమిస్తాడు. పెద్దలంతా కళను వాళ్ళ బావ శేఖర్‌కిచ్చి వివాహం చేయాలనే సంకల్పంతో ఉంటారు. అందుకు భిన్నంగా శేఖర్ శారదనే ఆకర్షింపబడ్డాడు. శేఖర్‌తో సినిమా కెళ్ళిన కళను సుధాకర్ స్నేహితుడు మోహన్ చూసి బయటికెళ్ళిపోతాడు. మోహన్ సుధాకర్ విషయాలేమైనా చెప్తాడేమో తెల్సుకోవచ్చనుకున్న కళ చాలా నిరుత్సాహపడుతుంది. కళ సుధాకర్‌ను మరచిపోయిందని భావించి మోహన్ చాలా బాధపడ్తాడు. వైజాగ్ నుంచి తిరిగి వచ్చి గీతని కల్సుకుంటాడు కళవస్తే వివాహం చేసుకుంటానని తల్లికి తెలియచేస్తాడు కొంత వాగ్వివాదం జరిగిన మీదట సుధాకర్ తండ్రి రామయ్యగార్కి ఆ విషయాన్ని తెలియచేస్తూ ఉత్తరం వ్రాస్తాడు. మరదలితో పెళ్ళి కానందుకే ప్రాణాలు దక్కాయని శేఖర్‌కు రామన్న ఉత్తరం వ్రాస్తాడు తనకు కళను చేసుకోవటం ఇష్టం లేనట్లు కళ బలవంతంమీద రామయ్యగార్కి వ్రాయటానికి విశ్వ్రసించుకుంటాడు శేఖర్. సారంగ ప్రియ సహాయంతో చిత్రను పిలిచి జరిగినదానికి క్షమాపణ కోర్తాడు పరిస్థితి విషమించిందని తెలిసిన మోహన్ వైజాగ్ వెళ్ళి శేఖర్‌కు నిజాన్ని తెలియచేస్తాడు శేఖర్ ఆనందంతో ఉక్కిరిబిక్కిరై తనకు శారదను చేసుకోడం ఇష్టమేనని రామయ్యగార్కి ఉత్తరం వ్రాస్తాడు

(గత సంచిక తరువాయి)

ఉదయం ఏడుగంటలవేళ—

మోహన్ రూం చేరుకునేసరికి 'సినీరథం' సంపాదకుడు చీడీలమీద పచారు చేస్తూ కనిపించాడు. మళ్ళా పత్రిక ఆపతరిస్తుందని కాబోలు అనుకున్నాడు మోహన్ అనుమానంగా

మోహన్ కంటబడగానే సంపాదకుడు గబగబా దగ్గరకొచ్చి "మీకోసం నిన్నటినుంచి కాళ్ళరిగేలా తిరుగుతున్నాను. ఇప్పటికైనా కన్పించారు. ఇంత పొద్దున్నే ఎక్కడికి వెళ్ళారుకదా అనుకుంటే మీరు వీధిలోనుంచే వస్తున్నారు!" అన్నాడు విస్మయంగా చూస్తూ.

మోహన్ తాళం తీసి గది తలుపులు తెరిచి సంపాదకుడికి కూర్చోమనైనా ఒక కుర్చీలేదు. . ఎక్కడినుంచి వస్తాయి? ఇంటినుండి పారిపోయివచ్చి ఈ గదిలో తలదాచుకుంటున్నాడంటే — ఏదైనా సినిమాలో బుకింగ్ దొరికితే పెద్దయిల్లు, ఫర్నిచర్ . దర్జాగా ఉండొచ్చు ...

నిలబడి ఉన్న సంపాదకుని చూసి మోహన్ నొచ్చుకున్నాడు.

"మిమ్మల్ని కూర్చోమనటానికైనా కుర్చీలేదు. ఇంటివాళ్ళనడిగి తెస్తానుండండి—" అంటూ ఎదిగెత్తిపోయాడు

సంపాదకుడు చెయ్యిపట్టుకుని ఆపి రుమాలుతో క్రిందకాస్త జాగా శుభ్రం చేసుకుని చతికిలబడ్డాడు

"పాన్నైనా వేస్తానుండండి—" అంటూ మోహన్ కంగారుపడ్డాడు

కావుగా పెట్టిగాటు నంపాదకుడు నిత్యం తమలపాకు సేవించుటవల్ల గారెక్కిన పళ్ళను బైటపెడుతూ "ఏదో ఇంటోజు ఇలా కంగారుపడుతున్నారు కాని రేపు మీకు నేను జ్ఞాపకం ఉంటానా? మీరు హీరో, నేను పేరు ప్రఖ్యాతులులేని పత్రికా సంపాదకుణ్ణి . ." అన్నాడు.

మోహన్ నిట్టూర్చాడు.

"పరేలెండి! నేను హీరోను కావటం, మీ సినీరథం బజారులోకి రావటం ."

సంపాదకుడు లాల్చీ జేబులో చెయ్యిపెట్టి ఒక ఉత్తరం పైకి తీశాడు

"సినీ రథాన్ని అంత తేలిగ్గా తీసిపారెయ్యకండి ఇదిగో! ఈ ఉత్తరం చూడండి!" అంటూ మోహన్ చేతికి ఉత్తరం ఇచ్చాడు

ఉత్తరం చదివి మోహన్ సంతోష సంభ్రమాలతో ఉక్కిరిబిక్కిరయ్యాడు. గుంటూరు నుంచి ఓ రమణయ్య ఉత్తరం వ్రాశాడు. ఆయనో పిక్చర్ తీస్తున్నాడట ఇంతట్లో సినీరథంలో మోహన్ ఫొటో కంటబడిందట హీరోకు కావల్సిన లక్షణాలన్నీ మోహన్‌లో కన్పిస్తున్నాయట అందుకని అతని ఇంటి ఎడ్రస్ ఇస్తే అన్ని విషయాలూ స్వయంగా వచ్చి మాట్లాడతానని రమణయ్యగారు సంపాదకునికి ఉత్తరం వ్రాశారు

తను? హీరో?? నాకేనా? కల కాదుగదా?

మోహన్ ఎదురుగా సంపాదకుడు కూర్చున్న సంగతి మర్చిపోయి ఉత్తరాన్ని పదేపదే చదువుకుని బట్టీ పెట్టేశాడు.

సంపాదకుడు తన ధోరణిలో తను చెప్పుకుపోతున్నాడు.

"ఉత్తరం అందిన వెంటనే నేను మీ ఎడ్రస్ రాసి పడేశాను.—ఆయన రేపో మాపో వస్తాడు చూడండి!"

మోహన్ చూపులు ఉత్తరాన్ని దాటి వెళ్ళలేక పోతున్నాయి. సంపాదకుడు త్వరగా వెళ్ళిపోతే బాగుండునని దేవుడికి దణ్ణం పెట్టుకున్నాడు. మనస్సులో ఎన్నెన్ని ఆలోచనలు ఉరకలు వేస్తున్నాయి!

సంపాదకుడు మోహన్ ఇంగితాన్ని గ్రహించినట్లు చటుక్కున లేచి నిలబడ్డాడు.

"నన్ను మర్చిపోకండి ... విష్ యూ బెస్ట్ ఆఫ్ లక్ —"

మోహన్ గుమ్మంలో నిలబడి సంపాదకుడిని సాగనంపాడు. సంపాదకుడు కనుమరుగు కావటంతోనే తలుపులు దభేలుమని మూసి క్రింద సాగిలబడి రమణయ్యగారు వ్రాసిన ఉత్తరాన్ని మరో పంది సార్లు చదువుకున్నాడు.

తన మొదటి సినిమా శతదినోత్సవాలు అందుకుంటుంది. తన నటనను అంతా మెచ్చుకుంటారు. తన పేరు మెరుగుతుంది. వేనకువేలు సంపాదిస్తాడు.. అప్పుడు గీత నాన్నగారు గీతను చేసుకోమని కాళ్ళమీద పడతారు .... అలా కాకపోయినా ఇబ్బంది లేదు. గీత, తనూ ఒకరి లక్ష్యం లేకుండా పెళ్ళి చేసుకుని రాజమహల్ లాంటి పెద్ద భవంతిలో కాపురం పెడతారు గేటు, గేటుదగ్గర గూర్ఖా, గేటుకు ఫర్లాంగు దూరంలో ఇల్లు, చుట్టూ పూలమొక్కలు, నీళ్ళను చిందించే ఫౌంటెన్, మధ్యలో నాట్యభంగిమలోని ఒక వయ్యారి శిలావిగ్రహం, ఇంటిముందు పోర్టికో— పోర్టికోలోకి పెద్ద ఎంబాసిడర్ కారు వచ్చి ఆగగానే ఆదరాబాదరా పరిగెత్తుకుని వచ్చే నౌకర్లు ... కారులోనుంచి తనూ, గీత దర్జాగా దిగుతారు... రాజూ రాణిలా జీవితాన్ని గడిపేస్తారు ....

వూహలనుండి తేరుకునేసరికి పది దాటింది. రామయ్యగారు ఇల్లు విడిచి చాలాసేపై ఉంటుంది. ఈ శుభవార్త గీత చెవిని వేస్తే ఎంత సంతోషిస్తుందో?

నిజంగా ఈ వార్త విన్నప్పుడు గీత ఆనందానికి ఎల్లలు పగ్గాలులేవు

"మీరు పేరులోకి వస్తే నేను కావాల్సినన్ని సంపాదించొచ్చు." అంది గీత.

మోహన్ ఆశ్చర్యంతో తలమునకలయ్యాడు

"ఏమిటి? మీరు కూడా సినిమాల్లో చేరాలనుకుంటున్నారా?"

"నటిగా కాదులెండి నటనా నాకేం వచ్చు నా మొహం? ... నాకు ప్లేబాక్ సింగర్ని కావాలని ఉంది—" అంది గీత గారాబంగా మోహన్ భుజాలమీద చేయివేస్తూ.

"అవునవును! మీరు పాడతారు కదూ? ... ఒకసారి చేస్తే సరిపోతుంది."

గీత అభ్యంతరంగా చూసింది.



అయిదు రెళ్లు

"నాకా పాట రాదు గా. మీరు గొంతెత్తి పాట విప్పారంటే" గీతకు కోపం వచ్చింది

"ఎంత మీకు నచ్చకపోయినా మరీ మగాడి గొంతుకలా ఉందేమిటి ?" అంటూ విసురుగా అక్కడనించి వెళ్లిపోయింది

* * *

ప్రొడ్యూసర్ రమణయ్యగారు ఏ క్షణంలో వస్తారో, తీరా సంపాదకుడిలా క్రింద కూర్చోబెడితే బాగుండదని ఆలోచించి మోహన్ ఇంటి వాళ్ల నడిగి రెండు కుర్చీలు ఎరువడిగి తెచ్చి తన గదిలో వేసుకున్నాడు మోహన్ అను కున్నట్లుగానే ఒకరోజు ఉదయం పది గంటలకు ఆయన హఠాత్తుగా వూడిపడ్డాడు ఏభయ్యో పడిలో ఉన్న ఆజానుబాహుడు—తెల్లని షర్టు, తెల్లని పంచ, ఆ తెలుపుతో పోటీ చేస్తున్న జుట్టు, కళ్లకు జోడు, కాళ్లకు జోడు— గది గుమ్మం ముందు నిలబడి "ఇక్కడ మోహన్ అనేవా రున్నారా ?" అని అడిగినప్పుడు మోహన్ గాభరాగా లేచివెళ్లి "నేనే ! లోపలికి రండి !" అంటూ ఆహ్వానించాడు రమణయ్యగారు అవునా, కాదా అని సందేహిస్తూ ఆయన కూర్చుంటూ "నేను రమణయ్యను—" అని చెప్పినప్పుడు మోహన్ గుండె సంతోషంతో ఒక్క నిముషం కొట్టుకోవటం ఆగిపోయింది

రమణయ్యగారు ముఖంమీది చెమటబిందువు లను తుడుచుకుంటూ "ఏం మెద్రాసయ్యా ! ఎండలు మండిపోతున్నాయి !" అన్నారు రొప్పలు పట్టిస్తూ

గుంటూరులో ఎండలు 'చల్లగా' ఉంటాయి కాబోలు అనుకున్నాడు మోహన్ నాని పైకి అనలేదు గదిలో ఒకమూల కూజా నిండుగా నీళ్లున్నాయి మోహన్ అలమారలోనుంచి గ్లాసు తీసి నీళ్లతో నింపి రమణయ్యగారి కిచ్చాడు రమ ణయ్యగారు ఒక గుక్కలో ఆ నీళ్లన్నీ త్రాగేసి గ్లాసు క్రింద పెట్టారు మరి కాసిని యివ్వ బోతే వద్దన్నారు

ముక్కుమీదికి జారుతున్న కళ్లద్దాలను పైకి తోసుకుంటూ రమణయ్యగారు అసలు విషయం లోకి వచ్చారు

"చూడబ్బాయి ! నీ వాలకం చూస్తే ఇంటి దగ్గర నుండి చెప్పకుండా పారిపోయి వచ్చిన ట్లున్నావ్ ?"

మోహన్‌కు గుండె ఆగిపోయినంత పనైంది ఈ పెద్దవాళ్లు ఆలోచిస్తే పేగులు లెక్కపెడ తారు ఖర్మ !

"మరి వేషం యిస్తే మధ్యలో నీ దారిని నువ్వు వెళ్లిపోవుకదా ?"

మోహన్ ధైర్యం తెచ్చుకుని "ఛబ్బెబ్బె ! అలాంటి అనుమానం మీకేమీ వద్దు వేషం యిప్పిస్తే మావాళ్లనే యిక్కడకు రప్పించు కుంటాను" అన్నాడు

రమణయ్యగారు తల పంకించి "సరే ! ఇంతకీ ఎంతవరకు చదువుకున్నావబ్బాయ్ !" అన్నారు

నటనకు, చదువుకు సంబంధం ఏమిటా అని విస్తుపోయాడు మోహన్. ఎమ్. ఏ. చదువుకున్నంత మాత్రాన ఎవడైనా నటించగలడా ? ఫిఫ్తుఫారం ఫేలైనవాడు నటించలేకపోతాడా ? అయినా అతను ప్రొడ్యూసర్ ! ఎదురుతిరిగితే అవేం పైకొస్తాడు ?

అందుకని వినమ్రతగ "బి ఏ పాసయ్యానండి" అని చెప్పాడు

రమణయ్యగారు ఈకాలం కుర్రవాళ్లను గురించి చిన్న లెక్చరిచ్చారు

"ఈ రోజుల్లో కుర్రవాళ్లందరికీ సినిమా అంటే ఒకటే మోజు ఎట్టుకున్నదయ్యా ! మీమాట కాదయ్యా చదువుకున్నవాడు, చదువు కోనివాడు, చేతకానివాడు, చేతకానివాడికి కూడా సినిమాల్లో చేరి పేరుకు డబ్బు గడించాలని గొప్ప కోర్కె అందులోని కష్టసుఖాలు తెలియవు, బాధ్యతలు తెలియవు ఎవడికో ఒకడికి అదృష్టం పట్టిందని అందరికీ పడుతుందా ? చివరకు పొట్ట గడవని స్థితికి కూడా వస్తారు నా మాటేమి టంటే మామూలువాళ్లంతా మామూలు ఉద్యో గాలే చూసుకుంటే నెల తిరిగేసరికి ఖచ్చితంగా ఎంతో కొంత చేతిలో కొచ్చి పడుతుంది"

రమణయ్యగారి దృష్టిలో తను 'మామూలు' వాడు కానందుకు మోహన్ సంతోషించాడు లేని ఆసక్తిని కనబరుస్తూ ఆయన చెప్పిన మాట లన్నిటికీ ఊకొట్టాడు

రమణయ్యగారు తీయబోయే సినిమా పేరే మిటి ? ఇంకా పేరు పెట్టలేదేమో పేరు పెట్టేంతవరకు 'ఎక్స్' అంటూ పిలుస్తారేమో? సినిమాలో తన సరసన నటించే హీరోయిన్ ఎవరు ? ఆవిడ కూడా కొత్తావిడేనా ? అందంగా ఉంటుందా ? కథేమిటి ? రమణయ్యగారు ఒక్క ముక్క సినిమాను గురించి చెప్పరేమిటి అని వినుకున్నాడు మోహన్ ఎంతసేపటికీ చివరకి ఉండబట్టలేక తనే అన్ని విషయాలు అడిగేశాడు

"అవన్నీ సెటిల్ చేయడానికే వచ్చానయ్యా రేపు డబ్బు విషయాలు మాట్లాడుకుందాం", అంటూ కుర్చీలోనుంచి లేచారు రమణయ్యగారు

"మీ రెక్కడున్నారో చెప్పండి నేనే వచ్చి కలుసుకుంటాను, మీ కెందుకు శ్రమ ?" అన్నాడు వినయం ఉట్టిపడేట్టు మోహన్

రమణయ్యగారు తల అడ్డంగా తిప్పారు


"ఎక్కడుండేదీ ఇంకా ఖచ్చితంగా తెల్సిలేదు లేవయ్యా రేపువేళకి నేనే నీ వాం కొస్తాను—" అంటూ సెలవు తీసుకున్నారు

ప్రొడ్యూసర్ వెళ్లాక మోహన్ హోటల్‌కెళ్లి భోంచేసి మళ్లా రూంకొచ్చి ఆయన తీయ బోయే సినిమా గురించి ఆలోచించుకుంటూ చాపమీద నిద్రపోయాడు మెలకువ వచ్చేసరికి ఒంటిగంటయింది లేచి ముఖం కడుక్కుని గీత దగ్గరకు పరిగెత్తాడు తలుపు తట్టేసరికి ఉష వచ్చి తలుపు తీసింది

"గీతక్క ఇప్పుడే నడుం వాల్చింది పొద్దుట నుంచి చచ్చే చాకిరి . మా ఇంటికి ఇద్దరు చుట్టాలొచ్చాయిలెండి—" అని చెప్పింది ఉష

మోహన్‌కు ఆశాభంగమైంది

"ఉండండి ! గీతక్కను లేపుతాను" అంటూ



అయిదు రేళ్ళు

వెళ్ళిపోయింది ఉమ.

మోహన్ వారించాడు

"లేవకండి! నేనే వాళ్ళనొగ్గి వస్తాను"

గీత ఈ అలికిడికి లేచింది

"ఎవరే ఉమా?" అంటూ ఇవతల కొచ్చింది

మోహన్ని చూసి "ఓహో! మీరా?" అంటూ పలకరించి డ్రాయింగురూంలోకి తీసుకెళ్ళింది మోహన్ కుర్చీలో కూర్చున్నాక గీత లోపలికెళ్ళి ముఖం కడుక్కుని వచ్చింది

"ఏమిటి విశేషాలు?" అడిగింది సోఫాలో కూర్చుంటూ

మోహన్ చల్లనీది కవర్ పేజీ పైకెత్తి చూస్తూ "అన్నీ విశేషాలే! అందుకే అమాంతం మీ దగ్గరకు పరిగెత్తుకొచ్చాను" అన్నాడు

గీత ఆసక్తిగా ముందుకు వంగింది మోహన్ పూసగ్రుచ్చినట్లు ప్రొఫెసర్ వచ్చింది లగాయితు ఆతను గడప దాటేంతవరకు జరిగిన విషయాలన్నీ చెప్పాడు

తర్వాత "మీ ఇంటి కొచ్చి ... నిజంగా పాపం! మీరు చాలా అదృష్టవంతులు ... " అంటూ ... చూశాడు

"మాట్లాలు కాదు, పాడూ కాదు మా నాన్నగారి స్నేహితుడొకాయన ఆయన స్నేహితుడు మరొకాయన మా నాన్నగారి స్నేహితులు ... ఏమిటంట"

సోఫాలో కూర్చున్న గీత డ్రాయింగురూములో కిటికీగుండా వీధిలో చూస్తూ కంగారుపడింది

"మా నాన్నగారూ వాళ్ళు వస్తున్నారు. ఎలా?" అంటూ

మోహన్ పై ప్రాణాలు పైనే ఎగిరిపోయాయి పలాయనం చిత్తగిస్తేనే తప్ప పరువు దక్కదని ఆలోచించి గభాలున కుర్చీలోనుంచి లేచి ... అంటూ పరిగెత్తాడు గేటు దాటిపోయేంతలో ... కరో ఒడిసి పట్టుకున్నారు మోహన్ తిక్కగా భయంగా ఆ వ్యక్తి ముఖంలోకి చూశాడు ... వచ్చినంత పనైంది నాన్న! ఇక్కడి కెలా వచ్చారు? పట్టు విడిపించుకుని పారిపోతుంటే అటువైపు నుంచి మరొకరు పట్టుకున్నారు మోహన్ కంగారుగా ఇటు తిరిగేసరికి ప్రొఫెసర్‌గారు "ఏమిటయ్యా మోహన్! ఇక్కడికి ఆ కరుగు మనుష్యుల్ని చూసుకోకుండా ఎలాగూ దావే వచ్చావు ఇక్కడే మాట్లాడుకుందాం అన్ని విషయాలు—" అన్నారు

ఇంక మాట్లాడటానికి ఏముంది ... ప్రొఫెసర్‌కు నాన్న ... ఎవరి ఇంటికు వెళ్ళే వచ్చారా?

మోహన్ చేసేదిలేక పోరా మనసుకు చిత్రంగా చూపు చూశాడు ఎదురుగా గీత నవ్వుతోంది!

రామయ్యగారు విస్మయంగా చూస్తూ "నువ్వు నువ్వు" అని ఆగిపోయారు

మోహన్ మాట్లాడకుండా తల దించుకున్నాడు

"పదండి! డ్రాయింగు రూంలో కూర్చుందాం!" అంటూ రామయ్యగారు లోపలకు దారితీశారు ...

తీయటానికి తీసుకెళ్తున్న మేకలా ప్రొడ్యూసర్ మోహన్ చెయ్యి పట్టుకుని తీసుకెళ్లారు

అంతా కూర్చున్నాక "వీడేనండి మా అబ్బాయి!" అంటూ మోహన్ తండ్రి అబ్బాయిని రామయ్య గారికి, ప్రొడ్యూసర్ గారికి పరిచయం చేశారు

"సినిమా పిచ్చితో ఇంట్లోనుంచి పారిపోయా డన్నారు కదూ ? అయితే ఇప్పుడు ఏం చేయా లని ?" అని అడిగారు రామయ్యగారు

"నాతోపాటు తీసుకెళ్లిపోయి మంచి ఉద్యోగంలో ప్రవేశపెట్టిస్తానండి"

"ఆదే మంచిపని ! ఇలా విచ్చలవిడిగా వదిలేస్తే కుర్రవాళ్లు చెడిపోతారు—"

మోహన్‌కు ఒళ్ళు మండిపోయింది

"నేను యింటికి రాను నాకు సినిమా ఛాన్సు వచ్చింది కావాలంటే వారి నడగండి !" అంటూ ప్రొడ్యూసర్‌గారిని చూపించాడు

మోహన్ వన్న ముసి ముసి నవ్వులు నవ్వాడు.

"రమణయ్యగారేనా ? ఆయన సినిమా తీసి నప్పుడు నువ్వు వేషం వేద్దా గానిలే అంత వరకు ఇంటికి నడు ఆయన నా స్నేహితుడు గుంటూరులో బ్యాంకు ఏజెంటుగా పనిచేస్తున్నాడు . నువ్వు ఎక్కడున్నావో తెలియక నేను, మీ అమ్మ ఎంత బెంగపెట్టుకు పోయామని ? నీకోసం పేపర్లో కూడా వేయించాం ఫలితం కనబడకపోగా రమణయ్యకు ఉత్తరం రాశాను ఆయన ఏదో సినిమా పుస్తకంలో నీ ఫోటో చూశారట ఆలస్యంగ నిన్ను యింటికి చేర వేస్తానని, బెంగపెట్టుకోవద్దని రాశాడు ఈమధ్య నిన్ను వెంటవేసి బయల్దేరి గుంటూరు రమ్మంటే వచ్చాను గుంటూరునుంచి ఇద్దరం యిలా వచ్చాం నీకోసం ప్రొడ్యూసర్ వేషం వేయాల్సి వచ్చింది"

రమణయ్యగారు నవ్వుతూ అన్నారు

"లేకపోతే బాధ్యుడివి నువ్వు నాకంటు పడతా వటయ్యా ? రామయ్య నా స్నేహితుడు హోటల్లో దిగటం యిష్టంలేక యిక్కడ దిగాం నీకు రామయ్య తెలుసన్నమాట !"

మోహన్ మాట్లాడలేదు మధ్య గీత పరు వెందుకు తీయటం ?

మోహన్ తండ్రి కృతజ్ఞత చెప్పుకున్నాడు

"రాత్రి మెయిల్లో నేను, మావాడు వెళ్లి పోతాం రమణయ్యా ! నీ మేలు ఒన్మ జన్మలకీ మరచిపోలేం—"

"ఇందులో నాదేముంది ? నేను కూడా మీతోపాటే వస్తాను మా బ్యాంకులో ఖాళీ ఉంది అందులో చేర్పించు మీవాణ్ని—" అన్నాడు రమణయ్య

మోహన్ మనస్సు తిరగబడింది లవో చిన్న పిల్లాడిలా ఏమిటో వీళ్ల మాటలు ! హీరో వుతా నని ఎన్ని కలలు కన్నాడు ? తను మోసంచేసి ఆడించింది చాలక బ్యాంకులో చేరాలట ! పొద్దున్న లేచింది మొదలు సాయంత్రం వరకు కుర్చీకి అంటిపెట్టుకుని కూర్చునే ఉద్యోగాలు తను చెయ్యలేడు ఏమైనా సరే ! ఆదీగాక మెడ్రాస్‌ను వదిలిపెడితే గీతను చూసే భాగ్యానికి కూడా నోచుకోడు

"నేనేం ఉద్యోగరీత్యా మెడ్రాస్ వరకు సినిమాల్లో ప్రయత్నిస్తాను ..."

"బుద్ధిగా చెప్పినమాట వినరా !"

మోహన్ మొండికేస్తున్నాడు. మోహన్ తండ్రి, కోపగించుకుంటున్నాడు ఈ వాతావరణం చూసి అక్కడ తను ఉండటం భావ్యంకాదని తోచి రామయ్యగారు లేచి వంటింట్లోకి వెళ్లారు కాఫీ తయారుచేసి తీసుకురమ్మని చెప్పటానికి

వంటింట్లో పీటమీద కూర్చుని గీత ఏడు స్తున్నది రామయ్యగారు ఒక్క క్షణం నోట మాటలేకుండా నిలబడిపోయారు తర్వాత, తమా యించుకుని "వాళ్లకు కాఫీ తయారుచేసి పట్టుకురండర్రా !" అంటూ గట్టిగా కేకేసి వెళ్లిపోయారు

గీత గబగబా కన్నీళ్ళు తుడుచుకొని స్టౌ వెలిగించింది

ఉష కూడా గీతకు సాయం వచ్చింది

రామయ్యగారు డ్రాయింగు రూంలోనికి తిరిగి కాలు పెట్టేసరికి వాతావరణంలోని ఉద్రిక్తత తగ్గకపోగా మరికాస్త పెరిగింది

"ఇంటికి ఎలా రావో చూస్తాను !" అంటూ బెదిరిస్తున్నాడు మోహన్ తండ్రి

మోహన్ ఏదో జవాబివ్వబోతున్నాడు.

ఇంతలో రామయ్యగారు కల్పించుకుని "రమణయ్య చెప్పినట్లు బ్యాంకులో చేరు మోహన్ ! ఆ సినిమాపిచ్చి వదిలిపెట్టావంటే నిన్ను నా అల్లుడిని చేసుకుంటాను" అన్నారు

మోహన్ ఆశ్చర్యంగా రామయ్యగారి వంక తేరి పార చూశాడు రామయ్యగారు చిరునవ్వు చేస్తూ కనిపించారు

ఇదొక వంచన కాబోలు అనుకున్నాడు మోహన్.

రామయ్యగారు మోహన్ తండ్రిని చూస్తూ "నిజమేనండీ ! మీ కిష్టమైతే మా గీతను మీవాడి కిద్దామని—" అన్నారు.

మోహన్ ఒక్క ఉదుటున వంగి రామయ్యగారి కాళ్లకు నమస్కారం చేశాడు "నేను మీ మాట జోలికే వెళ్లను" అంటూ.

* * * *

మరికొన్ని రోజులకు రామయ్యగారు కళను సుధాకర్‌కు, గీతను మోహన్‌కు, ఉషను ప్రభాకర్‌కు చిత్రను పాండురంగకు, శారదను శేఖర్‌కు యిచ్చి ఒకే పందిట్లో పెళ్లిళ్లు చేశారు

పెళ్లయిన కొద్ది రోజుల తర్వాత ఒకరోజు మోహన్ తీరికగా గీతతో చిక్కుప్రశ్న అడిగాడు "అయిదురెళ్ళు ఎంత ?" అని

గీత బుగ్గల లొత్తలు పడేట్లు నవ్వింది

"రానురాను ఎక్కాలు కూడా మర్చిపోతున్నట్టున్నారే ? అయిదురెళ్లు ఎంతో చంటి పిల్లాడికైనా తెలుస్తుంది ."

"అదే మరి ! ఆ చంటిపిల్లాడిని కలుపుకోవటం మర్చిపోతే ఎలా ?—


ఈ ఏటికి యిద్దరం


పై ఏటికి ముగ్గురం

ఆ పై ఏటికి నలుగురం "

పాట పాడుతూ మధ్యలో మోహన్ తలెత్తి చూశాడు గీత గదిలో లేదు ఉంటుందని తను అనుకోలేదు కూడా

(అయిపోయింది.) ★





సి.ఆనందారావు



అతి వినయంగా చెప్తూ బంట్రోతు

"అయ్యగారింకా వారం రోజుల వరకూ రావటానికి వీల్లేదని చెప్ప మన్నారండీ. అర్జంటు పనులున్నా యట! వచ్చే బుధవారానికి తప్పక వస్తానన్నారు"

సీతాధరకి ఆ మాటలు వినగానే, ఎక్కడలేని ఉక్రోషమూ నీరసమూ వచ్చింది. ఇవాళ ఆయన వస్తా డని ప్రత్యేకంగా తనే స్వయంగా బంగాళ దుంపలు వేయించింది. ఆవడలు చేసి సిద్ధంగా ఉంచింది. సాయంత్రం ఏ సినిమాకు వెళ్ళాలో, పేరు చూస్తుంటే, ఈ కబురు!

విసుగ్గా లోపలికి వచ్చేసి మంచం మీద పడు కొన్న సీతాధరకి, పనిమనిషి ఒక కవరందించింది. పై చిరునామా, దస్తూరీ చూడగానే, ఆ ఉత్తరం, రాజారావు దగ్గిర నుంచని అర్థమైంది సీతాధరికి— రెండు వారాల క్రిందట తాను వ్రాసిన ఉత్తరానికి, ఈ నాడు జవాబు. కుతూహలంగా విప్పింది.

సికింద్రాబాదు,
19—8—64

సీతాధరీ !

నీ ఉత్తరం అంది చాలా కాలమైంది నవా

తానెక్కడా ఉండలేక [illegible]
ఉన్నాను. నా కాలమంతా హాస్పిటల్‌లోనే గడిచిపోతుంది. వివరంగా తరువాత వ్రాస్తాను.

ఇంతే,

రాజారావు

చదువుతూండగానే వీణాధరి చేతిలోంచి ఆ ఉత్తరం జారి క్రిందికి పడిపోయింది. శరీరమంతా స్వేద బిందువులు క్రమ్ముకొన్నాయి. ఇటీవలే ప్రారంభమయిన గుండె నొప్పి అధికమయింది.

రాజారావు హాస్పిటల్‌లో ఉన్నాడా ? అతనికి జబ్బు చేసిందా ? ఎప్పుడూ, కళకళలాడే చిరునవ్వుతో వెలిగిపోతూ తాను నవ్వి పదిమందిని నవ్వించే రాజారావు నీరసంగా హాస్పిటల్ బెడ్ మీద పడుకొని, నర్సు ఇంజక్షన్ చేస్తూంటే—

ఇంక ఆలోచించలేక పోయింది వీణ. తానేం చేస్తూందో తనకు తెలియకుండా, ఇల్లంతా అనేక సార్లు కలయ తిరిగింది. ఏదో ఆవేదన గుండెను పిండేస్తోంది. అశాంతి మనసును నిలవ నీయటం లేదు. పడుకొని బలవంతాన కళ్ళు మూసుకొంది. కలత జారిన మనసు, కళ్ళ ముందుకు, ఏవో పీడా కారపు దృశ్యాలను తెస్తూంటే, దిగ్గున లేచి కూర్చుంది.

ఎలా ఉన్నాడు ? అసలు బ్రతికే ఉన్నాడా ? ఛీ ! ఛీ! ఎట్లాంటి వూహాలు వస్తున్నాయో ? తానతని నింక చూడగలదా ? గుండెలు ఝల్లు మన్నాయి. ఇంక తనను తాను నిగ్రహించుకోవడం వీణాధరికి బొత్తిగా సాధ్యపడలేదు. ఒకసారి స్వయంగావెళ్ళి రాజారావును కళ్ళతో చూస్తేనే కాని, నిలువలేననుకొంది. త్వర త్వరగా సూట్‌కేస్‌లో బట్టలు సర్దుకొని, రెండు మూడు రోజుల వరకూ రానని పని మనిషితో చెప్పి రైలెక్కింది.

ఈపాటికి హాస్పిటల్‌లో రాజారావు ఎలా ఉంటాడో ? మంచం మీద కొన ప్రాణంతో పడుకొని "వీణా !" అని కలవరిస్తుంటాడా ?

ఈ వూహ వీణాధరికి కళ్ళలో నీళ్ళు తెప్పించినా, వెంటనే, దీనిలోని అవాస్తవికత స్ఫురించింది. భగవంతుని దయవల్ల రాజారావు అట్లాంటి పరిస్థితిలోకి రాకూడదు కాని, వస్తే, "వీణా ?" అని కలవరిస్తాడా ?

వీణాధరి, రాజారావు, ఒకనాడు ఒక రకంగా ప్రేమికులే ! వాళ్ళు విడిపోయారని అర్థమవుతూనే ఉంది కాని వాళ్ళు విడిపోవడానికి కారణాలు మాత్రం పాఠకులు ఊహించే, అందమైన కారణాల్లో ఏ ఒక్కటీ కాదు. వాళ్ళు అత్యంత సహజంగా విడిపోయారు.

వీణాధరి, ఎంతో సంకోచంగా, వ్యంగ్యంగా తన వివాహ ప్రస్తావన చేసినపుడు, రాజారావు తేలిగ్గా నవ్వేశాడు.

"వీణా ! నాకు నువ్వంటే, ఇష్టం లేకపోలేదు కానీ, పెళ్ళి విషయంలో, నాకు చాలా ఆశలున్నాయి. చాలా డబ్బు, అంతకంటె ముఖ్యంగా పలుకుబడి, ఉన్నవారి అమ్మాయి, ఏదో అసాధారణమైన ఆకర్షణ, కనీసం చైతన్యవంతంగా నన్ను నవ్వించ గలిగే పాటి తెలివితేటలూ, కలది నా భార్య కావాలని కోరుకుంటున్నాను. ఇందుకు, నా అర్హత లేకపోవటానికి నీకూ నాకూ [illegible] అయినా, అర్హత లకూ ఆశలకూ సంబంధ మేమిట ?"

ఈ మాటలు విన్న వీణాధరికి నిర్ఘాంతపోలేదు, కనీసం ఆశ్చర్యాన్ని కూడా పొందలేదు "జీవితం జీవించడానికి, వ్యధపడానికి కాదు" అనే రాజారావు ఇలా మాట్లాడటంలో అనుకోవలసిందేముంది ?

దుఃఖాన్ని నిగ్రహించుకోవడానికి మాత్రం వీణాధరి పెద్ద ప్రయత్నమే చెయ్యవలసి వచ్చింది.

విడవబోయే పెదిమలతో, చిరునవ్వు నవ్వి 'విష్‌యూ బెస్ట్ ఆఫ్ ది లక్' అని చెప్పి, అతని జీవితంలోంచి వచ్చేసింది. తరువాత ఆ దెబ్బ నుండి కోలుకోవడానికి వీణాధరికి చాలా రోజులే పట్టింది. పిచ్చి పిచ్చిగా ఏవో ఆత్మ హత్యా ప్రయత్నాలు చేసిందని కూడ చెప్పుకొన్నారు.

ఏమయితేనేం కాని, చివరకు, వీణాధరి ఐక్షిణంగా పెళ్ళి చేసికొంది. పెళ్ళికి రాజారావు కూడా వచ్చి వధూవరులకు తన శుభాకాంక్షల నందజేశాడు. ఆ తరువాత కూడా, వీణాధరి రాజారావు నెన్నడూ మరిచి పోలేదు. అసలు మరిచిపోయే ప్రయత్నం కూడా చెయ్యలేదు. కానీ, అతి ప్రయత్నం మీద తనను తాను సంస్కరించుకో గలిగింది. అవును ! అతడు అసాధారణమైన వ్యక్తి. ఇదమిద్ధమనరాని ఏదో అపూర్వాకర్షణ అతనిలో ఉన్న మాట వాస్తవం. అట్లాంటి వ్యక్తిని ఆకట్టుకోవడానికి కూడా అసాధారణమైన వ్యక్తులే ఉండాలి. తానతి సాధారణమైనది. అతని మనసులో స్థానాన్ని పొందడానికి ప్రయత్నించి ప్రయోజనం లేదు. తన అర్హతకు తగిన — ఇంకా ఎక్కువగానే — ఫలాన్ని పొందగలిగింది తాను. రాజారావు తన ఆశలన్నీ సఫలమయ్యేలాగ, తాను కోరిన కన్యను వివాహమాడుతాడు గాక! అతి ప్రయత్నం మీద తన గుండెని మాత్రం పెద్దది చేసుకోగలిగాక, వీణాధరి కళ్ళలో నీళ్ళు పూర్తిగా మాయమయ్యాయి. రాజారావు స్మృతి ఇప్పుడామెకు దుర్భరవిషాదాన్ని కలుగ జెయ్యటం లేదు. అతని నొక ఆత్మీయుడైన స్నేహితునిగా భావించ గలుగుతూంది. అట్లాంటి వ్యక్తి స్నేహాన్ని పొంద గలగటం, ఒక అదృష్టమని నమ్మ గలుగుతూంది.

రైలు కాజీపేట చేరుకొంది. కాఫీ, టీ, ఎక్సైరా కేకలకు ఉలిక్కిపడింది వీణాధరి. అరుణోదయమవుతూంది. లేచి ముఖం కడుక్కుందామనుకొని, లేవలేక బద్ధకంగా అలానే కూర్చొంది వీణ.

ఎన్నెన్ని రకాలుగా ఆలోచిస్తున్నా, తిరిగి తిరిగి మనసు రాజారావు అస్వస్థతమీదికే మళ్ళుతూంది.

దాంపత్య జీవితంమీద గంపెడాశలు పెట్టుకొన్న రాజారావు అసలు పెళ్ళే చేసికోలేదు. ఆ విషయం తానెన్నిసార్లు ప్రశ్నించినా, ఎప్పుడూ సరయిన సమాధానం పొందలేకపోయింది. అతని కలల బాల అతనికి సాక్షాత్కరించనేలేదో లేక తారసిల్లిన అపురూపసుందరి అతనిని తిరస్కరించిందో—ఏం జరిగిందో వీణాధరి వూహించలేకపోయింది. కారణాలేమైనా, ఇప్పటికీ అతడు జంటలేని ఒంటిగా మిగిలిపోయాడు. పాపం! ఈనాడు ఒంట్లో ఇంత అస్వస్థతగా ఉన్నప్పుడు ప్రేమగా అతని నాశ్వాసించే హస్తంలేదు. అతని కష్ట సుఖాలను తనవిగా చేసికో గలిగే మరొక ప్రాణిలేదు. కనీసం, అతనికి, సాధారణ సదుపాయాలు [illegible] కూడా ఉన్నాయో లేదో.

రైలులో మిగిలిన ప్రయాణీకులు చూస్తారేమోనని ముఖం తుడుచుకొనే వంకతో, గబ గబ కళ్ళు తుడుచుకొంది వీణాధరి.

తాను వెళ్ళేటప్పటికి ఎట్లాంటి దృశ్యాలు ఎదురవుతాయో ? ఎంత జబ్బుగా ఉన్నాసరే, సజీవుడయి ఉంటేచాలు. అతనిని తాను బ్రతికించుకో గలదు. అతను జబ్బు పూర్తిగా నయమయేవరకూ అతని దగ్గిరే ఉంటుంది. ఇట్లాంటి పరిస్థితిలో అతని తన్మకు అతనిని వదిలి వేయగల శక్తి తనకులేదు. సంఘమూ, పరువూ ప్రతిష్ఠ, తన సంసారమూ ఇవన్నీ వీణాధరి మనసులోకి రాకపోలేదు. ఏది ఎలా జరిగినాసరే! సంఘమంతా తనను దుమ్మెత్తిపోసినాసరే! తనకు పరువు ప్రతిష్ఠలేమీ మిగలకపోయినాసరే! తన సంసారం నాశనమయినాసరే! రాజారావును మాత్రం జబ్బులో ఒదిలి రాలేదు. అతడే సామ్మన్నాసరే!

రిక్షా దిగిన వీణాధరికి కూనిరాగం తీస్తూ తల దువ్వుకొంటూ రాజారావు ఎదురయ్యేసరికి శిలా ప్రతిమలా నిల్చుండిపోయింది. తలవని తలంపుగా వీణాధరిని చూసి రాజారావూ అంతే ఆశ్చర్యపోయాడు.

"నువ్వు . . . నువ్వు . . . బ్రతికే ఉన్నావా ?" విభ్రాంతితో అడిగింది వీణాధరి.

"దురదృష్టవంతుణ్ణి" నవ్వుతూ అన్నాడు రాజారావు.

వీణాధరికి తాను మాట్లాడిందేమిటో తెలిసి వచ్చి నాలుక కరచుకొంది.

"నీ జబ్బేమయింది ?"

"ప్రాణం పోతుందంటే, నా కంత భయం లేదు. కానీ జబ్బులు మాత్రం ఇష్టంలేదు కానీ నీ రాకేమిటి ? వస్తూనే, ఈ కుశల ప్రశ్న లేమిటి అలా కూర్చో! కాఫీ త్రాగావా ? ఏమైనా సైత్యం చేసిందా ?"

"పిచ్చెక్కింది! నాకు కాకపోతే, నీకు! ఆ ఉత్తరం ఎందుకలా వ్రాసావ్ ?"

"ఏ ఉత్తరం ? నేను చచ్చిపోయానని వ్రాసానా" ఆశ్చర్యంగా అడిగాడు రాజారావు.

వీణాధరి ముఖం ఎఱ్ఱబడగా, తల వంచుకొని నవ్వుకొంది. రాజారావు ఇలా నవ్వుతూ యథాప్రకారం కళ్ళబడేసరికి, అంతవరకూ రగిలిపోతున్న వీణాధరి హృదయం చల్లబడింది. అంతవరకూ, తాను పొందిన అలసట, అప్పుడను భూతమై, కుర్చీలో నీరసంగా వెనక్కు వ్రాలి "హాస్పిటల్‌లో ఉన్నానని, నాకు సమాధానం కూడా ఇయ్యలేని పరిస్థితులలో ఉన్నానని వ్రాసావు. గుర్తులేదూ ? అది చదివి ఎంత బాధ పడ్తున్నావోనని పరుగెత్తుకొచ్చాను" అంది.

"ఓ! అదా! నాకు పెద్ద ఉత్తరాలు వ్రాయాలంటే, విసుగు! అసలు ఉత్తరాలు వ్రాయాలంటేనే విసుగు. నీ బాధ పడలేక నీకు సమాధానం వ్రాస్తాను. మా చెల్లెలు హాస్పిటల్‌లో ఉంది. అందుకని నాకు తీరిక లేదని వ్రాసాను"

"హమ్మయ్య! దారి పొడుగూతా ఎంత బాధ పడ్డాననుకొన్నావ్ ? ఏమైనాసరే, ఇంక నీ దగ్గిరే ఉందామని నిశ్చయించుకొని వచ్చాను."

"నీ అమ్మ కడుపు చల్లగా ముందే చెప్పావు.

ఆమె మాటకు తన కంఠం కలిపి జవాబు చేసినా, పొరపాటున కూడా నేను వ్రాయను. అయినా, ఇలా చెప్పెయ్యటమేమిటి?"

"అప్పింటికే కొందరే నేను......"

వీణాధరికి రోషమొచ్చింది.

"అంతకాని నేనేం చేసాను చేసేను?"

"ఏది కానిదో, ఏది మంచిదో నిర్ణయించే శాస్త్రం మనం కాదు. మనకు శ్రమలేకుండా, కొందరు బుద్ధిమంతుల్లా పనిచేసి పెట్టేసారు ఆ ప్రకారం నడవటమే మన వంతు ఇప్పుడేదుప్పు మొదలు పెట్టకలోపలికి వెళ్ళి స్నానంఅదీ చూసుకో! మా అత్తయ్య హాస్పిటల్‌కు వెళ్ళింది. ఇప్పుడే వస్తుంది. తను వచ్చాక భోజనాలు చెయ్యచ్చు వంట అయిపోయిందనుకొంటాను"

"ఇంకా ఏం ఏడుస్తావూ ? దారిపొడుగుతా, ఏడ్చేసాను."

"సరే గుడ్ ! నువ్వు బ్రతికించావు స్నానాల గది అటు ప్రక్క ఉంది"

రాజారావు స్నానాలగది చూపించాడు. వీణా

దోలిక

ధరి స్నానం చేసి వచ్చేసరికి, రాజారావు మేనత్త వచ్చేసింది. వీణాధరిని పై నుంచి క్రిందకు పరిశీలనగా చూస్తూ "ఎవరురా ?" అంది.

"మనకు కావలసిన వాళ్ళు" నిర్లక్ష్యంగా జవాబిచ్చాడు రాజారావు

ఆవిడ మరొకసారి వీణాధరి వంక గుచ్చి గుచ్చి చూసి లోపలకు వెళ్ళిపోయింది

ఆమె వెయ్యబోయే ప్రశ్న పరంపర ఊహించు కొని వీణాధరి గుండెలు ఝల్లుమన్నాయి. జబ్బి ముందరి ముద్దాయిలా ఎటికి పోయింది

"నేను రాత్రి బండికి వెళ్ళి పోతాను"

"రెండు రాత్రులు వరసగా నిద్రలేకుండా ఉండగలవా ?"

"ఫరవాలేదు. ట్రెయిన్‌లో చోటు దొరికితే నిద్ర పోతాను"

"అయితే సరే ! భోజనానికిరా ! అత్తయ్యా ! మా ఇద్దరికీ వడ్డించు"

"ఇద్దరికేనా ?" ఆవిడ కొశ్చెన్ అడిగింది.

"ఆ ! ఇద్దరికే ?" అంతకంటె స్పష్టంగా అన్నాడు రాజారావు

వీణాధరి కుదించుకుపోయింది. ఆమె తీసిన దెంత అనాలోచిత కార్యమో, ఇప్పుడర్థం కాసాగింది.

"సరే, నువ్వు తినేసెయ్యి. తరువాత నేనావిడతో తింటాను" అంది చిరుకుగా

"బాగుంది ! నువ్వు నా చెల్లిని చూడటానికి రావా ? ఇప్పుడు నేను హాస్పిటల్‌కు వెడుతున్నాను. నువ్వింత ఆలస్యం వచ్చింది దేనికి ?"

వీణాధరి ఇంకేం మాట్లాడలేదు

హాస్పిటల్‌కు వెడుతూ దారిలో వీణాధరి నవ్వుతూ, "మా మేనత్తగారు ఏమేమి అడుగుతారోనని హడలి పోయాను" అంది.

"ఆవిడకాఅవకాశం లేకుండా చేసాను గదా నువ్వెందుకింత కంగారుగా వచ్చావు ?"

"చెప్పానుగా ! నీకే బాగులేదనుకొన్నాను మతి పోయింది ఉన్నదాన్ని ఉన్నట్లు వచ్చేసాను సారీ! మా చెల్లెల్ని చూసినట్లవుతుంది"

రాజారావు మనసెంతో ఆర్ద్రమయింది ఆమె కోసం, ఆమె అంత ఆవేదనతో వచ్చేసరికి, సహజంగా ఆమె పట్ల ఉన్న అభిమానం ఎక్కింత కాగా, ఆర్ద్ర స్వరంతో "సారీ ! ఇలాగయినా నిన్ను చూసాను" అన్నాడు

వీణాధరి ఏం మాట్లాడలేదు.

"ఇంకా ఏమిటి విశేషాలు ?" అన్నాడు రాజారావు మళ్ళీ

"విశేషాలా ? ఏమున్నాయ్ ! మావారు కేంప్ నుంచి నిన్న రావలసింది. వచ్చే బుధవారం వరకూ రానని కబురు చేసారు ఎక్కడి పనులో బాబూ !"

"అలాగా ! అయితే, ఆయన తరచు కేంప్‌లో ఉంటారన్నమాట !"

"ఆ ! తరచు వెళ్తూనే ఉంటారు వూళ్ళో ఉన్నప్పుడు మాత్రం ఎంత సరదాగా ఉంటారను కొన్నావ్ ? ఒళ్ళు విరిచి ఎప్పుడూ, ఏదో అల్లరి చేస్తూనే ఉంటారు ఇంక పాయింట్ల మయిందంటే, ఎక్కడికో ఒక చోటికి బయలు దేరతీస్తారు. తను కేంప్ వెళ్ళినప్పుడు మాత్రం పిచ్చెక్కినట్లే ఉంటుంది"

ఏదో లోకంలో ఉన్నట్లు చెప్పుకు పోతోంది. వీణాధరి ఆమె వాక్ప్రవాహానికి, అడ్డు తగలకుండా "ఊ ? ఊ ?" అంటున్నాడు రాజారావు

'బయటి నుంచి వస్తూనే "వీణా !" అంటూ కేకలు ఎవి ఉన్నా, లేకపోయినా, "వీణా ?" "వీణా!" అని పిలుస్తూనే ఉంటారు. ఒక్కొక్కసారి విసుగేస్తుంది కానీ, ఒక్క క్షణం తను లేకపోతే తోచదు నాకు కొద్దిగా ఒళ్ళు వెచ్చగా ఉన్నా, కంపెత్తిపోతారు. ఇంక ఆ హడావుడి, గాభరా, చెప్పలేం ! మరీ అంత నెర్వస్ ఏమిటో ?"

భర్త ప్రసక్తితో ఎంతో మధురంగా నవ్వుకొంది వీణాధరి. ఆమె ధోరణికి నివ్వెరపోతూ "గుడ్ !" అన్నాడు అప్రయత్నంగా రాజారావు

వీణాధరి మళ్ళీ ప్రారంభించింది.

"ఏరీ, పసిపిల్లాడి అంతు ! తనకు కావలసినది ఇవ్వాడు తనకు తెలియదు - అనాలు, తన అక్క

ఇంటింటి పజ్యాలు

ఆరుద్ర

సత్యమేవజయతే...అయితే...

కొందరాడాళ్లూ ఈ మణ్మాత్రం జంకూ గొంకు
గుర్తు తెలియకుండా ఆడగలరు బొంకు
సామెత ప్రకారం ఆడది అబద్ధమాడ
చక్కగా పెట్టినట్లుంటుందట గోడ
కొందరాడాళ్ళ కల్లలు మాత్రం పిట్టగోడలు
అందంగా వాటిని దాటుతాయి సాళ్లు వేసిన దూకలు
అవతల ప్రక్క నిజాలు సంచరించే మెయిన్రోడ్డు
ఆలిని ప్రేమించే భర్తగారు చూసీ చూడ్డు
కూరిమిగల దినములలో పెళ్ళమాడే అనృతం
కోరుకొని దోసిళ్ళకొద్దీ మగాడు తాగే అమృతం
ఈ విషయంలో భార్యాభర్తల అన్యోన్యం
ఎంతెంతో చెప్పరాని పుణ్యం
ఆడాళ్ళకీ విషయంలో ఉంది లైసెన్సు
అయితే మగాడు మాత్రం వాడాలి కామన్‌సెన్సు
ఎందుకంటే అబద్ధాలాడితే పుడతారట ఆడపిల్లలు
ఇవి ఆడని మగాళ్ళకు పుడతారేమో మగపిల్లలు
ధృతరాష్ట్రుడి మొగసంతానమెంత ? నూర్గురు
అతగాడి తమ్ముడి పెళ్ళాలకో—ఆర్గురు
అన్నగారు పాపం కావచ్చునేమో అంధుడు
ఆయన తమ్ముడి కన్నా చాలా సత్యసంధుడు.

నాకు తెలియదు. లేకపోతే వరగాల వాడుకున్నా చెయ్యాలి.

మేజోళ్ళు, వాటి కడిగా పెట్టాలి. ఇంక ఫలహారం చెయ్యడానికి ఎన్ని తిప్పలు పెడతారో చెప్పలేను. టిఫిన్ ప్లేటు ఒక వారికి పడేసి, ఆ సంగతి మర్చిపోయి, మరో పనిలో మునిగిపోతారు. ఆ ప్లేటు చేతిలో పెట్టుకొని, మూవింగ్ టేబిల్ లాగ తనకూడా తిరగాలి. లేకకోపోతే రాత్రివరకూ కూడా దాని సంగతే మరచి పోతారు.

రాజారావుకు వినుగేస్తూంది. "హూ !" అన్నాడు వట్టాలుగుతూన్నట్లు.

వీణాధరి అప్పటికీ ఆపలేదు ఆమె భర్త పేరుని దివ్య గుణ సంకీర్తనంలో పరవశత్వం పొందుతూంది

రాజారావు పూర్తిగా వినటం మానేసాడు ఎప్పుడైనా అన్యమనస్కంగా, "హూ !" అనో, "ఆ !" అనో, "అలాగ ?" అనో మాత్రం అంటు న్నాడు. తన ధోరణిలో తాను చెప్పుకుపోతున్న వీణాధరికి, రాజారావు వింటున్నాడో, లేదో కూడా పట్టినట్లులేదు

రాజారావు పెళ్ళర్ని చూసి ఆమె దగ్గిర తాను కొని తెచ్చిన పళ్ళు పంచి, కొంచెం సేపు సాను భూతిగా మాట్లాడి, రాజారావు వెంటరాగా, హాస్పిటల్ నుండి తిరుగుముఖం పట్టింది వీణాధరి.

వచ్చేటప్పుడంతా, వీణాధరి తన శ్రీవారి గురించి చెప్పిన విశేషాలు విని విని విసుగెత్తిన రాజా రావు, ఏదో మాట్లాడ బోతుండగా దారిలో ప్రక్కన గులాబీ పూలను చూసి వీణాధరి అందుకొంది

"మా వారికి గులాబీలంటే ఇష్టం. నాకు దన్నజాజులంటే ఇష్టం— నా కోసం సన్నజాజులు కూడా తెస్తారనుకో ! అయినా, రోజూ ఇన్ని గులా బులు కొని తీసికొనివస్తారు పువ్వులంటే ఎంతో మమకారం. మా ఇంట్లో చిన్న తోట ఉంది. ఆయన స్వయంగా "

గడగడ మాట్లాడుతున్న వీణాధరి నోరు గట్టిగా నొక్కి, పారేద్దామన్నంత కసి కలిగింది రాజారావుకు

సభ్యత తెలిసిన వాడు గనుక, తప్పినట్లు వీణా ధరి మాటలన్నీ విన్నాడు. కవినం విన్నట్లు నటిం చాడు.

ఆ సాయంత్రం ఆమెను రైలెక్కించిన తర్వా వాత తాను ప్లాటుఫారం మీద నిలబడి, రాజా రావు "నువ్వు వెళ్ళేసరికి మీ వారు డిశ్చార్జి అవు తుంటారేమో ?" అన్నాడు.

"అవును రావు" దిగాలుగా అంది వీణాధరి.

"హమ్మయ్య ! అయితే నువ్విలా వచ్చినట్లు ఆయనకు తెలిసే అవకాశం లేదు." అన్నాడు రాజారావు

వెంటనే వీణాధరి ముఖం జేవురించింది.

"ఎందుకు లేదూ ? నేనే చెప్తాను. నేనేమంత ఘోరం చేసానని దీన్ని పరమ రహస్యంగా ఉంచ డానికి ? మా వారికి నా మీద సంపూర్ణమైన నమ్మకం విశ్వాసం ఉంది. నేను జరిగింది జరిగినట్లు చెప్పి

నా మీద ఏ శిక్షనయినా, సంతోషంగా భరిస్తాను. ఒక పని చెయ్యటానికి సాహసమున్నప్పుడు, ఫలితా స్వాదించే ఓపిక కూడా ఉండాలి." అంతే కాని, ఆయన దగ్గిర వేషం రాదు." —

రాజారావు విస్తుపోయాడు. మనసులో "ఏ కర్మ !" అనుకొని పైకి "మంచిది. అలాగే చెయ్యి" అన్నాడు.

అంతలో లైట్లు వెలిగాయి. వీణాధరి చటు క్కున తన మాంగల్యాలను తీసి కళ్ళ కద్దుకొంది రాజారావది చూసి చాలా ఆశ్చర్యపోయాడు వీణా ధరికి మాత్రం తానేం చేస్తున్నదో తనకు తెలి యదు అలాగ అనంకల్పిత ప్రతీకార చర్య తర తరాలుగా రక్తంలో జీర్ణించుకు పోయిన, ఒకా నొక సంప్రదాయపు గుర్తు.

రైలు బిగ్గరగా కూస్తూ కదిలింది వీణాధరి కనబడినంత సేపూ చెయ్యి వూపి, వెనుదిరిగాడు రాజారావు.

వీణాధరి లాంటి ఆమె లోకంలో అర్థం కానిది, వచ్చిన తరువాత ఆమె తీరు, అంతా విచిత్రంగా అనిపించింది. రాజారావుకు— లైట్లు వెలగగానే, ఆమె తన మాంగల్యాలను కళ్ళకద్దు కోవటం గుర్తుకొచ్చింది. ఆ దృశ్యం మనసుతో తలచుకోగానే, అతనికిలా అనిపించింది.

"వీణాధరి మనసు ఒక డోలిక లాంటిది. గాలి తాకిడికి డోలిక వెనుక ముందులకు వూగినా, అది స్థిరత్వాన్ని పొందేది మాత్రం, అది బంధింపబడిన కొయ్య నాశ్రయించుకొనే ! వీణాధరి మనసు మాంగ ల్యాలనే మాత్రాలతో ఆమె భర్త అనే కేంద్రానికి బంధింపబడింది. ఉద్వేగ ఝంఝూ మారుతా లామె మనసు నెంత్తటు వూపినా, చివరి కామె, తన భర్త నాశ్రయించుకొని మాత్రమే ప్రశాంతిని పొందగలదు. ★



"మీ ఆఫీసులో ఏవన్నా ఖాళీలున్నాయా సార్ !"
"వరండా ఖాళీగా వుంది!"

డేవిడ్ ఎట్రిక్

చికిత్సల అవధులు - 6

చికిత్సల అవధులు స్థిరంగా ఉండవు అభివృద్ధి జరుగుతూనే ఉంటుంది

ఇక రాబోయే పెద్ద పరిణామాలలో ఒకటి చెప్ప మని మీరు అడిగితే నేను ఏమని చెప్పాలి?

అందుకని నేనే ఈ ప్రశ్నని సర్ హ్యాన్రీ డేల్‌కి వేశాను. సర్ హ్యాన్రీ గొప్పశాస్త్రవేత్త. దూర దృష్టి కలవాడు.

శస్త్ర చికిత్స గురించి నాకు చెప్పాడు ఒక పెద్ద సమస్య ఉంది. దాని పరిష్కారంలోనే చెప్పలేనంత పురోగమనం ఇమిడి ఉంది అన్నాడు

"అసలు ఈ సమస్య పరిష్కారం సాధ్యమా కాదా అని కూడా చెప్పలేను" అన్నాడు ఆయన. "కాని, వీలయితేమాత్రం మనం వర్ణించలేనంత పెద్ద ముందడుగు వేసినట్లే!"

ఇది శస్త్ర చికిత్సకి సంబంధించిన విషయం. సర్ హ్యాన్రీ దీనిని "ఇండివిడ్యువల్ స్పెసిఫిసిటీ" అంటాడు. సామాన్యులకి అర్థం అయ్యే భాషలో చెప్పాలంటే "కవల పిల్లలలో తప్ప ఒకరి శరీరం లోని భాగాలని మరొకరి శరీరంలోకి 'అంటు వెయ్యటం' చాలా కష్టం.

"మూత్రపిండాలని మార్చటంకోసం చాలా కృషి జరిగింది. ఎక్కడో తప్ప ఇది వీలుకాలేదు. ఒక వ్యక్తికి మాత్రం పరిమితం అయ్యేదానినే 'ఇండివిడ్యువల్ స్పెసిఫిసిటీ' అంటాను" ఇదీ సర్ హ్యాన్రీడేల్ వ్యాఖ్య.

"ఈ సమస్యమీద ఇంకా పరిశోధన జరగవలసి ఉంది. కాన్సర్‌కి జరిగినంత, జరుగుతున్నంత కృషి ఈ రంగంలోనూ జరగాలి!" అంటాడు సర్ హ్యాన్రీ

ఒకరి శరీరంలోని ఇంద్రియాలు, ఇతర భాగాలు మరొకరి శరీరంలోనివాటికన్నా ఏదో భిన్నంగా ఉంటాయన్న విషయంమీద జరిపిన పరిశోధనలకే ప్రొఫెసర్ పి బి మెడ్వార్, సర్ మెక్‌ఫర్‌లేన్ బర్నెట్ లకి నోబెల్ బహుమతి వచ్చిందికదా అంటాడు సర్ హ్యాన్రీ డేల్. "వీరు చేసిన పరిశోధనలు ఇంకా ముందుకి సాగిపోవాలి. శరీర భాగాలు అంటు వెయ్యటం ఎలాగో బాగా వేర్పుకోవాలి!"

అసలు రోగం అనేదిలేని ప్రపంచం ఉంటుందా?

"ఉండదనే అనిపిస్తుంది! కాని, అంటువ్యాధులని అరికట్టటం సాధ్యం కావచ్చు!" అని సర్ హ్యాన్రీ డేల్ అభిప్రాయం. "ఈ వ్యాధి నిర్మూలన ప్రపంచం అంతా జరగాలి."

"టైఫస్, స్ఫోటక వ్యాధులు ఇంచుమించు నిర్మూలమయినట్లేగా—కనీసం పశ్చిమ దేశాలలో? ఇది కొంత దాకా మందుల వల్ల, మరికొంత శుభ్రంగా జీవించటంవల్ల... .."

అసలు ఇంతదాకా జరిగిన ఆధునిక వైద్యపరిశోధన సాధించిన ముఖ్య విజయం ఏమిటి?

సర్ హ్యాన్రీ మూడు విజయాలు ఉన్నాయంటాడు

ఒకటి:— రోగ నివారణ పద్ధతుల అభివృద్ధి— అంటే కోరింత దగ్గు మొదలయిన వ్యాధులు రాకుండా చేసే వైద్య సాధనలు.

రెండు:— గ్రంథులని గురించి తెలిసిన విషయాలు. హార్మోనులకి సంబంధించిన పరిశోధనలు ఈ సందర్భంలోనే జరిగాయి, జరుగుతున్నాయి— హార్మోనులు గ్రంథులలోని ద్రవ్యాలే (చిన్న వయసు లోనే వృషణాలని నాశనం చెయ్యటం చేత శరీరం అభివృద్ధి మరోక విధంగా ఉంటుందన్న సంగతి ప్రాచీనులకీ తెలుసు)

హార్మోనులని విడిగా తీసి వాటిని మందులుగా వాడే పద్ధతులు ఇప్పుడిప్పుడే అభివృద్ధి చెందు తున్నాయి ఈ రంగంలో పురోగమనం ఇంకా వేగంగా జరుగుతోంది

'ఇన్సులిన్' కనిపెట్టిన తర్వాత అతిమూత్ర వ్యాధి పీడితుల జీవితాలే మారిపోయాయి కదా!

మూడు:— కృత్రిమ— రా. ధా. ప్రయోగం. "మొదటి ప్రపంచ యుద్ధం ముగిసిన తర్వాత కూడా కురుపులు, పుళ్లు, నిమోనియాలవంటివాటికి సరయిన చికిత్స ఉండేదికాదు జీవకణాలలోని పదార్థాలని రంగుల ప్రయోగం ద్వారా అనుశీలించి కదా ఎంతో పురోగమనం సాధించారు? పెనిసిలిన్ కనిపెట్టటంతో వైద్యంలో విప్లవమే వచ్చింది!"

"పరమాణు పరిశోధనలవల్ల వైద్యశాస్త్రం ఎంతో లాభం చెందిందన్న సంగతి మర్చిపోరాదు!" అంటాడు సర్ హ్యాన్రీడేల్.

"మందు లివ్వటమేకాక, ఆధునిక శాస్త్ర సాధనాలని వైద్యంలో ప్రయోగించడం నేటి పరిశోధకులకి అలవాటు అయిపోతోంది. పరిశోధనలకోసం రక్త నాళాలలోకి చిన్న గొట్టాలని దూర్చటం, రక్తంలోకి నిరపాయకరమయిన రంగు ఎక్కించి రక్త ప్రవాహాన్ని అనుశీలించటం, చైతన్యం పోకుండానే బాధ తెలియనివ్వని మందులు ఇచ్చి రోగి సహకారంతో పరిశోధనలు జరపటం— ఇవన్నీ పురోగమనానికి తోడ్పడుతాయి"

మానవ జీవితాన్ని ఎంత దాకా పొడిగించవచ్చు?

"సాధ్యమో కాదో కాని అనవసరం, అవాంఛనీయం!" ఇదీ సర్ హెన్రీ సమాధానం

ధూమపానానికీ, ఊపిరితిత్తి కాన్సర్‌కీ; ఆధునిక జీవితానికీ, గుండె జబ్బుకీ, సంబంధం ఉందా?


"జరిగిన పరిశోధనలని పట్టి సిగరెట్లు కాల్చే వాళ్లు పొగ లోపలికి పీలుస్తారు కాబట్టి వారికి కాన్సర్ వచ్చే అవకాశాలు ఎక్కువ అనే వూహించాలి .

"నేననుకోనటం, గుండె జబ్బు చాలా మందికి ఉండనే ఉంటుంది ఆధునిక జీవితంలోని వత్తిడి మూలంగా ఇది అధికం అవుతుంది అంతే . ."

దీర్ఘాయుష్షుకి సర్ హ్యాన్రీ మందు?

ఏదీ లేదు!

(సమాప్తం)



"టేబిల్‌క్లీన్ చెయ్యలేదంటున్నావుగా!...ఇంక నిమిషంలో క్లీన్ అవుతుంది చూడు!"

వెళ్ల బోవ మొదలెట్టేడట.

'ఏమిటోనోయ్ ప్రసాదరావ్ జీవితం అంటే పూర్తిగా విసుగెత్తి పోతోందోయ్ ప్రపంచంలో ఉన్న చెడు అంతా మా ఇంట్లోనే తిష్ట వేసుకు కూచున్నట్లుందోయ్'

అన్నయ్య ఆశ్చర్యపోతూ వింటూ కూచున్నాడుట

'ఇదిగో ఇప్పుడిలా వెళ్లింది చూశావా, అది మా రెండోది. దానికి విపరీతమైన సినిమా పిచ్చి వూళ్లోకి కొత్త సినిమా వస్తే చాలు పంపించే దాకా మా ప్రాణాలు తోడేస్తుంది దీనికోసమేనా ఏ పల్లెటూరికే నా పారిపోదామని పిస్తోందోయ్! ఇంక మా ఆవిడుందా, ఉత్త మూలుగు మనిషికదా! పూర్వం మనవాళ్లు ఏడాదికి సరిపడే కందులూ పెసలూ అవీ జాగ్రత్త పెట్టుకునే వారు చూశావూ, అలాగ నిద్రపట్టడానికి ఒక మందూ, తెలివి రావడానికి ఓ మందూ, అరగడానికి ఒక మందూ, అజీర్తి తగ్గడానికి ఒక మందూ, వేడికి ఒక మందూ, చలవకి ఒక మందూ ఈ పద్ధతిలో ఏదున్నా లేకపోయినా మా ఇంట్లో చిన్నరకం మందుల షాపు ఒకటి తప్పదనుకో .. ఇక వీడూ ఎవడు మా ఆఖరువాడు వీడికి మొన్న హాఫియర్లీలో లెక్కల్లో ఎనిమి దొచ్చాయి ఎంత కనుకున్నావ్ నూటికీ ఏమయినా జ్ఞానముందా? మళ్లీ ఆ ప్రైవేటు మేష్టారి ఎదాన్ని నెలా అయే సరికి పదిహేను కరకులు పోస్తాను కొంచెం జ్ఞాన మొచ్చానేనా ఎవరి బుద్ధి వాళ్లకుండాగా? అన్నిటినీ నే నెంతకని భరించేది చెప్పు? పీక నులిపేసినా సరే వాడు పెద్దట ఎనిమిదీ అయితే గాని కళ్లు రెండూ కళ్లు తెరిచినా, తుపాకి వేసినా ఒక గంట అటూ ఇటూ దొర్లితే గాని లేవడు వీళ్లు చాలక మా అమ్మాయి కల్తుందిలే కనపడితే చాలు 'భద్రాచలం తీసికెళ్లేస్తాడు భాస్కర్రాముడా' అనుకుంటూ. ఆవిడ గోల వింటూ ఉంటే అలా ఆయుర్దాయం హరించుకు పోతున్నట్టు నా కనిపిస్తుంది ఇంట్లో ఎవరిపని వాళ్లు చేసుకోడానికి నామోషీకదా! ఆఖరికి ఈ కుక్క కూడా నేనంటే లోకువే వారం వారం సేలు వస్తాంచి తెప్పించి దీన్ని మేపేది నేనే మళ్లీ ఈ వెధవ పీనుగ నన్ను చూసి మొరుగుతుందోయ్! ఏం చెప్పను దురవస్థ! ఇంక మా పెద్దమ్మాయి అల్లుడూ ఉన్నారా.'

అన్నయ్య లేచి 'శలవిప్పించండి' అన్నాడుట.

'అదేమిటోయ్ ప్రసాదరావ్ ఆఖరికి నీక్కూ నామీద కోపమేనా? నీకు నేనేం అపకారం చేశానోయ్ కూచోవోయ్'

'అయ్యో, ఎంత మాట సార్, కొంచెం తొందర పనుంది, మళ్లీ ఒస్తాగా!' అన్నయ్య బ్రతుకు జీవుడా అని ఇవతల పడ్డాడుట నాతో అన్నాడు తరువాత.

'పెద్ద జీతమూ, పెద్ద బంగళా, పెద్ద కారూ, పెద్ద కుటుంబమూ ఉన్న ఆ పెద్దమనిషి పెద్ద విచారానికి పెద్దకారణం ఏమిటో? వెతకడం వెర్రి ఎంచేతంటావా క్షుబ్ధ సంతాపాలు అకారణాలు రోజా గనక ఆయన రమ్మంటే అప్పుడే రాజీనామా ఇచ్చి వద్దును. క్షయరోగి దగ్గుతో కొన్ని కోట్ల సూక్ష్మజీవుల్ని గాలిలోకి

సంపెంగలూ సన్నజాజులూ

20 వ పేజీ తరువాయి

సరఫరా చేసినట్టు నిరాశావాది తన నిస్పృహ నంతటినీ లోకానికి అందించి సమాజాన్ని రోగ పూరితం చేస్తాడు చల్లని గాలినీ చక్కని జాబిలినీ అందరూ వాంఛిస్తారు గాని వడగొట్టే వడ గాలినీ, చితక్కొట్టే చలిగాలినీ ఎవరూ కోరరు గదా!'

అందుకనే

'సంతాపం కలిగిందా నీవద్దే ఉంచు,

సంతోషం నీకొస్తే పదిమందికి పంచు'

అనే సిద్ధాంతం అన్నయ్యది. పారిజాత ప్రకాశంలా, పారిజాత ప్రసూనంలా వాడి జీవితం వెళ్లిపోడానికి కారణం అదే పన్నీరు బుడ్డి పక్కనున్న గంధపు గిన్నెలా వాడితో గడిపిన బతుకు సుందరమూ శుభప్రదమూ అయి ఉంది

కాని వాళ్ల కున్న ధైర్యం నాకెక్కడిది? వాళ్ల మంచితనం తలుచుకుంటే మరింతగా నాకు దుఃఖం ముంచుకొస్తోంది కడివెడు దుఃఖాన్ని కడుపులో దాచుకుని, చిరుదరహాస చంద్రికలు వెదజల్లడానికి నాకున్న శక్తి ఏపాటిది!

రైలు నడుస్తోంది పుస్తకంలో లీనమైనట్టు కనిపించినా తలెత్తి అప్పుడప్పుడు ఆయన నన్ను గమనిస్తూనే ఉన్నారు ఆ కళ్లల్లో జాలి, సానుభూతి స్పష్టంగా కనిపిస్తూనే ఉన్నాయి. అంత కన్న కోరత గింది ఏముంది!

'పరమ పవిత్రమైన మీ అనురాగ బంధం చూస్తుంటే నా జన్మ తరించి నట్టవుతోంది మంజూ! ఇలాంటివి నా ఊహకందనివి మీ పదిన వచ్చిన తరువాత కూడా మీ సంబంధం మరింత పటిష్ఠమవడం నాకు బహు ముచ్చటగా ఉంది నన్ను కూడా మీ పార్టీలో'

'చాల్లెండి ఊరుకోండి మీరు లేని పార్టీ నాకేముంది?'

'అలా అనకు నే నొక చీమలాంటి వాణ్ని కాని పరిస్థితుల్ని బట్టి ఒక చీమ వేగం ఒక రైలు వేగం కంటే కూడా ఎక్కువవడానికి అవకాశం ఉంది అది మహాశాల భాగ్యాన్ని బట్టి ఉంటుంది'

'మీరు చెప్పిన మహాశాల భాగ్యం సంగతి మీకే తెలియాలి గాని వేగంలో చీమ శుభానికీ దూమశకటానికి పోలికేమిటి చెప్పండి? అందులో చీమ వేగం ఎక్కువగా ఉండడం ఒకటా?'

'ఏమో మరి.... చిన్న చీమ ఒకటి గంగాస్నానం చేద్దామని పూజా పుష్పాలలో దూరి ఎవరో పూజ చేస్తే ఆ పువ్వులతో పాటు శివుడి శిరస్సున ఉండి పక్కనున్న గంగలో మునిగి ఫలం దక్కించుకొందిట'

'మాట మారుస్తారెందుకు, చీమ వేగం సంగతి చెప్పండి'

'చెప్పనియ్యి మరి, ఈ రైలునే తీసుకుందాం. ఇది గంటకి ముప్పై మైళ్ల వేగంతో నడుస్తూందనుకుందాం రైలు వెళ్లేటక్కున గంటకు మూడు మైళ్ల వేగంతో నప్పు ఈ చివరి నుండి ఆ చివరికి ఈ కంపార్టుమెంటులో నడిచే వనుకో, అప్పుడు నీ వేగం ఎంత?'

'అవును అదే దిక్కున కాబట్టి అప్పుడు నా వేగం ముప్పై మూడు మైళ్లు అవుతుంది అయితే?'

'అంత వరకు నెరుగుదువు గద— అయితే ఇదే — అలా నువ్వు నడుస్తున్నప్పుడు నీ చెవి దగ్గర్నుంచి బుగ్గ మీదుగా ముక్కు మీదుగా చీమ చిన్నది ఒకటి గంటకి ఒకమైలు వేగంతో— అనుకుందాం మాట వరసకి నడుస్తూందనుకో అదే దిక్కున కాబట్టి దాని వేగం ముప్పై మూడు ప్లస్ ఒకటి— గంటకు ముప్పై నాలుగు మైళ్ల వేగం కాలేదా? అంటే రైలు వేగం కన్న ఎక్కువకాదా? అనగా చిన్న చీమ ఆగడం, పెద్ద రైలు పోవడం కన్న త్వరగా కాదా? ఏమ్, వింటున్నావా లేదో రూపా?' ఆయన నా చేతి మీద గిల్లేరు.

'పనికి పోడ మేమిటి బాబోయ్! చిన్న చీమ వేగం మాట నాకు తెలీదు గాని కుట్టడం మాత్రం ఎర్రచీమలని మించి ఉంది!'

మా నవ్వు రైలు హోరులో కలిసి పోయింది

(సశేషం)



"మా క్లాసులో పిల్లలు ఒట్టి కోతి వెధవలు; కొత్త అలా క్లాసులో పడుకున్నానా.. నానాగొడవ చేశారు."





సంధ్య చీకట్లు మెల్లిగా వలువెపులా అలుము కుంటున్నాయి. లాంతరు కమ్మీకి తగిలించి నమస్కరిస్తూ, తలెత్తి చూచింది పార్వతి విశ్వ నాథం విసురుగా తడిక తోసుకుని వస్తున్నాడు భర్త వాలకాన్ని ఒట్టే గ్రహించ గల్గింది— వెళ్లిన పని కాలేదని. పై కండువా విసురుగా కుర్చీ చేతి మీద పడేసి మడత కుర్చీలో వెనక్కు జేరగిలబడ్డాడు విశ్వనాథం.

మరచెంబుతో మంచినీళ్లు తెచ్చిన భార్య చేతిలో గ్లాసందుకుంటూ అడిగాడు విశ్వనాథం "పిల్ల లేరి ?" అంటూ.

"పెద్ద వాడు అట్లా చేలోకి వెళ్ళికెళ్లాడు మిగతా ఇద్దర్నీ..."

ఇక ఎలా సంభాషణ కొనసాగించాలో తోచలే దామెకు.. అయినా ధైర్యం చేసి అడిగింది "బావ గారూ, అక్కయ్య, పిల్లలూ బాగున్నారా ?"

"ఆ ! లక్షలకు లక్షలు లాభాలు గడిస్తూ, పిల్లలు పెంచుకుని లక్షణంగా ఉన్నారు..".

భర్త కంఠస్వరంలో ఇంత కోపాన్ని ఏ నాడూ చవి చూడలేదామె ? అందులోనూ ఆయన తోబుట్టువు విషయంలో !

"బావగా రేమన్నారు ?" మెల్లిగా అడిగింది.

"ఏమంటాడు ? లేదు పొమ్మన్నాడు. అందుకు [illegible] కారణాలు చెప్పాడు !"

[illegible]

"ఒదినా ? మా ఒదినా ? లక్ష్మమ్మొదినా ?" వత్తి వత్తి పలికాడు విశ్వనాథం.

విస్మయంగా చూచింది పార్వతి. భర్తకు తనడిగిన మాటలో అంత ఆశ్చర్యం ఎందుక్కలిగిందో అర్థం కాలేదు.

"ఆవిడ కూడా ఓ ఆడదనేనా నీ భావం ? కాదు కాదు. కృతఘ్నతకూ, స్వార్థపరత్వానికీ మారుపేరంటూ ఏదైనా ఉంటే అవిడే ?"

"ఛ ఛ అలా అనకండి ... ఎంతైనా ఆవిడ ఈ ఇంటి పెద్ద కోడలు."

నాలిక్కర్చుకున్నాడు. తలెత్తి భార్యవేపు చూచాడు విశ్వనాథం.

సుమ్మానికానుకుని కూర్చుని ఉన్నది పార్వతి. తెల్లని మెడలో నల్లపూసలు, పసుపు మంగళసూత్రపు త్రాడు తప్ప మరే ఆభరణాలూ లేవు ! కట్టుకున్న చీరె కూడ మాసికది ! తమ దారిద్ర్యానికి ఉదాహరణలా ఉంది ! ఒకప్పుడు .. ఈ విగ్రహంలోనే ఎంత మార్పుండేది ! తెల్లని నుదురు మీద పెద్ద కుంకుమ బొట్టు ఎరుపుదనంతో పోటీపడుతూ, మెడలోని కెంపుల అడ్డిగ మెరుస్తూండేది ! ఆమె శరీరపు రంగులో, తన విలువ తగ్గుతుందనే భయంతో ఎప్పుడు వెలవెల బోయేది. కనీసం ఆమె చేతుల కంటే పెట్టుకు ఉన్నా, నా జన్మ తరిస్తుందన్నట్లు వంకీలూ, గాజులూ చేతులకు మెరుస్తూండేవి మూడుపేటల చంద్రహారం మెళ్లో వెలుగుతూండేది

ఎన్నిమార్లో తనుకున్నాడు. "సాక్షాత్తు మహాలక్ష్మిలా ఉన్నావు పార్వతీ !" అని అన్నాడు కూడా

తన చేతకాని తనం ఈ నాడిలాటి స్థితి తెచ్చిపెట్టాడు.

గాఢంగా నిట్టూర్చిన భర్తవేపు చూస్తూ "ఏమిటి ?" అంది పార్వతి.

"ఆ నాడు . సరిగ్గా పదేళ్ళ క్రితం ... నువ్వు చిన్నవాణ్ణి కడుపుతో ఉన్నావు నీకు గుర్తుందా పార్వతి ?" గత స్మృతులు తొంగి చూస్తూ పోతూ, శూన్యంలోకి చూస్తూ ప్రశ్నించాడు .

"ఆ ! ఉంది !" భర్త చెప్పబోయేదేదో తనకూ తెలుసు. అయినా తనకూ జ్ఞాపకాల తెరలు తొలగిపోతున్నాయి. ఇద్దరి ఆలోచనలూ ఒకే మార్గాన పరిగెడుతున్నాయి

ఆ రోజు

"విశ్వం, ఆపద ముంచుకొచ్చింది ఆఫీసు డబ్బు నాలుగువేలు వాడుకున్నాను నాలుగు రోజుల్లో అది చెల్లించక పోతే నన్ను జైల్లో వేస్తారు తమ్ముడూ ! ఇక ఆ తర్వాత నేను బ్రతికినా చచ్చినా ఒకటే ? ఇక నీ ఇష్టం ..

నీ అన్నయ్య
జగన్నాథం"

ఉత్తరం చదువుతూనే కంపించి పోయాడు విశ్వనాథం కంగారుగా లోపలికి పరుగెత్తాడు.

తులసికోటలో సంధ్య దీపం వెలిగించి భాగంగా మెల్లిగా ప్రదక్షిణ చేస్తోంది పార్వతి తలకు పోసుకొని వదులుగా వేసుకున్న ముడిలో రెండు మందార పూలు, వంటినిండా నగలూ, కనకాంబరం రంగులో జరీనేత చీరె అదేరంగు రవిక ధరించి, సాక్షాత్తూ మహాలక్ష్మిలా ఉంది పార్వతి. మరో సమయంలో అయితే, అల్లాగే నిల్చుని ఎంతసేపో మంగళమూర్తిని వీక్షిస్తూండేవాడో విశ్వనాథం ? కాని ఈ నిముషంలో అలాటి వూహ కూడా లేదతనికి !

"పార్వతీ! అన్నయ్య దగ్గర్నుంచి జాబొచ్చింది... ఏం చేద్దాం? నాకేం తోచటం లేదు సుమా!"

భర్త కంగారుచూచి భయపడిందామె...... సంగతేమిటో తెల్సుకుని నిశ్చేష్టురాలైంది!

"కోతలేనా కాలేదు. పొట్టమీదుంది వరి! కనీసం ధాన్యం అమ్మి సర్దుబాటు చేద్దామన్నా మార్గంలేదు .. రొక్కమూ ఐదారువందలకంటె ఎక్కువ లేదాయె! . ఆ! ఒక్కటే ఉపాయం తోస్తోంది. ఈ ఏడు లీడు పెట్టిన ఆ రెండెకరాలు అమ్మేస్తాను... . ఆపద తొలిగితే అంతే చాలు!" తనలో తను తర్కించుకుని నిర్ణయానికొచ్చేశాడు......

"ఇప్పటి కిప్పుడు అమ్మితే ధర వస్తుందా?" పార్వతి సందేహం విశ్వనాథానికి చిరాకు కలిగించింది.

"ఇక ఎప్పుడో అమ్మి ప్రయోజన మేముంది?" భర్త మాటలు వీధి గుమ్మాని కవతలగా విన్పించాయి. తులసి తల్లికి నమస్కరించి ప్రదక్షిణలు పూర్తి చెయ్యకుండానే లోపలికి నడిచింది విందుమాలాలు పార్వతి!

పార్వతి సందేహించినంతా అయ్యింది. రెండెకరాలూ మూడు వేలు పలికేసరికి కనాకష్టమయింది!

"బ్రతికుంటే వెధవ రెండెకరాల భూమి సంపాదించుకోలేనా? ఒక తల్లి రక్తం పంచుకుపుట్టిన మాలో అన్నయ్య కవమానం జరిగితే ఒకటే, నా కయితే ఒకటేనా పార్వతి?" పిల్లలిద్దరికీ అన్నం కలిపి పెడుతున్న పార్వతి తల పంకించింది భర్తకు ధైర్యం కలిగిస్తూ!

మిగతా వెయ్యి రూపాయలూ, రూపాయి న్నర వడ్డీకి పుట్టుకొచ్చాయి!

"విశ్వం! నీ మేలు జన్మ జన్మాలకూ మర్చిపోలేనురా!" చేతులు పట్టుకుని, చూపుల్లో కృతజ్ఞత వర్షిస్తుంటే జగన్నాథం అంటున్న మాటలకు ఏమిటో సిగ్గు పడిపోయాడు విశ్వనాథం.

"మరిది! నా కుటుంబాన్ని, పసుపు కుంకుమా నిలబెట్టావయ్యా! చిన్నవాడివయినా చెయ్యెత్తి దణ్ణం పెట్టాలనిపిస్తోంది నాయనా!" అంది లక్ష్మమ్మ వదిన!

"ఛ ఛ అలా అనకమ్మా! ఇదేమంత గొప్ప పని?" అన్నాడు విశ్వనాథం కుంచించుకుపోతూ.

ఆనందంతో ఊరికి తిరిగి వస్తూనే, మాగాణి చేసి వెళ్ళాడు! ఆ దృశ్యం చూచి బొయ్యబారి పోయాడు విశ్వనాథం!

వెళ్ళేసరికి నిండు గర్భవతిలా భారంగా పండిన ది మొన్న! అలాటిది! ఎప్పుడు కురిసిందో పాపిష్ఠి వాన కయ్యలు నీళ్లతో నిండి ఉన్నాయి గింజాన్నీ రాలి, వెన్నులు నీళ్లమీద తేలాడుతున్నాయి!

తనలాగే రోదిస్తున్నారు పాటి రైతులు కయ్యాలగట్లమీద నిలబడి!

"విశ్వనాథయ్యా! అన్యాయం చేసిందయ్యా పాపిష్ఠి వాన! పిల్లదాని పెళ్లి కుదుర్చుకున్నాను...... కుర్రాణ్ణి పట్నం పంపిద్దామనుకున్నాను పైచదువులకు. అప్పు తీర్చుకుందామనుకున్నాను .. కొంప ముంచింది బాబోయ్!"

ఇలాగే రక రకాలుగా గొంతులు మిట్టూరా రోదిస్తున్నాయి! తనెవరితో చెప్పుకుంటాడు? చెల్లెలి పెళ్లిచేసి ఏడాది తిరగలేదు. ఆ అప్పు నాలుగు వేలలో, పంట రాగానే అమ్మి, సగానికి పైగా తీరుద్దామనుకున్నాడు తను! కాని .... కాని ఏటి పొడుగునా జరిగిన నైద్యం? కమిలి గొళ్లగు గింజలు? తన కుటుంబానికి భుక్తి? హే భగవాన్! ఇల్లుజేరిన విశ్వనాథం మూడు రోజులు జ్వరంతో ఒళ్లు తెలియకుండా పడిపోయాడు!

మెల్లిగా పార్వతి ధైర్యం ఇస్తూంటే, ఆమె పసుపు కుంకుమలకుగానూ, వాళ్ల పుట్టింటి వాళ్లిచ్చిన రెండెకరాల్లో వచ్చిన పాలిగింజల సాయంతో కోలుకుని మనిషి కాగలిగాడు ఎలాగో!

సంవత్సరాలు గిర్రున తిరిగాయి! ఉద్యోగం మానేసి జగన్నాథం వ్యాపారంలోకి దిగాడు వాడి తల వీడికీ, వీడి జుట్టు వాడికీ పెట్టి లక్షలార్జించాడు! మొదట్లో కృతజ్ఞతలు కురిపిస్తూ సానుభూతి వర్షిస్తూ, తనకై చేసిన అప్పు, అమ్మిన భూమీ తానే ఇస్తానంటూ వ్రాసిన ఉత్తరాలు క్రమేణా సంచబడి, రాను రాను తక్కువ ఆగిపోయాయి! ఎప్పుడేనా వెళితే ఆ సంగతి మినహా మరి అన్ని సంగతులూ మాట్లాడుతూ ఉండేవాడు!

అతడికి సంపద వచ్చింది. ఇక్కడ అదృష్టం కలిసి రాలేదు తెగుళ్లు, అతివృష్టి, అనావృష్టి దోషాలు! ఒక్కోసారి చేసిన మేలు మరచి, అపకారమే తలపెట్టడంతో మృగాలను మించుతారు మానవులు! మానవులకంటే తానేమీ తక్కువ కాదంటుంది ప్రకృతి కూడా! ఏళ్ళు తిరిగేసరికి విశ్వనాథం జీవిత విధానమే తారుమారయ్యింది!

"పార్వతీ!" భర్త పిలుపుతో ఉలిక్కిపడింది పార్వతి. బహుశా భర్త కూడా అంతవరకే గత దృశ్యాలను మననం చేసుకుంటున్నారు కాబోలు!

"ఆ అన్నయ్య, వదిన వి ఏమన్నారో తెలుసా" చెప్పమన్నట్లు తల వూపింది పార్వతి.

"ఇక్కడమాత్రం ఇబ్బందిలా అప్పులూ లేవా? నీ ఉద్దేశ్యం? పెద్దవాడు ఎందుకని నీకిప్పుడు కొత్తగా వాడికి ఎంసెట్టులో సీటు రాలేదా? పిల్ల కట్నం ఇవ్వకపోయినా ఇవ్వవలసిన కట్నం కనీసం అంతస్తుకు తగ్గట్టు ఉండొద్దంటావా? ఎలాగైనా విశ్వం! నా దగ్గరేదో డబ్బు పోగేసి ఉందని మీ అభిప్రాయం అన్నారు అన్నయ్య, మాట్లాడలేకపోయాను నే నాసయిన స్వార్థపరమేమీ కోరలేదుగదా పార్వతీ! కనీసం మనం ఆయనకు అవసరానికి ఆదుకున్నందుకు నా ఇస్తే మన రాజాన్ని వెంటనే కాలేజీలో చేర్పించవచ్చని ఆశ పడ్డానంతే!"

పార్వతి మౌనంగా ఎటో చూసింది! ఫస్టు క్లాసులో పాసై, ఇంజనీరింగ్‌లో సీటు కూడా తెచ్చుకున్నాడు పెద్దవాడు రామం! కాని ఆ చదువు సాగించటమెలా?

"ఒదినేమందో తెలుసా?" విశ్వనాథం మళ్లీ అడిగాడు......

కినీడ

"ఏమండోయిట?"

"డబ్బాలో నాలుగు ధాళ్ళ పోసినట్లయ్యింది నాయనా మా పని! మా దగ్గరేదో బంగారం అప్పులున్నాయనీ, అవే మేము తింటున్నామనీ, అడ్డమైన వాడికీ కన్నుకుట్టి! ఎంత నెట్టు కంత గాలి......నువ్వే చెప్పు నాయనా! ఎక్కణ్ణుంచి వస్తుంది ప్రతి నెలకీ డబ్బు? అంది నోట్లో పొయ్యకున్న పాయసం షష్ఠింతా వారి పోయింది......విర మార్చుకుంటున్నట్లు గ్లాసు కింద పెట్టేశాను......మళ్ళీ ఆవిడే అంది నాకున్నా నువ్వు లేనిపోని బరువులు నెత్తి వేసుకుంటావు! ఆ మీనాక్షినీ, దాని కొడుకునూ ఉద్ధరించకుంటే ఏ దేవుడేడ్చాడు......వాళ్ళ మానాన వాళ్ళు బతికేవాళ్ళు కాదూ? అంది. విన్నావా పార్వతీ! చిన్న వదిన్ని కష్ట సమయంలో అలా వదిలిం టే బాగుండేదిట!"

నిశ్చేష్టురాలైంది పార్వతి! ఆ మాటలు మహాలక్ష్మమ్మ అన్నదా? తను ఆదర్శ యువతి అన్నదా? ఈనాటికీ తన రెండో తోబుట్టువు కాదాడు ఎవరైన దుర్విధి దృశ్యం తన కన్నులముందు నిలుస్తోంది కూడా!

"మరదిగారూ! పెద్దవాడ్ని డాక్టరు కోర్సులో వేశ్శామా లేదో నా రాతిలా మండిపోయింది! అసలే మీ అన్నయ్యగారికీ, మా అప్పయ్యలకూ మొదట్నుంచి పంతాలతో రాకపోకలు లేవాయె! కనీసం ఈ కష్ట దశలో కూడా మా వాళ్ళు పంతాలు వదులు కోలేదు. ఈ తండ్రి లేని వాణ్ణి ఈ చదువు పూర్తి చేయించుకుంటే... ఆ తర్వాత నా ఖర్మనాది.. .." మీనాక్షి వెక్కిళ్ళు అపుకోలేకపోయింది!

చిన్న వదిన దుఃఖం విశ్వనాథం హృదయాన్ని రంపపు కోత పెట్టింది! అప్పటికే తన భూమి అన్నీ అప్పుల క్రింద తాకట్టులో ఉన్నాయి! ఎలా గోలా సంసారం నెట్టుకు వస్తున్నాడు గుట్టుగా.

"అమ్మా పార్వతీ! మన బావగారి సంగతి నీకు తెలుసుగదా! ఎక్కడ మా బరువు వాళ్ళ నెత్తిసేన పడుతుందోనని ఇటు ముఖం కూడా చూసటంలేదు. ఆ దంపతులు... నే నీ పిల్లల్ని ఎలా పెంచాలో. ఏమిటో!" పాపం అలా రోదిస్తుంటే కరిగిపోని స్త్రీ అంటూ ఉంటుంటే ఆమె ఆడదికాదు రాయే కావాలి!

"అక్కయ్యా! నువ్వేమీ బెంగపడకు అమ్మా! మీ మరదిగా రేదో ఉపాయం ఆలోచిస్తారులే!" అంది ఓదారుస్తూ పార్వతి.

భవిష్యత్తువేపు భయంగా చూస్తూ, ఏమి చెయ్యటానికీ చేతగాని వయస్సులో, తిరిక్త మనస్సుతో, నిశ్చేష్టుడై కూర్చునివున్న పదిహేడేళ్ళ గోపిని......తన రక్తంలో రక్తమయిన అన్న రామనాథం కుటుంబ దీనావస్థను చూస్తూ చలించి పోయాడు విశ్వనాథం..

"వదినా! మీరు దిగులు పడవద్దమ్మా! గోపీ నా బిడ్డ నుకోండి రోజునుంచి! తన తాకట్టు పెట్టయినా వాణ్ణి డాక్టరు పరీక్ష పూర్తి చేయిస్తాను......" అన్నాడు విశ్వనాథం.

ఆ సమయంలో మీనాక్షి ముఖంలో కనిపించిన కృతజ్ఞత, ఆనందం చూసి, అది అపూర్వ అనుభూతి పొందారు విశ్వనాథం, పార్వతి!

అంతే! పార్వతి మెడలోని నగలు ఒక్కొక్కటిగా కనుమరుగైపోయాయి!

"పార్వతీ! నీ నగలు గోపీ చదువుకోసం పెట్టేస్తున్నానని బాధగా ఉందా? వాడు రేపిటికి డాక్టరై వస్తాడు......ఒకవేళ మనవాడి చదువుకు అంటగా లోటొస్తే వాడు చూసుకుంటాడులే దిగులుపడకు... .." అన్నాడొకసారి విశ్వనాథం.....

పార్వతి చిన్నగా నవ్వింది.....కానీ ఆ నవ్వులో ఏదో బాధ దద్దర్లా వెలువడింది!

"పార్వతీ! ఈ ఏటితో వాడి చదువయిపోతుంది. నాలుగు రోజుల్లో ఫీజు కట్టాలి.....నీ మెడలో చంద్రహారం...." నసుగుతూ అడిగాడు విశ్వనాథం.

"ఈరోజు శుక్రవారం......అదీగాక మెడలో చివరగా మిగిలివున్న నగ ఇదొక్కటే......మనకూ పిల్లలున్నారు......అసలు సర్వ్యవేళ......"

పార్వతి హృదయంలోని బాధ కొద్దిగా భాష రూపంలోకి వచ్చిందో లేదో ప్రయత్నిస్తున్నాడు విశ్వనాథం......

"ఈరోజు శుక్రవారం..... రేపు శనివారం..... ఎల్లుండి ఆదివారం.....ఆఖరు నగ! పిల్లలు...! ఇన్ని వెదవ కారణాలు చూపించకుంటే, వాడి చదువు ఆపెయ్యాలని చెప్పలేక పోతావ్! నా అన్న కొడుకు ఎక్కడ డాక్టరవుతాడోనని దురాలోచన తప్ప....."

పార్వతి గుండెల్లోన చంద్రహారం తీసి భర్త చేతిలో పెట్టింది!

"అలాంటి ఆలోచనే నాకుంటే వాను, పట్టెడ, వడ్డాణం, వంకీలూ, గాజులూ కూడా ఏదో సాకుతో దాచి పెట్టుకునేదాన్ని......" ఆమె మాటల్లో తానన్ని నగలు ధారపోసి సాధించుకున్న, తనను భర్త అలా శంకించాడన్న బాధే ఎక్కువగా ధ్వనించింది.

"పార్వతీ! బాధపడుతున్నావా? కోపం మనిషిని మృగంలా చేస్తుందంటారు ఇలాంటిదే! ఈ ఒక్క సంవత్సరం తిన్నగా వాణ్ణి గట్టెక్కించామంటే, తర్వాత వాళ్ళ తిప్పలు వాళ్ళవి! చనిపోయిన అన్నయ్య నాకెందుకూ కొంత ఋణం తీర్చుకుంటాను ఇవి చేకూర్చిన వాళ్ళవాళ్ళకుమని నా ఆవేశం......బాధ పడకూ..." భర్త అంటుంటే కరిగిపోయింది పార్వతి! అప్పుడు రామం పదకొండేళ్ళవాడు!

మనసుకున్న వేగం ఏరి దేనికీ లేదేమో! గొలుసుకట్టులా వస్తున్న గత స్మృతులను అప్పుడే కట్టాలనిపించింది పార్వతికి!

"గోపీకి, వాళ్ళమ్మకూ కలిపి ఉత్తరం వ్రాశాను పదిరోజుల క్రితం.....కనీసం అప్పుగానైనా ఇవ్వ గలిగితే, రామం ఉద్యోగాని కొచ్చిం తర్వాత తీర్చుకు తీరుస్తాడని కూడా వ్రాశానందులో......"

విశ్వనాథం మాటలు మెల్లగా వినిపించాయి.

"జవాబు వ్రాశాడా?" కుతూహలంగా అడిగింది పార్వతి.

"ఆ! చదివి వినిపించేదా?"

"ఒద్దులెండి......విశేషాలు చెప్పండి చాలు...." ఏదో శంక ఆవరించింది.

"ప్రేమించి మరో డాక్టర్ని పెళ్లి చేసుకున్నాడుగా మన గోపీ! ఆవిడకేమో మన సాంప్రదాయాలూ, పద్ధతులూ నచ్చవట....అంతా ఇంగ్లీషువాళ్ల పద్ధతట. భార్యా భర్తలిద్దరూ స్వేచ్ఛగా హాయిగా తమ సంపాద్యంతో జల్సాగా ఉండాలేగానీ, లేనిపోని బాదరబందీలూ బాధ్యతలూ వారి కుండకూడదుట....అదీ ఆవిడ మతం! 'నాకూ ఆ పద్ధతే మంచిదని తోస్తోంది బాబాయ్ ఆలోచించిచూస్తే! అసలు మా అమ్మదే నాకో పెద్ద బరువైపోయింది! ఆమె చాదస్తాలూ ఆమెవే గానీ, కాలానుగుణంగా నడుచుకోవటం చేతకాదు.... అందుకే అమ్మనూ, చెల్లాయినీ, మా మామయ్య దగ్గరికి పంపించదల్చుకున్నాను.......వెళ్ళనంటోంది గానీ......ఆవిడకేం తెల్సు మా బాధలు?' ఇదీ జవాబు. ఇక మన రామం సంగతేమీ రాయలేదు.. నేనే రాయాలా? అర్థం గావటంలేదూ?" విశ్వనాధం గాఢంగా నిట్టూర్చాడు.

అప్పుడే వాకిట్లో అడుగెట్టిన రామం, తల్లిదండ్రులవేపు నిశితంగా చూస్తూ భుజంమీద నిద్రపోతున్న చెల్లెల్ని, మంచంమీద పడుకోబెట్టి, తమ్ముణ్ణి నడిపించుకుంటూ, పెరట్లోకి వెళ్ళిపోయాడు.

అనుకోకుండా పార్వతి భర్తవేపు చూచింది. విశ్వనాధం కూడా ఎందుకో ఆవిడవేపు చూచాడు. ఇద్దరి చూపులూ కలుసుకున్నాయి. ఇద్దరి హృదయాల్లోనూ చిక్కిరిబిక్కిరిగా, చిక్కుగా అల్లుకుని వున్న సమస్య ఒక్కటే! తెలివితేటలూ సహనమూ, సమయస్ఫూర్తీ, అన్నీ వున్న ఈ తమ బిడ్డల భవిష్యత్తేమిటి? లక్ష్మమ్మ అన్నట్లు, తాము అనవసరంగా పరోపకారం చేసారా? హృదయ దౌర్బల్యం అలా చేయించిందా? లేక ఈనాటి ఈ పరిస్థితికి బాధ్యులెవరు? ఏదేలా అయినా ఈ పిల్లల భవిష్యత్తును తామెలా నిర్ణయించి, మార్గం నిర్దేశించాలి? ఇవే ఆ నిముషంలో ఇద్దరి హృదయాల్లోనూ రేగిన ఆలోచనలు!

"మనుష్యులు కృతఘ్నులూ, స్వార్థపూరితులూ కావచ్చు......కానీ భావాలు కాదు......దీనికింత ఆలోచనేమిటి? మా పుట్టింటివారు నాకు పసుపు కుంకుమలకుగాను ఇచ్చిన ఆ రెండెకరాలేగదా మనల్నింతవరకూ పోషిస్తూంది. రామాన్ని వ్యవసాయంలోకి దింపుదాం! భగవంతుడు చల్లగా చూస్తే, అదే చాలు మనకు....ఏ చదువులూ, ఉద్యోగాలూ అక్కర్లేదు......" హఠాత్తుగా ఆవేశంగా అంది పార్వతి అదే నిర్ణయించేస్తూ.

విశ్వనాధం విస్మయంగా చూచాడామెవేపు

లాంతరువత్తి పెద్దదిగా ఉన్నందువల్ల కాబోలు మెల్లిగా గ్లాసు కొడిగడుతోంది. పొగ చూరి నల్లగా అవుతోంది......పార్వతి గబుక్కున లేచి వెళ్ళి వత్తి తగ్గించింది.

విశ్వనాధాని కేమిటో తెలికినట్లయ్యింది.

"పార్వతీ!"

భర్త కంఠస్వరంలోని ఆర్ద్రతకు ఉలికిపడింది పార్వతి.

"బహుశా ఈ పరిస్థితులన్నిటికీ కారణం చాలావరకూ నేనే! కదూ? నీకూ, నీ బిడ్డలకూ అన్యాయం చేసానని నన్ను ద్వేషిస్తున్నావు కదూ?"

భర్త కనుకొలకుల్లో నిలిచిన నీటి బిందువులు ఆమె హృదయాన్ని తొలిచి వేస్తున్నాయి.

"లేదు.....లేదు.....అలా ఎన్నటికీ అనుకో వద్దు......మీరు......మీరు ఈ దీపంలాంటివారు."

ఆశ్చర్యంగా చూచాడు విశ్వనాధం నమ్మలేనట్టు.

అతడి హృదయాన్ని గ్రహించి మళ్లీ అంది పార్వతి.

"అవును. నిజంగానే చెబుతున్నాను. వెలుగు ఇవ్వటమే దీపం స్వభావం. ఆ వెలుగు సాయంతో తమ తమ పనులు చేసుకుని, ఆ దీపాన్ని ఆర్పివేయటం మానవ నైజం! అందరికీ వెలుగునిచ్చే దీపం చుట్టూరా చీకటి ఉండటమూ సహజమే! అయితే ఆ నీడే దీపానికి తోడునీడ కూడా! తన చుట్టూ చీకటి మాత్రమే ఉందని దీపం వెలుగు ఇవ్వటం మానుకుంటుందా?"

విశ్వనాధం తప్త హృదయానికి పార్వతి మాటలు పన్నీటి జల్లులా తోచాయి. ★

1963లో 4,071,000 టన్నులూ, 1964 అక్టోబరు వరకు 4,346,000 టన్నులూ దిగుమతులను చేసికోవటం జరిగింది.

దేశంలో పండే గోధుమలతో పోల్చిచూసినపుడు దిగుమతి అయిన గోధుమల స్థాయి దాదాపు ఏభై శాతం ఉన్న దన్నమాట!

భారత దేశంలోని ఈ నాటి 'ఆహార విధానానికి' బాధ్యులైన పెద్దలకు పై దృష్టాంతంతో కను విప్పు కలగాలి. ఇందుకు ఆ పెద్దలంతా సిగ్గిల్లి అయినా బాధ పడటం లేదా? ఏమైనా, ధాన్యం పండించగల ఎకరాల సంఖ్య పెరగాలి. విదేశాల నుంచి దిగుమతి లవుతున్న 'గోధుమ'కు దానితో బాటే పెద్ద 'బిల్లు' ఒకటి వస్తుంది అంటే ఖర్చు చాలా అవుతున్నదన్నమాట. గోధుమలను తినే ప్రజల బాధ్యతను, ఖర్చును కూడా బియ్యపు అన్నం తినే వారు కూడా కొంత వరకు భరిస్తున్నారన్న మాట!

* * *

కేంద్ర స్థాయిలో జరిగే వ్యవసాయ కార్య క్రమం, కోపరేటివ్ అంశానికి చెందిన బులెటిన్లు, తత్సంబంధమైన విభాగాలన్నీ కేంద్రంలో ఒకే మంత్రి (స్టేట్ మంత్రి హోదా) ఆధీనంలోకి రావాలని, ఆహార శాఖ మాజీ కార్యదర్శి ఇటీవలనే ఒక నివేదికలో ప్రస్తావించినట్లు విశ్వసనీయంగా తెలుస్తున్నది. అంటే దీనితో, పూర్తిగా కాక పోయినా, కనీసం కొంతవరకయినా బాబా ఎస్. కె. డే గారి "విచిత్ర సామ్రాజ్యం" పటాపంచలు కావా అన్న మాట.

గుజరాత్, రాజస్థాన్ మొదలైన రాష్ట్రాల ముఖ్యమంత్రులు కూడా ఒకానొక సందర్భంలో గ్రామాల్లో, సహకార ఉద్యమం యొక్క ఆశయం సిద్ధించలేదని, అది ప్రత్యేకంగా ఎవరి కోసం ఉద్దే శించ బడిందో, వారు ఏ మాత్రం లాభం పొంద లేదని అన్నారు ఇలాంటి ప్రస్తావనలు మంత్రి ఎస్. కె. డేకో ఎంతటి చైతన్యాన్ని తీసుకురాగలవన్నదే ప్రశ్న. డెవలప్‌మెంట్ బ్లాకుల్లో జీపుకార్లను ఉపయోగించే విషయమై బాబా ఎస్. కె. డేకు లోక్ సభలో మద్దతు లభించిన సంగతి తెలిసిందే సాధారణమైన 'బ్లాక్' లలో ఉన్న జీపుకార్ల సంఖ్య 3411 అని ఆయనే ఒక సందర్భంలో వెల్లడి చేశారు. అసాధారణమైన 'బ్లాక్' లంటూ కొన్ని ఉన్నాయిగా! వాటిల్లో ఉన్న జీపుకార్ల సంఖ్య ఆయనకు తెలియదా? తెలిసీ చెప్పలేదా?

"తప్పు" ఏ మాత్రమూ తనది కాదని నిరూ పించుకోవటంలో బాబా ఎస్. కె. డే ప్రథముడు. వారి కథనం ప్రకారం ఒక్కమారు రాజకీయ వాదులు, మరోమారు ఉద్యోగుల మూలంగానే సహకారోద్యమం విఫలమై పోయింది. ఒక దశలో శ్రీ డే, కీర్తిశేషులు నెహ్రూను కలిసి అవీ, ఇవీ, చెప్పి, అలనాటి 'బ్లాక్'లనే ఈ నాటి గ్రామీణ సాంకేతికులుగా తయారు చేశాడు. శ్రీ డే సంర క్షణలోవున్న గ్రామీణరక్షణ దళాన్నిచూచి భయపడే కాబోలు, చైనా వాళ్ళు తిరిగి చూడకుండా పారి పోయారు.

ఆ మధ్య జరిగిన లోక్‌సభ సమావేశం (జనవరి)లో మాట్లాడుతూ, వ్యవసాయ ఉత్పత్తులకు

న్యూఢిల్లీ లేఖ

7 వ పేజీ తరువాయి

అత్యధిక ప్రాముఖ్యత నివ్వవలసిందని "ఇప్పుడే" తాము "విలేజి లెవల్ వర్కర్ల"కు చెప్పినట్లు శ్రీ డే అన్నారు.

ఇదే అంశాన్ని పూర్వం ఒకసారి "సంక్షేమ రాజ్యం" యొక్క 'పిత'గా పేరు పొందిన లార్డ్ బెవ రిడ్జ్ తన ప్రసిద్ధ గ్రంథం "ఎంప్లాయిమెంట ఇన్ సోషల్ సర్వీసు" లో ఇలా వ్రాశారు: "స్వతంత్ర మనుసం అన్నది ఒక అవసరం కావచ్చు. కాని, అది ఒక పెద్ద అంశం. కాని ఆ స్వతంత్రతతో పైనా మానవుడు కొంత ప్రయోజనకరమైనది సాధించ గలుగుతూనే, తాను అలా చేస్తున్నట్లు కూడా గ్రహించ గలగాలి." అంటూ కొంత వ్యాపకం కావా లనుకొంటే, అది కేవలం 'ఏదో వ్యాపకం' కోసం అయి ఉండ కూడదు అలాంటి వ్యాపకం అనేది కేవలం "గోతులు త్రవ్వి, మళ్ళీ పూడ్చి వేసినట్లు" అవుతుంది అందువల్ల ప్రయోజనం శూన్యం. ఉద్యోగ వ్యాపకాలు ఉపయోగకరంగాను, అభివృద్ధి కరంగాను ఉండాలి ఈ ఉద్యోగ వ్యాపకం అన్నది ఎంత వరకు అభివృద్ధికరంగా ఉన్నదో గమనించ

ప్రియుడు: ప్రియా, ప్రేమకు కండ్లు లేవంటారు గదా, మన మిద్దరము పెండ్లిచేసుకుందామా?

ప్రేయసి: మా నాన్నకు వున్నాయిగదా!

వెంకటేశ్వరన్ (అనంతపురం)

వలసిన బాధ్యత ప్రభుత్వానిది, ముఖ్యంగా ప్రణా ళికా సంఘానిది. అలాంటి పరిశీలన ముఖ్యంగా జాతి విస్తరణ కార్యక్రమాలలో బాగా ఉపకరిస్తున్నది.

పార్లమెంటు సెంట్రల్ హాలులో మాజీ ప్రధాని శ్రీ నెహ్రూ ఆ ప్రారంభోత్సవం చేసినది లగా యితు, అధికోత్పత్తి సాధనకు, వ్యవసాయోత్ప త్తుల పెంపుదల కోసమూ ఎన్నెన్నో ఉపసంఘాల నియామకం జరిగి పోయింది వీటి ఫలితాలు ఏ మాత్రమూ సంతోషించ దగ్గవిగా లేవు

శ్రీ శంకర్ సమర్పించిన వేదికలోని అంశాల దృష్ట్యా నైనా, ఈ సందర్భంలో, మరో మారు పునః పరిశీలనం అవసరమని అనిపిస్తోంది నేటి ఆర్థిక అస్తవ్యస్తపు పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని అయినా, అలాంటి పరిశోధనలు జరపటం అవసరం. కమ్యూనిటీ డెవలప్‌మెంటు శాఖలోని ఉద్యోగం మూలంగా ఎంత అభివృద్ధి సాధించటం జరిగిందో అందరికీ తెలియాలి అంతే గాకుండా, ఈ నాటి సమాజం ఇంత 'అవకతవకల'తో నిండి ఉండ టానికి 'కమ్యూనిటీ డెవలప్‌మెంటు' తోడ్పాటు కూడా ఎంత ఉన్నదో తెలిసికోదగ్గ అంశం

శ్రీ శంకర్ నివేదికకు కూడా ఎలాంటి పరి ణామాలు సంభవిస్తాయో ఎదురు చూడవలసి ఉన్నది. కాంగ్రెసు పార్టీ ఎన్నికలలో ఘనవిజయాన్ని సాం ధించేందుకు అనువుగా లేని ఈ నివేదికా 'బుట్టదాఖలా' అవుతుందో, లేక, ప్రజాస్వామిక స్వాముల మెద డులో కొంచెమైనా పని చేస్తుందో?

* * *

దక్షిణ ఆఫ్రికా, చైనాల మధ్య జరుగుతూన్న వాణిజ్యానికి సంబంధించిన ఆరోపణ లెన్నో ఇటీవల వినవస్తున్నాయి. పత్రికల్లో కూడా పెద్దపెద్ద అక్షరాల్లోనే అచ్చయాయి ఈ వార్తలన్నీ, వాస్త వాల మీదనే ఆధారపడి ఉన్నట్లు కూడా వెల్లడవు తున్నది. చైనా వారు చెప్పే అధికారం వర్తమానం ప్రకారం చైనా మూడు మిలియన్ పౌన్ల విలువ చేసే వస్తువులను దిగుమతి చేసికొని, ఏడు లక్షల విలువ చేసే వస్తువులను ఎగుమతి చేసిందట. చైనా, ప్రేలుడు పదార్థాలను దక్షిణాఫ్రికాకు అందజేస్తూనే ఉన్నట్లు, ఉభయ దేశాల మధ్య వాణిజ్యం కొనసాగుతూనే ఉన్నట్లు ఐక్యరాజ్యసమితి నివేదిక ప్రకారం తెలుస్తున్నది.

దక్షిణాఫ్రికా నుంచి చైనా దిగుమతి చేసి కొం టున్నదినుసులలో చాలా భాగంలో తెల్ల, పసుపుపచ్చ మొక్కజొన్న 1964లో దక్షిణాఫ్రికాలో మొక్క జొన్న పంట చాలా తక్కువ. అందువల్ల ఎగుమతులు కూడా ప్రోత్సాహకరంగా లేవట. ఉభయ దేశాల మధ్య నున్న పరస్పర ఆరోపణలకు ఇదే కారణం.

* * *

కేంద్రస్థాయి బొగ్గు రవాణా విషయమై ఎన్నో వ్యయ ప్రయాసలతో జరుపబడిన పరిశీలనా నికి విలువ లేకుండా పోయింది. అందుకు కారణం, బొగ్గుకు కాని రవాణాకుగాని తగినంత 'డిమాండు' లేక పోవటంనని కొన్ని పత్రికల వ్యాఖ్య ఇదంతా నిజమే అయితే కేంద్రస్థాయిలోఉండేవారు ప్రణాళికా వేత్తలో, లేకఅవివేకులో వేరే చెప్పనవసరం లేదు.

రవాణా విషయ పరిస్థితి సరిగ్గా రెండేళ్ల నాటిది. తత్ఫలితంగానే ఆ నాడు సిమెంటు కొరత ఏర్పడింది. (ఈ నాటి సిమెంటు కొరతకు కారణం అదికాదని, ఢిల్లీ నుంచిసీరు విసపునీరు కావటం ఎంత సహ జమో, సిమెంటు దొరక్క పోవటమూ అంతే సహజమని ప్రభుత్వం వ్యాఖ్య)

రైల్వే రవాణాలో సరిగ్గా నాలుగేళ్ల క్రితం ఏర్పడిన సంగకొడితనం ఫలితంగా ప్రణాళికా పెద్దలు రైల్వే వేగన్ల ఉత్పత్తి తగ్గించాలని తీర్మా నించారు తీరా, రవాణా ఆవశ్యకత పెరిగేసరికి రైల్వే వాగన్ల కొరతయ్యాయి

ఇదీ మన ప్రణాళికల తీరు తెన్నులు! ఈ లోపాలకు బాధ్యు లైనవారికే ఆ బాధ్యతలు నేడూ, మున్ముందూ కూడా కొనసాగటం అవాంఛనీయం.

—శ్రీ కృష్ణ★

1—1—65

ప్రయత్నించలేదు ఇక కొన్ని షిప్పులను కొంగ్రెసు పెట్టింలో పోల్చటం మాటపోగాని ప్రాతపోగాని, కన్ని అబద్ధం కొన్ని షాపులను మూసి, అందులో కనబడ్డ బొమ్మెంకలను మ్యూష్మికావాపాషణలను గమనించి అనహ్యించుకొన్నవాట వాస్తవమే కాని వీటికి క్ష్రుకర్మాగ్రహంకా పోలికే లేదు అందులో అద్దాలూ ఉండవు మురాపన మూర్ఖది వరిన శాలా ఉండవు అటువంటప్పుడు సెలూన్లతో పోల్చి సెలూన్లను నేనెందుకు వింటిస్తాను!

కొందరికి తెలియదేమో కాని చక్కగా అలంకరింపబడిన రికార్డుషాపుల ఫోటోలతోబాటు, దుర్గంధభూయిష్టమైన, నానావిధ కీటకాల సంకులమైన, దుర్భరమైన షాపుల ఫోటోలు కూడ నాదగ్గర ఉన్నవి నిజం వ్రాస్తే గ్రామఫోను కంపెనీవారు ఎన్నేమి చేయలేరు ఇరాతు రికార్డు అను తిట్టి వ్రాస్తే ఏం చేయగలిగారు కనుక? తిన్నానకుండా తేలు కుట్టిన దొంగల్లాగా వూరుకున్నారు అటువంటి రికార్డుల తయారీని అప్పుకున్నారు అదీకాక వారికి ఏ కూళానాడేవీ లేనేలేవు వారు ఉచితంగా నాకు ఏవిధమైన రికార్డులూ సరసరా చేయటంలేదు నేను వాళకు ఉచితంగా ఏమీ చేసిపెట్టడంలేదు వాళ్లకు ఉపయుక్తమని తోస్తే వాళ్లు సహకరిస్తారు నాకు అవసరమనిపిస్తే నేను సహకరిస్తాను ఇవి కేవలం వ్యాపార దక్షతకూ, స్వార్థానికీ ప్రాముఖ్యత నిచ్చే ఇరువురు పుచ్చుకోవటాలు తప్ప పరస్పరోద్ధరణ ఏమాత్రం కాదు

నేను ఎవరి గురించి దేన్ని గురించి వ్రాసినప్పుడు కూడా నా బాధ్యతలను మరచి వ్రాయను వీలయినంతవరకు పొరపాట్లు జరగకుండా ప్రయత్నిస్తాను అయినా జరిగితే క్షమాపణ చెప్పుకోటానికి ఏమాత్రం వెనుకాడను అంతేకాని అకారణంగా ఒకరినిగాని ఒక సంస్థనుగాని నిందించవలసిన అవసరం నాకేమిటి? అందులో రికార్డులు అమ్మేవారూ, కొనేవారూ నా కత్యంతాప్త మిత్రులు స్నేహితులు!

పోర్నలీ హిల్స్!

పద్మశ్రీ వారి 'ప్రేమించి చూడు' షూటింగ్ జరుగుతున్నాదంటే పాదనపల్లి నుంచి పోర్నలీ హిల్స్‌కి వెళ్లాను కొండపైకి వెళ్లే దారిలోనే షూటింగ్ జరుగుతోంది అందాల చేతులు కందేను అని వెనుక శ్రీనివాస్ పాట వినిపిస్తోంది నృత్య దర్శకుడు తంగప్ప చేసి చూపిస్తున్నాడు కెమేరామేన్ ఆ కదలికను ఓ కె చేయగానే హీరో నాగేశ్వరరావు అవే కదలికలు ఎదవోరేళ్ల క్షుద్ర డిలా చేస్తున్నాడు ప్రక్కన రాజశ్రీ, కాంచన వాళ్లేమీ చేయకపోయినా పాయంత్రానికి వాడి వత్తుల్లా తయారయ్యారు ఉదయంనుంచి కుప్పిగంతులు వేస్తున్న నాగేశ్వరరావు మాత్రం నలగలేదు నాటకరంగంపై దేవదేవి వేసిన బలవో పొలంలో రోజుకి పన్నెండు గంటలు పనిచేసిన ఫలమో తెలియదు మరునటిరోజు జగ్గయ్య మునుపటి వేషంతో ప్రేమించి చూడు ఎల్లా పోడగా కాంచన అడగా తీశారు చూసినవాళ్లు అంతసేపు అందాలు చేసేవారికి మృడియో లేడి తేమకతా

నరాగమాల

12 వ పేజీ తరువాయి

అవి నేరదా! తెలుసుకునేవాళ్లకి అప్పుడప్పుడు బాదరబందీతో వినుకు, ఇవి కొట్‌కోట్ షూటింగ్ అంటే.

తిరుపతి!

వచ్చేటప్పుడు తిరుపతి మీదుగా వచ్చాను. అక్కడ ఒక మిత్రుని నటికి వెళ్లటం అక్కడ

[illegible] ఉండగా తొయ్యాధ పదుమ' అనే పాటకు పేరు నాటి పద్ధతిలో అభినయం చేయటం మాకొత్త. అశ్లీలత అనే మాటకు అభినయంలో అర్థం తెలిసిందప్పుడే ఆ కనిగా మాటలాడటం, కొంత పంటితో పెదవులు కొరుక్కొంటూ పూరించటం అంతా ఆదోలా ఉంది. ఇంతకూ అశ్లీల మేమిటంటే ఆ ఐదాకింత పేరుపొందిన భావనలు తెలుగుభాషలో ప్రవేశం, ప్రబంధాలతో పరిచయం వ్యాకరణం అంటే భయం కలవాడు, ఇదీ కలికలం అంటే విజయమే మరి! ★

రంగావలోకనం

ఆమధ్య స్నేహితులతో మాట్లాడుతూ 'సతి రాత్రి' అనే తమిళ చిత్రం గురించి ప్రసక్తి రాగా సావిత్రి కూడా బాగా నటించిందని చెప్పుకుంటున్నారని అన్నాను అక్కడ ఉన్న సావిత్రి అభిమానులలో ఒక భీకరుడు లేచి మీద పడి నన్ను కొట్టబోయినంత పనిచేసి మరుడా ఏమి నీ దురహంకారము! సావిత్రి కూడ బాగ నటించే నన్న నీకు సంబోధనకు ముందు 'గా' తగిలించ వలయు సుమీ'' అని బొంగురు కంఠంతో పెడ బొబ్బలు పెట్టసాగాడు

సినిమా డైలాగు పరిభాషలో చెప్పాలంటే 'సన్నహర్ధం' (మంచి మనసుకు మంచి రోజుల్లో రాజసులోచన అన్నట్లు) నేనుకున్నా దతడు సావిత్రి నటనా వైదుష్యాన్ని కించపరచ ప్రయత్నించానని ఘోరమైన భ్రమాదంలో పడ్డాడు అంతటి నటిని పాటి లేనబుల్లో వేటిని అంతటి మాటన్నానని సహజంగానే బాధపడాడు

తడదా మరి! సకారణాభిమానాన్ని చూపుతున్న వ్యక్తులపై అకారణంగా నిందవేస్తే ఇంతటి తమాషా ఏమిటంటే నా ఉద్దేశం అది కానేకాదు. సావిత్రి మహానటి అని చెప్పడం సూర్యుడు తూర్పున ఉదయిస్తాడని వక్కాణించటంలాంటి ప్రయోజనకారి అని నా ఉద్దేశం మొట్టమొదటి 'పాతాళభైరవి' ఎరికేస్తే 'పెళ్లిచేసి చూడు' మొదలు మొన్నటి చక్రవర్తి దాకా ప్రతి చిత్రంలోనూ ప్రత్యేకత చూపిస్తూ సహజత్వాన్ని పాత్రపోషణలో నిరూపిస్తూ నటించిన వ్యక్తి సావిత్రి అని నా భావన నటించిన అన్ని చిత్రాలలో ఈ ప్రత్యేకత నిలుపుకున్నవారు భారతదేశ చిత్రసీమలో లేరనే నా విశ్వాసం

అయితే సావిత్రి కూడా బాగ నటించింది అని ఎందుకు చెప్పుకున్నాను? సావిత్రి ప్రతి చిత్రంలోను ప్రతిభావంతంగా నటిస్తుంది కాబట్టి, ప్రతి పాత్రకు ఒక ప్రత్యేకతతో ప్రాణప్రతిష్ఠ



"ప్రేమించి చూడు" చిత్రంలో రాజశ్రీ, నాగేశ్వరరావు, కాంచన.



"తేనెమనసులు"లో రామ్మోహన్. ఫొటో: షోలాకుమార్ (రాజమహల్)

రంగావలోకనం

తుంది కాబట్టి, ఎంత చక్కగా నటించినా ఆమె గురించి విశేషించి చెప్పుకోనరు. "ఎల్లం కాహా సావిత్రి యాక్షన్ చేయకపోతే మరెవరు చేస్తారేంటి!" అనే హేళన టెక్కుటు వాడినుంచి "షి ఈజ్ ఏన్ ఎక్సెప్షనల్ ఆర్టిస్ట్" అనే కాంప్లిమెంటుదాకా నా మనోగత భావాన్ని వ్యక్తపరచే వారే, ఎప్పుడూ బాగా నటించేవారి గురించి ఎన్నిమార్లని చెప్పుకుంటాం! అలా చెప్పుకోవటానికి మళ్లీ 'చివరకు మిగిలేది' 'మూగమనసులు' రావాలి.

సావిత్రిని సెట్ పై చూసే అవకాశం నాకు కొద్దిమార్లే లభించింది. అది 'రక్తసంబంధం' సెట్టు. చివరి విషాద సన్నివేశం షూట్ చేస్తున్నారు. హృదయాన్ని కదిలించే సంభాషణలు రాళ్లనైనా కరిగించే విధాన సావిత్రి చెపుతున్నది. షాట్ ఓ కె వెంటనే మళ్లీ సావిత్రి పాత్రను మరచి సరదాగా అందరితో మాట్లాడుతున్నది.

తరువాత షాట్ సిద్ధం చేశారు. ఇది క్లోజప్ వెంటనే, పది క్షణాలైనా కాలేదు. కావలసిన భావాలు క్షణానికో పది మారుస్తున్న ముఖాన నటించి, విషాదానికి ఇదే మార్గమని ఒప్పించి డైరెక్టరుచేత షాట్ మొదటి టేక్‌తోనే ఓ కె. అనిపించి మళ్లీ అక్కడ ఉన్నవారితో సాధారణ సంభాషణ మొదలు పెట్టింది సావిత్రి ఇలా క్షణాలలో 'మూడ్' మార్చటాన్ని చూసి విభ్రాంతున్నయ్యాను.

గుమ్మడి ఈ పద్ధతికి పూర్తిగా వ్యతిరేకం. బరువైన సన్నివేశం ఏదైనా ఉన్నదంటే సెట్ మీద చాలా ముభావంగా ఉండటం ఒకటి రెండు మార్లు గమనించాను. పలకరించినా కూడ పరధ్యానంగా 'ఊ' అని పూరుకోవటంతో తొందరపడి ఉపేక్షించారని అపార్థం చేసుకోవటానికి కూడా తావుంటుంది మామూలు పని జరిగే సెట్‌మీదకు వెళ్లి మళ్లీ గుమ్మడికి సహజమైన పలకరింపు, ఆప్యాయత చవి చూస్తేగాని నిజ పద్ధమే అన్నది తెలియదు. నిజానికి రెండు అంచులు ఉన్నట్టే నటనలో పరిపూర్ణతకూ రెండు రంగులుంటవని పరస్పర విరుద్ధమైన సావిత్రి గుమ్మడుల ప్రవర్తనలో గ్రహించవచ్చు.

ఈ సంగతి గ్రహించే నేను గుమ్మడి పని చేస్తున్న సెట్‌మీదకు వెళ్లబోయేముందు ఆనాటి సన్నివేశం ఎటువంటిదో తెలుసుకొని వెళ్తాను. సన్నివేశం సాధారణమైనప్పుడు సహజ సంభాషణకు, మర్యాదా మన్ననకు ఎటువంటి ఆటంకం ఉండదు. అసలు గుమ్మడితో నాకు పరిచయం చాలా విచిత్రంగా జరిగింది. ఆలోచిస్తుంటే అది సినిమాలో ఒక సన్నివేశంగా, నాయకీ నాయకుల ప్రథమ సమాగమ సమయంలో యెందుకు ఉపయోగించకూడదూ అనిపిస్తుంది.

కలకత్తా మెయిలో ప్రయాణం ఎప్పటిలాగానే పై బెర్త్‌లో పడుకున్నాను తెల్లవారింది విజయవాడ, నాకు మెలకువ రెండూ ఒకేసారి వచ్చాయి. పైనుంచి దిగి వినన్నరాత్రి నాతో మాట్లాడిన ఆసామీ క్రింద సీట్లో ఉంటాడని వెంటనే గుడ్ మార్నింగ్ అన్నాను. అతనిస్థానే గుమ్మడి ప్రత్యక్షం ఎవరా ఇతను ఇంత పరిచయమున్నవాలా సుప్రభాతం సమర్పిస్తున్నాడనే కించిదాశ్చర్యముతో! వెంటనే నేను తమాయించుకొని ఈ పొరపాటుకి కారణం చెప్పి నన్ను నేను పరిచయం చేసుకున్నాననుకోండి. అది వేరే సంగతి. అంతకుముందు కేవలం నటునిగా గౌరవించే వ్యక్తిని వ్యక్తిగతంగా కూడ గౌరవించ మొదలుపెట్టాను. అప్పటినుంచీ అతని స్నేహశీలతను, వేసే వేషాల గురించి అప్పుడప్పుడు ముఖాముఖి, తారాతారీ (టెలిఫోన్ ద్వారా) ప్రణయకోప తాకీ తాకీ మాట్లాడుకున్నా, అనతి దినాల్లోనే వచ్చాను. సమయం, వచ్చినప్పుడు ఆ ప్రణయ శేఖర వైనం బయట పెడతాను.

గుమ్మడి—జి వరలక్ష్మి ఒక సన్నివేశంలో కలిసి నటిస్తే నా కెంతో సరదా! ఒకరినిమించి ఒకరు నటించటానికి విశ్వ ప్రయత్నాలు చేస్తా ■



"ప్రేమించి చూడు" లో కాంచన, జగ్గయ్య

కాదేరి శ్రీత శృత్యాలత్రతో కురెవారి నటన చవుతూ చూసే హావభావ విశేషించే నా కొక అవివైన పిచ్చి ఆకర్షణ. నాగేశ్వరరావికి విశ్వేష్మమైన విరిచే పాములా, వడబోయే పిడుగుకోసం స్తబ్ధుగా ఎదురుచూసే నెమలిలా అలా ఉండిపోతాను. 'భీష్మ'లో కుంతీ కర్ణులుగా, 'వదండి ముందుకు'లో రాజకీయ ప్రతికక్షులుగా, 'అనురాగం'లో గరావు రాగుల్త్తైన భార్యా భర్తలుగా వారు చూపిన నటన వర్ణనాతీతం. రేపు విడుదల కాబోయే 'సుమంగళి' లోను ఉన్నది ఈ జోడితో. కాని నే నెంతో ఆసక్తితో ఎదురు చూస్తున్నది 'అంతస్తు'లలో వీరి నటన. ఈ చిత్రంలోనూ వారి సంబంధం భార్యా భర్తలదే. ఈ చిత్రంలో వీరి పాత్ర పోష ణపై నా కెంతో నమ్మకం ఉండటానికి కారణాలు రెండు. ఒకటి నాగేశ్వరరావు, భానుమతి, జగ్గయ్య కృష్ణకుమారి తారాగణంలో ఉండగా ఆ ప్రాతలతో సరితూగటానికి ఈ నలుగురి పాత్రలు కూడా సక్రమంగా రూపొందించబడి ఉంటాయి. కేవలం పాత్రల పరిపూర్ణతతోనే సంతృప్తి పడకుండా పాత్ర పోషణలో కూడా పరిపూర్ణతను చూపిస్తే గాని వదలని దర్శకుడు ('వదండి ముందుకు'లో ఈ జంట రాణింపుకు కొంత కారణమైన వి. మధుసూదనరావు) వీరి వెంటనుండటం రెండు. కాని 'అంతస్తులు' చిత్రం పూర్తయేసరికి ఉగాది వచ్చిపించవచ్చునేమో!

పైన ఒక మాట అన్నాను. పాత్ర పోష ణలో పరిపూర్ణత చూపిస్తేగాని వదలని దర్శకు డని. ఈ మాటతో కొందరికి కోపం వచ్చి ఉండ వచ్చు. గుమ్మడి, జి. వరలక్ష్మి వంటి వారికి నటనలో పరిపూర్ణత నేర్పటానికి ఒక దర్శకుడా అని వారు హేళన చేయవచ్చు కూడాను. వీరందరూ సినిమా గురించి ఎక్కువ తెలియని వాళ్లే అయి ఉంటారు. ఇప్పుడేదైనా ఒక ఖండిక నిచ్చి దాన్ని ఏక పాత్రాభినయంగా చేయమంటే నిజానికి గుమ్మడి వరలక్ష్మివంటి నటీ నటులకు దర్శ కుడు అవసరంలేదు. నిర్మాత అవసరంలేదు. ఆ కాగితాలు చేతిలో ఉంచుకొనే, రంగస్థలంపైకి వెళ్ళి నిర్దుష్టంగా పాత్ర పోషణ, పటిష్టమైన వాచికంతో సహా చేయగలరు. కాని ఇది ఖండిక. తక్కిన కథకు ఇతర పాత్రలకు యేమాత్రం సంబంధం లేనిది. సినిమా అలా కాదు గదా. ప్రకృతి శోభను చూసి ఒక తైలవర్ణ చిత్రాన్ని వూహించు కోండి. కనీసం పది ఆకువచ్చ రంగులైనా అందులో పడిపి ఉంటాయి. వాటిల్లో సహ జత్వానికి దగ్గరగా ఉండేందుకు స్వల్పమైన తేడాలు ఎన్నో ఉంటాయి. ఆ తేడాలు లేకపోతే మబ్బు పట్టిననాటి సముద్రం, పచ్చగడ్డి, కొబ్బరి ఆకులూ, ప్రక్కనున్న మామిడితోపూ, చెట్టు మీదనున్న చిలకమ్మ రెక్కా, పిడుగు పిండులను పెద్ద భేరి వేయలేదేమని ప్రశ్నిస్తున్న నెమలిరాజు పురి ఇవన్నీ ఒకే మాదిరిగా ఉంటాయి. చూసే కంటికి తేవగింపు కలుగకమానదు. సక్రమమైన విస్త్రృతిలో రంగులు కలపటానికి వాటిల్లో స్వల్ప మైన తేడాలు నిర్ధారించటానికి ఒక చిత్రకారుడు ఉండాలి. ఇతనికి రంగులువేసే పద్ధతి తెలియ నక్కరలేదు. ఉన్నవాటిని సక్రమంగా వినియోగిం చటం తెలిస్తే చాలు. దర్శకుడూ ఇంతే. చిత్ర మంతా అతని వూహలో ఉంటుంది. ఎవరు ఎక్కడ ఎలా చేయాలో, ఎవరిచేత ఎలా చేయిం చాలో అతని మనసులో ఉంటుంది. అతడు దారి చూపించాలి. నటీనటులు తమకున్న శక్తి సామ ర్థ్యంతో ఆ బాటనే పయనించాలి. అన్ని రంగు లతో, హంగులతో ఒక చిత్రం తయారవ్వాలంటే ఇంత తతంగం ఉంటుంది మరి.

ఇంకోమాట. దర్శకుడు ప్రతిభావంతుడైతే నటీ నటులతో అవసరం లేకుండా చిత్రం తీయ గలడేమోకాని, ఎంతటి మహా నటులైనా దర్శ కత్వపు భారాన్ని మోసేవాడొకడు లేకుండా చిత్రం పూర్తి చేయలేరు. మణిదీప్తులను స్వంతం చేసు కొన్న రంగులైతే మాత్రం తమకు తామే తైల వర్ణ చిత్రంగా రూపొందగలవా?

వి. ఏ. కె. రంగారావు ★

సినిమా వార్తలు

ప్రేమించి చూడు

పద్మశ్రీ వారి యూనిట్ అంతా గత నవంబరు 25 న బయలుదేరి అప్పటోర్పుకి వెళ్లారు. వారు "ప్రేమించి చూడు" చిత్రం నిర్మిం చుతున్న విషయం పాఠకులకు విదితమే!

నవంబరు 26 నుంచి డిశంబరు 3 వ తేదీ వరకు హార్స్లిహిల్స్పై షూటింగు జరిపి వచ్చారు. చిత్తూరుజిల్లాలోని మదనపల్లి సమీపంలో ఉన్నవి —హార్స్లీ హిల్స్. అందమైన దృశ్యాలెన్నో ఇక్కడ ఉన్నవి. ప్రకృతి సౌందర్యం కన్నులకు కట్టి నట్లుగా నిండుగా, పండుగలా ఉంటుంది.

"అందాల చేతులు కందేను పాపం
ఎందుకు య్యా బిడియ . . ."

—అందమైన యిద్దరు అమ్మాయిలను,అంతే కన్న అందమైన ఓ అబ్బాయి అల్లరిపెడుతూ, ప్రేక్షకులను హాస్యసల్లరిలో ముంచెత్తుతూ పోతే



"అందీ అందని ప్రేమ"లో సావిత్రి.


నేడే చూడండి!
ప్రతి ఆంధ్రుడూ
గర్వించవలసిన చిత్రం
రిపబ్లిక్
ప్రొడక్షన్స్
బొబ్బిలి
యుద్ధం
నవయుగ
నిర్మాత. దర్శకుడు.
సీతారామ్
VIJAYA PUBLICITIES



మధుపిక్చర్స్ "ప్రొడక్షన్ నెం 2"లో
కాంతారావు, కృష్ణకుమారి

పాట యిది తెరవెనుక పాడినది పి బి శ్రీనివాస్ తెరమీద పాడునది, నాగేశ్వరరావు (అబ్బాయి) అల్లరిపాలైన అమ్మాయిలు రాజశ్రీ, కాంచన

"ప్రేమించి చూడు పిల్లా
పెళ్లాడుదాము పిల్లా"

— ప్రేమించిన పడచును పెళ్లి కొట్టించి మనను తెలుసుకోవాలని, వేషం మార్చుకువచ్చిన పడుచు వాడు పాడే పాట తెరవెనుక పాడినది ఘంటసాల తెరమీద పాడునది జగ్గయ్య అతడిని ప్రేమించిన పడుచు కాంచన

పై రెండు గీతాలలో మొదటిది ఆరుద్ర, రెండవది ఆత్రేయ వ్రాశారు వారి అందమైన పాటలకు చందమైన బాణీలు కూర్చినది సంగీత దర్శకుడు వేణు. ఆ అందచందాలకు చందనం పూసింది నృత్య దర్శకుడు తంగప్పన్ టీ టూ రూపురేఖలను, వారి నాట్య విలాసాలనూ, వాటితో పాటు కొన్ని ప్రకృతిదృశ్యాలనూ కలిపి మనోహరంగా చిత్రీకరించినది ఛాయాగ్రాహకుడు పి ఎల్ రాయ్ ఈ పాటల చిత్రీకరణతోపాటు చలం, గిరిజ, రేలంగిలతో కొన్ని హాస్యరస సన్నివేశాలు కూడ చిత్రీకరించారు హాస్యప్రియులు దర్శకులు పి పుల్లయ్య

"రమణీయమైన సుందర ప్రకృతి దృశ్యాలు హార్సిలీ హిల్స్‌పై ఉన్నాయి ఆ అద్భుత సౌందర్యం ప్రేక్షకహృదయాలలో ముద్ర వేసుకునే విధంగా తీయాలనుకున్నాము ఆ ప్రయత్నంలో సఫలీకృతులం అయ్యాము కూడా వరుణదేవుడు కరుణించా డనుకుంటాను, షూటింగ్ కు ఏవిధమైన అభ్యంతరమూ కలుగలేదు వెదర్ అదీ సరిగ్గా ఉండి, సవ్యంగా పని జరిగింది షూటింగు చూసేందుకు రోజూ అయిదారువేల మంది జనం వచ్చేవారు అంతమంది వస్తారని ఎక్స్‌పెక్ట్ చెయ్యలేదు" అన్నారు నిర్మాత శ్రీ వి వెంకటేశ్వర్లు నవ్వుతూ

రెండవ షెడ్యూలు డిశంబరు 25 నుంచి ప్రారంభం అవుతుంది కోయంబత్తూరుకు చేరువలో ఉన్న అలియార్ డామ్ వద్ద ఈ సారి షూటింగ్ జరుపుతారు ఈ చిత్రంలో అక్కినేని నాగేశ్వరరావు ధరించే పాత్ర కొత్త తరహాలో, తమాషాగా ఉంటుందని అనుకుంటున్నారు

జానపద చిత్రాలు

ఈ మధ్యకాలంలో నిర్మాతల దృష్టి జానపద రకంటు చిత్రాలపైకి మళ్ళుతున్నది, వాటిపై మోజు కనబరుస్తున్నారు. ఆర్థికంగా కూడా— ఆ చిత్రాలు లాభంచేసిపెట్టేట్టు కనిపిస్తున్నవి అందుకనే అంతా ఆటుమొగ్గుతున్నారు పేరు పొందిన ఐదారుగురు నిర్మాతలు జానపదాలు నిర్మించే పన్నాహాల్లో ఉన్నారు. అవింకా ఆరంభదశలోనే ఉన్నవి ప్రస్తుతం కథల మీద చర్చలు జరుపుతున్నారు ఆ చిత్రాల నిర్మాణం జనవరి మాసంనుంచి ఆరంభించగలరని తెలుస్తున్నది.

ముగ్గురమ్మాయిలూ - మూడు హత్యలూ

విజయరాణి ఫిలింస్‌వారు "ముగ్గురమ్మాయిలూ— మూడు హత్యలూ" చిత్రం తయారు చేస్తున్నారు సావిత్రి, రాజసులోచన, రాగిణి, ఎం జి రామచంద్రన్, నాగేష్, నంబియార్, మొదలైనవారు నటించారు ఈ చిత్రానికి మాటలు మహారథి, పాటలు ఆరుద్ర వ్రాశారు సంగీతం : కె వి. మహాదేవన్, సావిత్రి, దర్శకత్వం : యోగానంద్, నిర్మాత : బి. ఎం కృష్ణంరాజు

జయభేరి పిక్చర్స్

కులదేవతకు ఎదురుగావెలిసి ఉన్నది కిన్నెరి గుహ అంతా చీకటిగా ఉన్నది ఆశ్చర్యంగా కిన్నెరవైపు చూశాడు ప్రతాప్ కారణం అతనికి స్ఫురించలేదు.

"మొక్కుకో! నా ఈ తల్లినితల్లికి దండం పెడితే వచ్చిన కష్టాలన్నీ పోతాయి" అంది కిన్నెర — అతడిని వలచిన చెలి

"నీ చెలిమిచేయగానే వచ్చిన కష్టాలన్నీ మర్చి పోయాను" అని దేవతముందు మోకరిల్లాడు "ఈ గుహ ఇంత చీకటిగా ఉందేం ? నీ దేవత మోము చిన్నబోయుందేం" అన్నాడు తల ఎత్తి



శీతాకాలానికి అనువైన ఉన్నికోట్లు పశ్చిమ జర్మనీలో పలు రకాలలో తయారుచేస్తారు. అందులో రెండు రకాలను ధరించిన సుందరీమణులను ఈ ఫొటోలో చూడవచ్చు.

సినిమా వార్తలు



"విజయసింహ" లో ఎస్. వరలక్ష్మి.

"కిన్నెరవదనంలో కాంతి తగ్గింది. విషాదం అలుముకున్నది. గొంతులో మార్పు వచ్చింది 'మా తల్లి ముసుపు వేయి సూర్యులకన్న ఎక్కువ ధగధగలాడేది. ఎవడో దొంగ అమ్మ సొసటికన్ను లంకించుకుపోయాడు. నాటినుంచి ఈ గుహలోనే కాదు, మా గుండెల్లో, గూడెంలో అంతా చీకటే ... ఆ మణికోసం మావాళ్ళు గాలిస్తున్నారు."

ప్రతాప్ మెదడులో ఏదో చటుక్కున మెరిసినట్లు అయింది. "అలాగా, బోధపడింది" అన్నాడు పైకి లేస్తూ.

— ఈ సన్నివేశం జయభేరి పిక్చర్స్‌వారి తొలి చిత్రంలోనిది. ప్రతాప్‌గా కాంతారావు, కిన్నెరగా, రాజసులోచన నటించారు. బాలయ్య, సత్యనారాయణ, బాలకృష్ణ, రాజ్ బాబు, కూడా తారాగణంలో ఉన్నారు. ఈచిత్రానికి మాటలూ, పాటలూ ఆరుద్ర వ్రాశారు. సంగీతం : పెండ్యాల, కళ : వాలి, కెమెరా డి.సి. దత్ దర్శకత్వం : పి.యస్. రావు, నిర్మాతలు: టి. రంగారావు, టి. త్రివిక్రమరావు.

"ఉయ్యాల-జంపాల"

అనుపమ ఫిల్మ్స్‌వారి "ఉయ్యాల— జంపాల" చిత్ర నిర్మాణం పూర్తి అయింది. జగ్గయ్య, చలం, ప్రభాకరరెడ్డి, గుమ్మడి, రమణారెడ్డి, వదలివాడ కుటుంబరావు, కృష్ణకుమారి, వాసంతి, మీనాకుమారి, సూర్యకాంతం మొదలైనవారు నటించారు. కథ, సంభాషణలు : పినిసెట్టి వ్రాశారు. సంగీతం : పెండ్యాల నాగేశ్వరరావు, కళ: తోట, నిర్మాత, దర్శకుడు : తిలక్, ఛాయాగ్రాహకుడు : వి. వి. ఆర్. చౌదరి ఈ చిత్రంలో చక్కని పనితనం కనపరచారని తెలుస్తున్నది. జనవరిలో ఈ చిత్రం విడుదల చేయాలని అనుకుంటున్నారు.

* * *

ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్‌వారి కొత్త సాంఘిక చిత్రం జనవరి నెలనుంచి సెట్స్‌పైకి వెళ్ళనున్నది. ప్రఖ్యాత కథా రచయిత్రి యద్దనపూడి సులోచనారాణి వ్రాసిన ఒక అముద్రిత కథ ఆధారంగా నిర్మింపబడే ఈ చిత్రంలో నాగేశ్వరరావు, జగ్గయ్య, సావిత్రి, జయంలిత ముఖ్య భూమికలు పోషించుతారు. మిగిలిన పాత్రధారులను ఇంకా ఎన్నుకోనలేదు. సంగీతం: టి. చలపతిరావు, దర్శకత్వం: కె. ప్రత్యగాత్మ నిర్వహించుతారు. దీని తదుపరి చిత్రానికి తమ సంస్థలో చాలాకాలంగా సహాయ దర్శకుడిగా ఉంటున్న యువకుడు తాతినేని రామారావు దర్శకత్వం వహించగలరని నిర్మాత శ్రీ ఏ. వి. సుబ్బారావు తెలియజేశారు.

ప్రస్తుతం ఆయన తమ రజతోత్సవ తెలుగు "ఇల్లరికం" చిత్రాన్ని కన్నడంలో "మనె అళియ" పేరుతో పునర్నిర్మించుతున్నారు. ఆ హడావిడిలో ఉన్నారు. దీని నిర్మాణం పూర్తి కాగానే తెలుగు చిత్రం ఆరంభిస్తారు. ఈ విషయాలు మీరు చదువుతూండేసరికి పైసినారు రాష్ట్రమంతటా ఆ చిత్రం విహారం సల్పుతూ ఉంటుంది తెలుగు చిత్ర నిర్మాణం హైదరాబాదు శ్రీ సారథి స్టూడియోస్‌లో జరుగుతుంది.

—మోహన్ కుమార్ ★

అవీ - ఇవీ - అన్నీ

శ్రీమతి ఆనందరాము గద్య సంపెంగ పొదలు నవలను, అమరసాహితి ఘోషామహల్, హైద్రాబాద్ ప్రచురించారు వెల 3 రూ. లు.

* * *

ప్రొ గ్రెస్ కార్డు : (పిల్లల నాటిక) కలన : అన్నవర్తి శీతారామాంజనేయులు : వెల 75 పై. గంగిరెద్దు : అదే రచయిత రచన వెల 75 పై. సమన్వయం : రచన ఉప్పలధిసేటు మాధవరావు : వెల 550 పై. చెత వెన్నముద్ద : రచన : శీతారామాంజనేయులు : వెల 50 పై. పై ప్రతులకు ఆనంద బాల ప్రచురణలు గుంటూరు—4కి వ్రాయవచ్చును.

* * *

శైశవ శతకం : 5 పైలు శ్రీ వేంకటేశ్వరస్తవ పద్య రత్నావళి వెల 25 పైలు మాత్రమే : బాడంగి విరించిని ఎట్టి గాయకులు ప్రతులకు రచయితకే మక్కువ శ్రీకాకుళం జిల్లాకి వ్రాయాలి.

జర్మన్లను ఆకర్షించిన హిందూస్థానీ సంగీతం

భారతదేశపు కళాసంపదను, సంగీత విశిష్టత జర్మనీవాసులకు పరిచయంచేసి, ఉభయ దేశాలమధ్య గాఢమైన స్నేహసద్భావాలను పెంపొందించుకుగాను బెర్లిన్‌లోని భారతీయ విద్యార్థి సంఘంవారు, ఏడవసారిగా ఇక్కడ భారతీయ సంగీతోత్సవాలను జరిపారు. పశ్చిమ జర్మనీలోని భారత రాయబారి శ్రీ పి అచ్యుతమీనన్, అక్కడి బెర్లిన్ సెనేటర్ ప్రొఫెసర్ వార్నర్ స్టీన్‌తో కలిసి, యీ సంగీతోత్సవాలకు ప్రారంభోత్సవం చేశారు. ★

కలో ప్రచురింపబడిన 'చికిత్సల అవధానం—2'లో ఒక పొరపాటు దొర్లింది.
క్రోమోజోములను గురించి ఇలా ఉంది. "ఒక విచిత్ర విషయం— 'చైనా కళ్ళ'తో పుట్టే వారికి 46 బదులు 47 క్రోమోసోములుంటాయి" అని, ఇది సరికాదు.

మానవ జాతియందు సర్వ సాధారణంగా 48 క్రోమోసోములుండును (46 కాదు) స్త్రీ పురుష బీజకణములు కలిసినపుడేర్పడు 'సంయుక్త కణము' (జైగోటు) నందు కూడా 'మియోసిస్' అనగా 48 క్రోమోసోములే యుండును.

కాబట్టి 'చైనా కళ్ళ'తో పుట్టే వారికి 48 బదులు 47 క్రోమోసోములుండును అని ప్రచురింపబడవలసి యుండెను.

శ్రీ రాజ్‌కుమార్ (రాయదుర్గం)

* * *

చాలా కాలంగా ఆంధ్ర వారపత్రికలో వెలువడుతున్న "సరగమాల" శీర్షికలను ఇంచుమించు మెచ్చుకుంటనే చదివాను.

శ్రీ రంగారావుగారి ఉద్దేశ్యాలను బట్టి చూస్తే వారికి సినిమా రంగం మొత్తంలో కొంత మంది గాయనీ గాయకుల మీదా సంగీత దర్శకుల మీదా మాత్రమే సదభిప్రాయ మున్నట్లు తోస్తున్నది. వాళ్ళు వారికి అభిమానులైన కొందరిని మాత్రమే దృష్టిలో నుంచుకొని రచనలు చేస్తున్నట్లు తోస్తున్నది. ఉదాహరణకు వారికి గాయనిగా భానుమతి అంటే చాలా అభిమానం అంత మాత్రం చేత భానుమతి పాడిన ప్రతిపాటనూ పొగడటం సమంజసం కాదు 4—12—64 సంచికలో వారు "వివాహబంధం"లో భానుమతి పాడిన పాట "నీవ్వానా"ను విశేషంగా ప్రశంసించారు వారికి దాగుడు మూతలు లోని "గోలకొండ నాటకో" పాట నచ్చలేదు నిజానికి పై రెండు పాటలలో గోల్కొండ నాటకే అనే పాటే ఎక్కువ ప్రజాదరణ పొందింది ఒకే విధంగా వారికి సంగీత మీద ఉండే గౌరవం ప్రపంచ ఖ్యాతి గాంచిన శంకర్—జైకిషన్ ల మీద లేదు శంకర్—జైకిషన్‌లది కల్లబొల్లి సంగీతం అని వారు ఒక సంచికలో వ్రాసారు కానీ అది నిజం కాదు మొదటి 'బర్సాత్' ఆవారా'ల కాలం నుంచి నేటి "సంగం" "ఏప్రిల్ ఫూల్"ల వరకు నిత్య నూతనంగా, వీనుల విందుగా సాగుతూ వచ్చిన 'శంకర్—జైకిషన్'ల సంగీతాన్ని గురించి వేరే చెప్పనక్కర లేదు కాబట్టి శ్రీ రంగారావు గారిని వాస్తవమైన ఔన్నత్యాన్ని, ప్రజాదరణను దృష్టిలో పెట్టుకొని రచనలు చేయమని కోరుతున్నాను నా యీ విమర్శను కేవలం ఒక విమర్శగా మాత్రమే భావించి నా ఉద్దేశ్యాన్ని సహృదయంతో గ్రహిస్తారని భావిస్తున్నాను

మణి (కాకినాడ)

యుకారిస్ట్

యూకారిస్ట్ కాంగ్రెస్ సమావేశం విజయంగా ము. భారతదేశ చరిత్రలో ఒక చారిత్రాత్మక సంఘటన పోప్‌పాల్ మొట్టమొదటి సారిగా మన భారతదేశ యుకారిస్ట్ కాంగ్రెస్ సమావేశంలో

ఉత్తరాలు

4 వ పేజీ తరువాయి

పాల్గొనడం మన దేశానికే ఎక్కువ గౌరవ ప్రదమైన విషయం ఈ పవిత్ర సమావేశానికి మన నాయకులు, మన మతాధికారులు గౌరవించి, సహకరించడం, మన మత స్వాతంత్ర్యము గల భారతదేశ ప్రజాస్వామ్యానికి చక్కని చిహ్నం ఈ సందర్భంలో కామకోటి శంకరాచార్యులు పోప్‌పాల్ రాకను అగౌరవ పర్చకుండా సహకరించమని హిందువులను కోరడం మన పరమత సహానికి చక్కని నిదర్శనం. నాడు ఫాహియాన్, హుయాన్‌త్సాంగ్‌ల సందర్శనతో భారతదేశ చరిత్రలో నూతన అధ్యాయములు స్థాపింపబడినట్లు, నేడు పోప్‌రాకతో భారత చరిత్రలో ఒక నూతన అధ్యాయం ప్రారంభమయింది ఈ యుకారిస్టు కాంగ్రెసుకు సంబంధించిన విషయాలు ఇంకా ఎక్కువగా ప్రచురిస్తే చాలా బాగుంటుంది

భోగరాజు బలరామమూర్తి (మచిలీపట్నం)

అటంబాంబ్

శాంతికి పుట్టినిల్లయిన హిందూదేశము అణ్వాస్త్రం తయారుచేస్తే ఏ ధర్మాన్నయితే ప్రచారం చేసిందో ఏ అహింసా సూత్రాలమీద పదిహేడు సంవత్సరాల నవ భారతాన్ని నిర్మించుకొందో ఆ ధర్మానికి, ఆ సూత్రాలకి తిలోదకాలు చెప్పవలసిందేనా!

ఒక వస్తువు నిర్మిస్తే దానిని ఉపయోగించుకొని నష్టం లేకుండ లాభం పొందాలనేది ఆర్థిక శాస్త్ర ప్రాథమిక సూత్రం. అణ్వస్త్రం నిర్మించు శక్తి మా దగ్గర ఉందని చెప్పుకోవడానికా నిర్మించుకోవడం? ఒకవేళ దానిని ప్రయోగిస్తే సభ్య ప్రపంచములో భారతదేశం తలెత్తుకు తిరగగలదా!

భారత దేశానికి చైనాకి అణ్వస్త్ర యుద్ధ ప్రమాదము ఏర్పడితే టిబెట్ ఆక్రమంగా (జీవ్) భారతదేశంమీద చైనా అణ్వస్త్రం ప్రయోగించి వచ్చు కాని 'నెఫా' ఆక్రమంగా చేసుకొని భారత దేశం చైనామీద అణుబాంబు ప్రయోగించ గలదా!

మన ఆర్థికస్థితిని ఉన్నతస్థితిలోకి తీసుకు వెళ్ళడానికి అణుశక్తి ఉపయోగించుకోవడంలోనే ఉంది ముందుచూపు కాని మానవ సంహారణానికి అణుశక్తి తోడ్పడితే ఇంక వేరే జనగణమన పాడక్కరలేదు

'రష్యా'తో పాటు 'ఇంగ్లండ్' కూడా సర్వ నాశనం చేసుకోవడానికి ఏకైక సాధనం అణుశక్తి

బొడపాటి కృష్ణవేణి (మద్రాస్)

* * *


ఎన్ని దేశాలు అణ్వాస్త్రములు తయారు చేస్తే అణుయుద్ధం ప్రారంభమయ్యే అవకాశములు అన్ని పెరుగుతాయి అని తెలిసి కూడ భారత దేశం ఆటంబాంబ్ తయారు చేయుట అవివేకము చైనా ఆటమ్ బాంబ్ తయారు చేయుచున్నదని మనము తయారు చేయటం సమంజసం కాదు ఈ అణ్వస్త్ర ప్రయోగమనేది జరుగుట వలన రెండు దేశాల మధ్య జరిగిన యుద్ధం నిమిషములో ప్రపంచ యుద్ధానికి దారి తీయుటే గాక సర్వజన నాశనము కలుగుతుందని మనము మరువ కూడదు ఈ ఆటమ్ బాంబు తయారు చేయుటకు వట్టి ప్లూటోనియం తో శాంతియుత మయిన పరిశోధనలు చేసి, మానవ జాతి భవిష్యత్తుకు అపాయము అపాయము కలుగకుండ చేయుట మంచి పని

డి వి ఆర్ (పోలవరం)

* * *

మన పాలిట 'భూతం'లా దాపురించిన చైనా చేసిన అణ్వస్త్ర ప్రయోగ ఫలితంగ మనలో కలిగిన కలకలం 'మనం కూడా అణ్వస్త్రాలు తయారు చేయాలా లేదా?' అనే ప్రశ్న

మన స్వతంత్ర దేశంలో చిరకాలంగా చోటు వెనుకున్న ముఖకొంతులు చైనా ముందుగుల దురా



ప్రకోపాలతో కుంటుపడిన పూర్తిగా కూలిపోలేదు. ఈ పరిస్థితులలో మనం కూడా అణ్వస్త్రాలను నిర్మించి, యుద్ధానికి మేము కూడా సిద్ధమని, శాంతికి స్వస్తిచెప్పి లోక నాశనంలో మనం కూడా పాలు పుచ్చుకోవటం మన దేశ ధ్యేయానికే దెబ్బ తీస్తుంది తరువాత ఈనాడు దినావసరాలకి కావలసిన తిండి గింజలకే కటకట లాడుతున్న మనం ఇప్పుడు అధిక ధన వ్యయంతో అణ్వస్త్ర పరీక్షా విశేషాలు చేట్టానికి వ్యతిరేకంగా వ్యవహరించటం మన పరువు ప్రతిష్ఠలకు తీరని మచ్చ కూర్చుంటుంది ప్రణాళికల తరువాత ప్రణాళికలంటూ కొట్టుమిట్టాడుతూ కట్టనలసిన ప్రాజెక్టులనే పూర్తిగా ఇంకా కట్టలేని మనకు ఈ అణ్వస్త్ర నిర్మాణం అప్పుడే వద్దు.

రాన్ కుమార్ (విశాఖ)

* * *

గుంటూరులో 'ఏ ఐ సి సి' ఆహార సమావ్యేశం తోకాదు ఆటంబాంబు నిర్మాణం గురించి చర్చతో ప్రారంభమయిందనే తాజా వార్త కడుపులు పట్టుకొన్న భారతీయులు గుండెలు కొట్టుకోదగ్గ వార్త కాదా

శ్రీ శ్రీ అణ్వస్త్రాలు కాదు అన్న వస్త్రాలు కావాలని అభ్యుదయ రచయితల మహాసభ అధ్యక్షపీఠం నుండి అన్నారు (30—8—1955)

భాభాగారి నాయకత్వాన ఈ రోజున ట్రాంబేలో ఆటంబాంబు తయారైందంటే గర్వించే భారతీయుడు ఎప్పుడూ ఉండడు గర్వించే భారతీయుడు అన్న

నిన్న సంగతి తెలియదుకాని, నాగసాకి హిరోషిమాలమీద అణ్వస్త్ర పరీక్ష జరిగినప్పుడు, అమెరికాలలో తాగడానికి జలంలేక బాధపడినవాడు ఎవ్వడూ లేడనేది సత్యం

'తిండికోసం తిప్పలు' (న్యూఢిల్లీ లేఖ) పడుతున్న మనకి అణ్వస్త్రాలు నిర్మించాలనే ఆలోచనే రాకూడదు ఎండిన గింజమీద పోసినా 'పాపటు' కోసం పట్టు ఉండవ

బంటి (మద్రాసు)

* * *

కమ్యూనిజాన్ని వ్యాప్తి చేయడానికి అమెరికా, రష్యాల్లాగే లనా ఒక అగ్రదేశంగా, శక్తిమంతమైన రాజ్యంగా తయారైన ఆసియా, ఆఫ్రికా దేశాల్ని తన గుప్పెట్లో పెట్టుకొని ప్రపంచాన్ని శాసించాలని చైనా కలలు కంటూ యత్నాలు సాగిస్తున్న ఈ విషమ ఘట్టంలో స్వతంత్రంగా భారతదేశం బలపడాల్సిన అవసరం ఎంతైనా ఉంది అందువల్ల అణ్వస్త్రాల్ని స్వీయ రక్షణకుగాను మనం కూడా తయారు చేయాలి

హెచ్ ఎస్ రావు (నెల్లూరు)

* * *

ఇటీవల మీరు ప్రచురించిన "మనం అణ్వస్త్రాలు తయారు చెయ్యాలా?" అన్న శీర్షిక నన్నెంతో ఆనందపరచినది

దీనివలన ఎలా తర్కించినా మన భారతదేశం "అణు బాంబు" తయారు చెయ్యకూడదనే యుద్దేశము ఏర్పడుతుంది ఒకవేళ భారతదేశం "బాంబులు" తయారు చేసినా, ఇంతవరకు భారతదేశమునకున్న

ఉత్తరాలు

'గౌరవము' క్షణములో పటుపాయ పోతుందనటంలో సందేహమేమాత్రములేదు కనుక ఎన్ని క్లిష్ట పరిస్థితులు ఏర్పడినా మనం (మన భారతదేశం) "ఆటంబాంబు" లు తయారు చెయ్యకూడదు. క్లిష్టపరిస్థితులలో అమెరికావంటి దేశములు మన లను ఆదుకొనకపోవు!

యం ప్రభాకరదత్తు (ఏలూరు)

* * *


ఏమయినా సరే! మన భారతీయులం మహాత్మునిపోవానికైనా— సిద్ధంగా ఉండాలి చైనాయే మనమీద అణుబాంబు ప్రయోగించినా డు, మన జాతి పిత ఆశయముల కొరకు ప్రపంచ శాంతికి ఆనందంగా—చిరునవ్వుతో మన ప్రాణాలనే బలి చేద్దాం! అంతేగాని ఇండియా అణుబాంబుని తయారు చేసిందని చెడ్డపేరు మనకి వద్దు.

కనుక ఏ పరిస్థితులలోనూ, భారతదేశం అణుశక్తిని, మానవజాతి విచ్ఛిన్నతికి ఉపయోగించరాదని నా అభిప్రాయము

శ్రీమతి చెన్నుభొట్ల పద్మావతి (కాకినాడ)

* * *

పురాణయుగంలో మానవులను దానవులు తిని వేస్తూ ఉండేవారని విన్నము ఈ అణుయుగంలో మానవుణ్ణి మానవుడే తినబోతున్నాడు మనం మానవులుగానే ఉండాలంటే మన దేశం ఆ హైడ్రో



జన్, ఆటంబాంబుల జోలికి పోకుండా ఉండడమే మంచిది

చరిత్ర కందని మానవజాతి జీవితాన్ని మన చేతులతో హత్య జేయ ప్రయత్నించవద్దని నా అభ్యర్థన.

పి. శివనారాయణమూర్తి (దివిసీమ)

* * *

మన పొరుగుదేశాలైన చైనా, పాకిస్తాన్ల వలన ముప్పు లేకపోతే చైనాకు ఏమాత్రం రాజనీతిలేదు అది ఉన్నదైతే కొలంబో ప్రతిపాదనలకే కట్టుబడి ఉండేది రోజు రోజుకు రక్షణ బలాన్ని పెంచుతుంది అంటే అది భారత్పై దెబ్బ తీయక మానదు ఈనాడు "ఆటంబాంబు" పేల్చిందంటే భారతదేశంపై ప్రయోగించడానికి ఎట్టి పరిస్థితులలోనూ వెనుకంజవేయదు తుపాకులకు తుపాకులతోనూ, మర ఫిరంగులకు మర ఫిరంగులతోనూ ఎదుర్కొని మాతృదేశాన్ని కాపాడుకుంటున్న మనము ఆటంబాంబులను ఆటంబాంబులతో ఎదుర్కొని దేశాన్ని రక్షించుకోవడంలో తప్పులేదు. దీనివల్ల మన విదేశాంగ నీతి మారదు

వై. జయమూర్తి (విశాఖపట్నం)

* * *

ఏనాడు మనం యుద్ధం చేయవలసి వచ్చినా, భయంకర మారణాయుధాలుగల శత్రువునే ఎదుర్కొనవలసివస్తుంది రాళ్ళతో కొట్టేవాడినెవరూ పూలతో కొట్టరు మనం అణు బాంబులు ప్రపంచ వినాశానికి వినియోగించే ప్రమేయమేలేదు ఆత్మరక్షణ కోసం ఇతర ఆయుధాలను ఏవిధంగా సిద్ధం చేసుకుంటున్నామో అదేవిధంగా అదేధ్యేయంతో 'అణుబాంబులు' సిద్ధం చేసుకోవడం తప్పు కాదు. ఇతర ఆయుధాల తయారీ వల్ల మన 'శాంతి కాముకత్వం' దెబ్బతినడంలేదు అదే విధంగా ఆటంబాంబుల తయారీ వల్ల మన లక్ష్యానికి భంగం వాటిల్లదు ఆత్మరక్షణ కోసం శత్రువుకు తగిన సమాధానం చెప్పవలసిన పరిస్థితుల్లో మనం అణుబాంబులు ఉపయోగించవచ్చు శత్రువు వాటి ప్రయోగించినప్పుడు మనకూ వాటి ప్రమేయం ఉండనే ఉండదు! కనుక మన లక్ష్యానికి ద్రోహం కాలేక, అణుబాంబులైనా సరే, ఇంకా భయంకరమైన ఆయుధాలైనా సరే సిద్ధం చేసుకోవడం పొరపాటు కాదు. నేటి పరిస్థితిలో ఆత్మరక్షణకు, మనకు అణుబాంబుల తయారీ చాలా ముఖ్యం!


విద్యాప్రసాద్ (అరికెల)

* * *

మనము అణ్వస్త్రాలను నిర్మించాలనే వాదన వివేకిభవించలేను మనం శాంతికాముకులం అణ్వస్త్రాలను నిర్మిస్తే, మనిషిని బాకుతో పొడిచి 'శాంతి'ని కుక్కు గలమనుకునే మూర్ఖుతో సమానమవుతాం అప్పుడు నాగరికత విలువ ఎంత ఉంటుంది? అది మస్తం కొట్టిన సమాధే అవుతుంది. మనం గుండెల్లో దీపాలు వెలిగించాలంటున్నాం. దాని కోసం కొన్ని కోట్ల చితులు మండించలేం

అరుణ (హిందూపూరు)★

Edited, Printed and Published by S. Radhakrishna at the Andhra Patrika Press; 6&7 Thambuchatty Street Madras-1. Phone: 29766 & 23713. Chief Editor S. Sambhu Prasad.



కొత్త ఫ్యాషన్ నల్లని దుస్తును ప్రదర్శించే మోడల్,